www.truepointnews.com
ESTD 2024
PointNewsDaily
pointnewsdaily
ARN No: T/TG/2024/1040
Vol.I ISSUE 273
*Air Surcharge Extra Applicable

# పాయింట్

**Published From :** Hyderabad - Vijaywada - Delhi - Bengaluru
శనివారం 12, జూలై, 2025 | పేజీలు :12



## 42 శాతం రిజర్వేషన్స్‌పై బీఆర్ఎస్ నేతల ప్రశ్నల వర్షం..!

2



## మల్నాడు కిచెన్ డ్రగ్స్‌పై ఈగల్ స్పెషల్ ఫోకస్..!

2



## నైజీరియన్స్‌తో డ్రగ్స్ నెట్‌వర్క్ నడిపిన మల్నాడు కిచెన్ యజమాని

2



# ఈనెల 14 నుంచి తెల్ల రేషన్ కార్డుల పంపిణీ..!

- **సీఎం చేతుల మీదుగా అర్హులకు తెల్ల రేషన్ కార్డులు**
- **తెల్ల రేషన్ కార్డు దారులందరికీ సన్న బియ్యం**
- **ఆహార భద్రతకు సోనియాగాంధీ పెద్ద పీట**
- **రాష్ట్ర జనాభాలో 84 శాతం మందికి లబ్ది**
- **చట్టబద్ధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు**
- **ముఖ్యమంత్రి సభ సక్సెస్‌కు సన్నద్ధం కండి**

**టీపీఎన్, తుంగతుర్తి :**

రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయనున్నామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. తెల్ల రేషన్ కార్డుదారులందరికీ ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ఉచితంగా నాణ్యమైన సన్న బియ్యం అందించనున్నట్లు ఆయన వెల్లడించారు.

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరిలో ఈ నెల 14న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రివర్గ సహచరులు హాజరుకానున్న ఈ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం తిరుమలగిరి కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశంలో సహచర మంత్రి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, తెల్ల రేషన్ కార్డుల పంపిణీతో రాష్ట్ర జనాభాలో 84% మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమం తన స్వంత నియోజకవర్గం తుంగతుర్తి నుంచి ప్రారంభం కావడం ఆనందంగా ఉందన్నారు. ఉగాది రోజున హుజుర్నగర్‌లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభమైనందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. నిరుపేదలకు ఆహార భద్రత కల్పించిన ఘనత కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీదేనని, ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నామని ఆయన అన్నారు. అర్హత ఉన్నవాళ్ళు సన్న బియ్యం ఉత్పత్తికి రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ ఇచ్చి దిగుబడిని పెంచామని, గత బీఆర్ఎస్ పాలనలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకపోగా, ఉన్న కార్డులలో కొత్త సభ్యుల చేరిక కూడా జరగలేదని ఆయన విమర్శించారు. ప్రస్తుతం మంజూరైన తెల్ల రేషన్ కార్డులలో కుటుంబ సభ్యులను చేర్చడంతో లబ్ధిదారుల సంఖ్య 3 కోట్ల 10 లక్షలకు చేరిందని తెలిపారు.

ధాన్యం దిగుబడిలో తెలంగాణ భారతదేశంలో అగ్రస్థానంలో నిలిచిందని, భారత ప్రభుత్వ ప్రకటన దీనికి నిదర్శనమని ఆయన అన్నారు. కాంగ్రెస్ పాలనలో వానాకాలం, యాసంగి పంటలతో 281 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రికార్డు సృష్టించిందని తెలిపారు.

దశాబ్దాలుగా డిమాండ్‌గా ఉన్న ఎస్సీ వర్గీకరణ కాంగ్రెస్ పాలనలో అమలైందని, ఈ ఉప సంఘానికి తానే చైర్మన్‌గా ఉండటం సంతృప్తికరమని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పాలనలో కులగణన పారదర్శకంగా పూర్తి చేశామని, భారతదేశంలో తెలంగాణ ఏకైక రాష్ట్రంగా ఈ ఘనత సాధించిందని ఆయన పేర్కొన్నారు. 1930లో జరిగిన కులగణన తర్వాత 100 ఏళ్లకు మొదటిసారి తెలంగాణలో ఈ ప్రక్రియ నిర్వహించామని, ఈ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని కొనియాడారు. 42% బీసీ రిజర్వేషన్‌లకు చట్టబద్ధత కల్పించేందుకు ఆర్డినెన్స్ ద్వారా నిర్ణయం తీసుకున్నామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ రిజర్వేషన్‌లను అమలు చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో భోనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, శాసనసభ్యులు మందుల సామ్యేల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, సంజీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సభ విజయవంతానికి సన్నద్ధం కావాలి**


మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ క్యాడర్‌కు పిలుపునిచ్చారు. తెల్ల రేషన్ కార్డుల పంపిణీతో పాటు తిరుమలగిరిలో జరిగే ముఖ్యమంత్రి సభ విజయవంతం కావాలని నాయకులు, కార్యకర్తలను కోరారు.

**మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి పరామర్శ**

అస్వస్థతకు గురైన మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డిని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, లక్ష్మణ్ కుమార్ శుక్రవారం తుంగతుర్తిలోని ఆయన స్వగృహంలో పరామర్శించారు.

# ఉజ్జయిని మహంకాళి ఆలయంలో గవర్నర్ దంపతుల పూజలు..!

**టీపీఎన్, హైదరాబాద్ :**



సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో గవర్నర్ దంపతులు అమ్మవారికి బోనం, పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దంపతులకు హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.."జంట నగరాల్లో ఆషాఢమాస బోనాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గత నెల 26న గోల్కొండ జగదాంబ తొలి బోనాలతో ప్రారంభమై, జూలై 1న బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం జరిగింది. ఆదివారం, జూలై 13న సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లష్కర్ బోనం సమర్పించనున్నారు. ప్రభుత్వం తరపున జిల్లా కలెక్టర్, దేవాదాయ శాఖ, పోలీస్, జీహెచ్ఎంసీ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయడం జరిగింది. అయినప్పటికీ, ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజల సహకారం కీలకం. లష్కర్ బోనాలు చారిత్రాత్మకమైనవని, ప్రజల మంచి కోసం అమ్మవారి ఆశీస్సులు ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రమంతటా మంచి వర్షాలు, సుభిక్షమైన పంటలతో సమృద్ధిగా ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు". గవర్నర్ దంపతులు అమ్మవారిని దర్శించుకుని, ఆలయ చరిత్రను పూజారుల ద్వారా తెలుసుకున్నారు. జూలై 13న బోనాలు, 14న భవిష్యవాణి రంగం కార్యక్రమం జరగనుంది. తెలంగాణ ప్రజల శ్రేయస్సు కోసం ఆషాఢమాస బోనాలను వేడుకగా జరుపుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.



# ఇంజనీరింగ్ కాలేజీలకు హైకోర్టులో ఎదురుదెబ్బ

**కృష్ణకుమార్, టీపీఎన్, హైదరాబాద్ :**

తెలంగాణలోని ఇంజనీరింగ్ కాలేజీలకు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ముఖ్యంగా ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు ఫీజుల పెంపు కోసం దాఖలు చేసిన విజ్ఞప్తిని హైకోర్టు తిరస్కరించింది. ఫీజుల పెంపుపై నిర్ణయం తీసుకోవడానికి ప్రభుత్వం నియమించిన కమిటీనే తుది నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో ఈ ఏడాది ఫీజుల పెంపుపై కాలేజీలకు షాక్ తగిలినట్లయింది. తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ) ఇంజనీరింగ్ కాలేజీల ఫీజుల విషయంలో తాత్సారం చేయడంపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రతి ఏటా ఇలాంటి పరిస్థితి సర్వసాధారణమైపోయిందని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో, ఫీజుల పెంపు కోసం ఇంజనీరింగ్ కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపి కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు ఫీజుల పెంపుకు అనుమతి కోరుతూ 11 యాజమాన్యాలు దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. మూడేళ్లకోసారి కాలేజీలను పరిశీలించి, ఫీజుల పెంపు ప్రతిపాదనలపై ప్రభుత్వ కమిటీ నిర్ణయం తీసుకోకపోవడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించింది. కాలేజీలు కమిటీపై ఒత్తిడి చేయకుండా, కౌన్సెలింగ్ ముగిసిన తర్వాత పిటిషన్లు దాఖలు చేయడం ఏమిటని ప్రశ్నించింది. కాలేజీలు సమర్పించిన ప్రతిపాదనలు 5 వేల పేజీలున్నాయని, వీటిని పరిశీలించేందుకు సమయం కావాలని వాదించాయి. అయితే, విచారణ ముగించిన హైకోర్టు, ఫీజుల విషయంలో కమిటీ వద్దే నిర్ణయం తీసుకోవాలని ఇంజనీరింగ్ కాలేజీలకు స్పష్టం చేసింది. దీంతో, కాలేజీలు తిరిగి కమిటీని ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నాయి.



# హెచ్‌సీఏతో కవితకు లింకేంటి..?

- **హెచ్‌సీఏ అవినీతిలో కవిత పాత్రపై ఆరోపణలు**
- **నిధుల దుర్వినియోగంపై విచారణకు డిమాండ్**

**టీపీఎన్, హైదరాబాద్ :**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (HCA) మరోసారి తీవ్ర విమర్శల కేంద్రంగా మారింది. తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (TCA) కార్యదర్శి గురవా రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై సంచలన వ్యాఖ్యలు చేశారు. HCA మాజీ అధ్యక్షుడు జగన్ మోహన్ రావుతో కవితకు ఉన్న సంబంధాలపై అనుమానాలు వ్యక్తం చేస్తూ, గతంలో జరిగిన అవినీతిపై ఆమె మౌనం నిలవడం పట్ల ప్రశ్నలు లేవనెత్తారు. "HCAలో జరిగిన ఆర్థిక అక్రమాల్లో కవిత పాత్ర లేకపోతే, ఫోరెన్సిక్ ఆడిట్‌కు ఆమె ఒప్పుకోవాలి. అలాగే, జగన్ మోహన్ రావుపై చర్యలు తీసుకోవాలి. లేని పక్షంలో ఆమె కూడా అవినీతిలో భాగమేనని భావించాల్సి ఉంటుంది," అని గురవా రెడ్డి స్పష్టం చేశారు. వీరు బీఆర్ఎస్ పదవిలో ఉన్న కవిత, మంత్రి కేటీఆర్, మాజీ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు కలిసి గ్రామీణ క్రికెట్‌ను దెబ్బతీశారని, HCA పాలనను పూర్తిగా తమ నియంత్రణలో ఉంచారని ఆరోపించారు. బహిరంగ నిధుల దుర్వినియోగంపై వెంటనే CID, ED విచారణలు జరగాలంటూ ఆయన డిమాండ్ చేశారు. ఇక తాజాగా, సన్‌రైజర్స్ హైదరాబాద్ (SRH) IPL టికెట్ల అక్రమ విక్రయం కేసులో ఒక వ్యక్తిని హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. అతడు HCAలోని అంతర్గత సభ్యుల సహకారంతో పెద్ద సంఖ్యలో టికెట్లు పొందాడని, అధిక ధరలకు విక్రయించాడని అనుమానిస్తున్నారు. ఈ వ్యవహారం HCAలో విస్తృత రాకెట్ ఉన్నదన్న భావనకు బలమిస్తోంది. ఈ ఆరోపణలు HCAపై ఇప్పటికే ఉన్న అవిశ్వాసాన్ని మరింత బలపరిచాయి. విపక్ష పార్టీలు మరియు క్రికెట్ వర్గాలు, HCAను రాజకీయ ప్రభావం నుంచి బయటకు తీయాలని, పారదర్శకమైన పాలన కోసం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. ఇలాంటి పరిణామాలు దేశీయ సీజన్‌కు ముందు HCAను తీవ్ర ఒత్తిడిలోకి నెట్టాయి. ప్రస్తుతం ఉన్న నిర్వాహకులపై విచారణలు ప్రారంభించాలని, పునర్వ్యవస్థీకరణ చేయాలని డిమాండ్లు ఉవ్వెత్తున ఎగుస్తున్నాయి.



## రాజాసింగ్‌తో రాం రాం.. రాజీనామాకు బీజేపీ హైకమాండ్ ఆమోదం..!


**టీపీఎన్, న్యూఢిల్లీ :**

తెలంగాణ బీజేపీ ఫైర్‌బ్రాండ్ నాయకుడు, ఘోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సమర్పించిన రాజీనామాను పార్టీ అధిష్ఠానం ఆమోదించింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సూచనల మేరకు, జాతీయ కార్యదర్శి అరుణ్ సింగ్ ఈ విషయాన్ని తెలియజేస్తూ బహిరంగ లేఖ రాశారు. రాజీనామాకు సంబంధించి రాజాసింగ్ చేసిన ఆరోపణలను సమగ్రంగా పరిశీలించినట్లు, అయితే ఆ ఆరోపణలకు సంబంధించిన ఆధారాలు లభించలేదని లేఖలో పేర్కొన్నారు. దీంతో రాజాసింగ్ ఆరోపణలను బీజేపీ అధిష్ఠానం కొట్టిపారేసింది. రాజాసింగ్ రాజీనామాను ఆమోదిస్తున్నట్లు, ఈ ఆమోదం తక్షణమే అమల్లోకి వస్తుందని అరుణ్ సింగ్ స్పష్టం చేశారు. ఇకపై రాజాసింగ్‌కు బీజేపీతో ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. గత నెల 30న రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర బీజేపీ అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండా తనను అడ్డుకున్నారని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలో అప్పటి వరకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా వ్యవహరించిన కిషన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. పార్టీ సైద్ధాంతికత, హిందూత్వాన్ని వదిలేస్తోందని, సిఫారసులతో పదవులు కట్టబెడుతోందని రాజాసింగ్ ఆరోపించారు. తనను నామినేషన్ వేసేందుకు ఎందుకు అనుమతించలేదో చెప్పాలని డిమాండ్ చేస్తూ, పార్టీపై నిప్పులు చెరిగారు. ప్రస్తుతం రాజాసింగ్ రాజీనామాను బీజేపీ అధిష్టానం ఆమోదించడంతో.. ఆయన నెక్స్ట్ స్టెప్ ఏంటన్నది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుత అంచనాల ప్రకారం, మహారాష్ట్రలోని శివసేన శాఖను హైదరాబాద్‌కు విస్తరించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ శాఖకు రాజాసింగ్‌ను అధ్యక్షుడిగా నియమించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. మహారాష్ట్రలో శివసేన రెండు వర్గాలుగా విడిపోగా, బాల్ ఠాక్రే వారసుడు ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేనను తెలంగాణలో విస్తరిస్తే, రాజాసింగ్ అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకునే అవకాశం ఉంది.

# టీటీడీలో అన్యమతస్తులకు ఉద్యోగాలెలా ఇస్తారు?

- **పాలకులు మారినా వాళ్లను ఇంకా కొనసాగించడమేంటి..?**
- **టీటీడీలో 1000 మంది అన్యమతస్తులకు ఉద్యోగాలా..?**
- **మసీదు, చర్చిల్లో హిందువులకు ఉద్యోగాలిస్తారా?**
- **తక్షణమే అన్యమతస్తులను తొలగించాలి..!**
- **కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్**

**టీపీఎన్, తిరుమల :**



తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో వెయ్యికి పైగా అన్యమతస్తులకు ఉద్యోగాలు ఇవ్వడంపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మసీదులు, చర్చిలలో హిందువులకు ఉద్యోగాలు ఇస్తారా అని ప్రశ్నిస్తూ, ప్రభుత్వాలు, పాలకులు మారినా ఈ అనవాయితీని ఎందుకు కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. అన్యమతస్తులను తక్షణమే ఉద్యోగాల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.

బండి సంజయ్ తన పుట్టిన రోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, టీటీడీలో అన్యమతస్తుల ఉద్యోగాలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. స్వామివారిపై నమ్మకం లేని వ్యక్తులకు జీతాలు ఇచ్చి పోషించడం సరికాదని, హిందువుల ఆస్తి అయిన తిరుమలలో ఇటువంటి పద్ధతులు ఆమోదయోగ్యం కాదని అన్నారు. అన్యమతస్తుల ఉద్యోగాల వల్ల ఆలయ ఆచార వ్యవహారాల్లో తేడాలు వస్తున్నాయని, వీరిని తొలగించాలని హిందువులు వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు.

మసీదులు, చర్చిలలో హిందువులకు ఉద్యోగాలు ఇవ్వరని, అలాంటప్పుడు టీటీడీలో అన్యమతస్తులకు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఇటువంటి చర్యలు సరికాదని, సనాతన ధర్మానికి వ్యతిరేకంగా పనిచేసే వారిని కొనసాగించడం తగదని ఆయన హెచ్చరించారు.

అలాగే, తెలుగు రాష్ట్రాల్లో ధూపదీప నైవేద్యాలకు నోచుకోని దేవాలయాలను, అభివృద్ధికి నోచుకోని పురాతన దేవాలయాలను గుర్తించి, టీటీడీ నిధులతో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి చేయాలని బండి సంజయ్ కోరారు. కరీంనగర్‌లో భూమిపూజ చేసిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని, ఇల్లందకుంట రామాలయం, కొండగట్టు అంజన్న ఆలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.

బండి సంజయ్ పుట్టిన రోజు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఉపరాష్ట్రపతి జగదీశ్ ధన్కడ్, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. అమిత్ షా కొద్దిసేపటి క్రితం ఫోన్ చేసి బండి సంజయ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తన జన్మదినం సందర్భంగా శ్రీవారిని దర్శించుకున్న బండి సంజయ్, ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో, ప్రశాంత వాతావరణంలో జీవించాలని, సనాతన ధర్మ రక్షణ కోసం కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. శక్తివంతమైన భారత నిర్మాణం, దేశాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తున్న ప్రధాని మోదీకి ఆయురారోగ్యాలతో నూరేళ్లు జీవించే శక్తి సామర్థ్యాలు కల్పించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.



## కరీంనగర్ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని వెంటనే నిర్మించండి..!

**టీపీఎన్, తిరుమల :**

కరీంనగర్‌లో టీటీడీ ఆధ్వర్యంలో భూమిపూజ చేసిన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బీఆర్. నాయుడుని కోరారు. బండి సంజయ్ తిరుమలలో టీటీడీ ఛైర్మన్ నాయుడును కలిశారు. గతంలోనూ బండి సంజయ్ టీటీడీ ఛైర్మన్‌ను కలిసి ఈ అంశాన్ని ప్రస్తావించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మళ్లీ కరీంనగర్‌లో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన నిర్మాణ అంశాన్ని లేవనెత్తారు. భూమిపూజకే పరిమితమయ్యారని, ఇప్పటి వరకు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని వివరించారు. కరీంనగర్ లో శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం కోసం లక్షలాది మంది భక్తులు ఎదురు చూస్తున్నారని, వారి ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని యుద్ధప్రాతిపదికన ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. దీంతోపాటు హుజూరాబాద్ నియోజకవర్గంలోని పురాతన ఇల్లందకుంట రామాలయం, కొండగట్టు అంజన్న ఆలయాల చరిత్రను బండి సంజయ్ వివరించారు. నిధుల్లేక ఈ చారిత్రక ఆలయాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. టీటీడీ ఆధ్వర్యంలో ఆయా ఆలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించి సమగ్ర అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. తక్షణమే టీటీడీ తగిన నిధులు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన టీటీడీ ఛైర్మన్ నాయుడు అతి త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## పేదవారి కళను నెరవేర్చడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం..!

**టీపీఎన్, ములుగు :**

పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా, మంత్రి ధనసరి అనసూయ సీతక్క, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ .. ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. పేదవారి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన నిరుపేదల అందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, ఎంపిడిఓ రామకృష్ణ, ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటి సభ్యులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మండలానికి 46 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు : మంత్రి పొంగులేటి

**టీపీఎన్, హైదరాబాద్ :**

రాష్ట్రంలో భూ సమస్యలకు సమర్థమైన పరిష్కారాలు అందిస్తూ, రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడించారు. శుక్రవారం జరిగిన రెవెన్యూ అధికారుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.మంత్రి వెల్లడించిన వివరాల ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక గ్రామ పంచాయితీ అధికారిని (జీపీవో), అలాగే ప్రతి మండలానికి భూ విస్తీర్ణాన్ని ఆధారంగా 4 నుంచి 6 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు నియమించనున్నారు. ఇది భూసంబంధిత సేవలను సామాన్య ప్రజలకు సమర్థంగా అందించేందుకు ఉద్దేశించిన చర్య అని ఆయన తెలిపారు. లైసెన్స్‌డ్ సర్వేయర్ల ఎంపిక ప్రక్రియలో భాగంగా, ఈ నెల 27న తుది పరీక్ష నిర్వహించనుండగా, 28, 29 తేదీల్లో జేఎన్‌టియు ఆధ్వర్యంలో ల్యాబ్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నామని చెప్పారు. ఫలితాలు ఆగస్టు 12న విడుదల చేయనున్నట్టు తెలిపారు. పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి 40 రోజుల అప్రెంటిస్ శిక్షణ ఇచ్చి, తర్వాత విధుల్లో నియమించనున్నట్టు చెప్పారు.



భూభారతి చట్టం ప్రకారం భూమి రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరిగా ఉండాల్సిన నేపథ్యంలో, సరిపడా సర్వేయర్లను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇప్పటివరకు 10 వేల మంది దరఖాస్తు చేసుకోగా, మొదటి విడతలో 7 వేల మందికి 33 కేంద్రాల్లో మే 26న పరీక్షలు నిర్వహించామని తెలిపారు.సర్వే విభాగాన్ని బలోపేతం చేయడం ద్వారా రెవెన్యూ వ్యవస్థలో మెరుగైన సేవలందించవచ్చని అన్నారు. గత పదేళ్లలో సర్వే విభాగం తీవ్రంగా నిర్లక్ష్యం చెంది ఉందని పేర్కొన్నారు. జీపీవో పోస్టులకు వీఆర్వో, వీఆర్‌ఏలకు అవకాశం కల్పిస్తూ నిర్వహించిన అర్హత పరీక్షలో 3554 మంది ఎంపికయ్యారని, రెవెన్యూ సంఘాల విజ్ఞప్తి మేరకు ఈ నెల 27న మరోసారి అర్హత పరీక్ష నిర్వహించనున్నట్టు తెలిపారు.నక్షా లేని గ్రామాల్లో విజయవంతమైన రీసర్వే రాష్ట్రంలోని 413 నక్షా లేని గ్రామాల్లో, ప్రారంభ దశగా 5 గ్రామాల్లో ప్రయోగాత్మకంగా రీసర్వే కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్టు మంత్రి పేర్కొన్నారు.

**వివరాలు ఇలా ఉన్నాయి...**

- మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్‌నగర్ - 422 ఎకరాలు
- జగిత్యాల జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి (కొత్తది) - 626 ఎకరాలు
- ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ - 845 ఎకరాలు
- ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు - 502 ఎకరాలు
- సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలం షాహిద్‌నగర్ - 593 ఎకరాలు

మొత్తం 2,988 ఎకరాల్లో చిన్నపాటి వివాదాలు లేకుండా రైతుల సమక్షంలో సర్వే పూర్తయిందని తెలిపారు.ఈ రీసర్వే ద్వారా భూమి వివరాల్లో పారదర్శకత పెరిగి, వివాద పరిష్కారం తేలికవుతూ, భూ యాజమాన్యంలో స్పష్టత ఏర్పడుతుందని మంత్రి అన్నారు. రీసర్వే ఫలితాల ఆధారంగా మిగిలిన గ్రామాల్లో కూడా ఈ ప్రక్రియ కొనసాగించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.




## తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా మార్చేందుకు కృషి: మంత్రి శ్రీధర్ బాబు

**టీపీఎన్, హైదరాబాద్ :**

తెలంగాణను "గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్"గా మార్చేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని, కేవలం ఏడాదిన్నరలో రూ.50 వేల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించగలిగామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. దీని ఫలితంగా కొత్తగా 60 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. శుక్రవారం హైటెక్ సిటీలోని ట్రైడెంట్ హోటల్‌లో "ఈటీ ఫార్మా టెక్ ఇన్నోవేటివ్ కాంక్లేవ్" రెండో ఎడిషన్‌ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. "2024 25లో రూ.66 వేల కోట్ల విలువైన లైఫ్ సైన్సెస్ ఉత్పత్తులను తెలంగాణ ఎగుమతి చేసింది. ప్రపంచానికి కావాల్సిన మూడింట ఒక వంతు వ్యాక్సిన్‌లను అందిస్తూ హైదరాబాద్ 'వ్యాక్సిన్ రాజధాని'గా ప్రసిద్ధి చెందింది. దేశంలోనే అతిపెద్ద మెడికల్ డివైసెస్ పార్క్ నుంచి 'మేడ్ ఇన్ తెలంగాణ' స్టెంట్లు, కేథెటర్లు యూఎస్, జపాన్‌తో సహా 89 దేశాలకు ఎగుమతి అవుతున్నాయి" అని శ్రీధర్ బాబు వివరించారు."లైఫ్ సైన్సెస్ రంగంలో గ్రామీణ, సెమీఅర్బన్ ప్రాంతాల్లో 5 లక్షల మందికి కొత్త ఉపాధి అవకాశాలను కల్పించాలని మా ప్రభుత్వం సంకల్పించింది. ఇందుకోసం రూ.లక్ష కోట్లతో దీర్ఘకాలిక పెట్టుబడి వ్యూహాన్ని అమలు చేయబోతున్నాం. వికారాబాద్, నల్గొండ, మెదక్ జిల్లాల్లో ఫార్మా విలేజెస్ ఏర్పాటు చేసేందుకు అందరి అభిప్రాయాలను సేకరించి ప్రణాళికలు రూపొందిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు."లైఫ్ సైన్సెస్ రంగానికి అవసరమైన అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులను అందించేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో 'లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీ'ని త్వరలో ఏర్పాటు చేయబోతున్నాం. ఇక్కడ స్వల్పకాలిక, దీర్ఘకాలిక కోర్సులను జీవ శాస్త్ర దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో అందిస్తాం. ఇప్పటికే 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ద్వారా డాక్టర్ రెడ్డీస్, అరబిందో వంటి సంస్థలతో కలిసి తెలంగాణ యువతకు శిక్షణ ఇస్తున్నాం. సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్ (సీ4ఐఆర్) భాగస్వామ్యంతో సైన్స్ గ్రాడ్యుయేట్లకు లైఫ్ సైన్సెస్ రంగంలో నిపుణులను తీర్చిదిద్దుతున్నాం" అని వివరించారు. "లైఫ్ సైన్సెస్ రంగంలో 'తెలంగాణ' బ్రాండ్‌ను మరింత విశ్వవ్యాప్తం చేసేందుకు 'తెలంగాణ కాంప్రెహెన్సివ్ లైఫ్ సైన్సెస్ పాలసీ'కి శ్రీకారం చుట్టాం. ఈ పాలసీ చివరి దశలో ఉంది. ఈ రంగాన్ని కేవలం పరిశ్రమలు లేదా ఆర్ అండ్ డీ సెంటర్లకే పరిమితం చేయడం లేదు. టెక్నాలజీ మేళవింపుతో ప్రజలకు ఉపయోగపడేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నాం. ఇప్పటికే మూడు జిల్లాల్లో నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్‌లను ముందుగా గుర్తించేందుకు ఏఐ ఆధారిత స్క్రీనింగ్‌ను ప్రయోగాత్మకంగా ప్రారంభించాం. సత్ఫలితాలు రావడంతో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కళాశాలలకు విస్తరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం" అని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు దిగ్గజ ఫార్మా కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## నీటి హక్కులపై గళం విప్పిన బీఆర్ఎస్ ..! కాంగ్రెస్‌కు హరీష్‌రావు కౌంటర్..!

**టీపీఎన్, హైదరాబాద్ :**

తెలంగాణ నీటి హక్కుల అంశంలో బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం పీసీ ఘోష్ కమిషన్ ముందు హాజరైన హరీష్ రావు, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన కీలక సమాచారం సమర్పించిన తర్వాత మీడియాతో మాట్లాడారు. "ప్రస్తుత ప్రభుత్వం వాస్తవాలను వక్రీకరిస్తోంది. కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుడు డేటాతో తప్పుదారి పట్టిస్తున్నారు. నీటి వినియోగం, పంపిణీ మధ్య తేడా రేవంత్ రెడ్డికి అర్థం కావడం లేదు" అని విమర్శించారు. "మేము అధికారంలో లేము. పత్రాలు ప్రభుత్వ వద్ద ఉన్నాయి. అయినా మా వద్ద ఉన్న డేటాను పూర్తి స్థాయిలో కమిషన్‌కు అందించాం," అని తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల కోసం గతంలో తీసుకున్న ఆరు క్యాబినెట్ నిర్ణయాలు, మూడు అసెంబ్లీ ఆమోదాలు గురించి కూడా వివరించామని చెప్పారు.

తన లేఖలకు స్పందించని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. "పారదర్శకత నమ్మకమైతే, ఈ పత్రాలను మాకు ఎందుకు ఇవ్వడం లేదు?" అని నిలదీశారు. రేవంత్ రెడ్డి చేసిన తాజా వ్యాఖ్యలను "కవర్ పాయింట్ ప్రెజెంటేషన్" అని హరీష్ రావు విమర్శించారు. "299:512 అనేది శాశ్వత ఒప్పందం కాదు. ఇది పూర్తిగా అసత్యం. నీటి పంపిణీ ట్రిబ్యునల్ ద్వారా నిర్ణయించబడుతుంది. వినియోగం మాత్రం సంవత్సరానికొకసారి మారుతుంది" అని స్పష్టం చేశారు. "తెలంగాణకు కృష్ణా నదిలో కేవలం 299 టీఎంసీ కేటాయించబడినప్పుడు కాంగ్రెస్ నేతలు మౌనంగా ఉన్నారు. అదే సమయంలో కేసీఆర్ తెలంగాణ హక్కుల కోసం కేంద్ర మంత్రులను కలిశారు, సుప్రీం కోర్టులో పోరాడారు" అని గుర్తు చేశారు.


"నిజాం, కాకతీయ కాలపు ట్యాంకులను ఆయకట్టుగా చూపి కాంగ్రెస్ ప్రజలను తప్పుదారి పట్టించింది. బీఆర్ఎస్ 17 లక్షల ఎకరాలకు కొత్త సాగునీరు అందించి, మొత్తం 48 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించింది. కాంగ్రెస్ పదేళ్ల పాలనలో కేవలం 6 లక్షల ఎకరాలకే నీరు ఇచ్చింది. రేవంత్, ఉత్తమ్ 2025లో 299 టీఎంసీకి సంతకం చేయడం తెలంగాణ హక్కులను దెబ్బతీసింది. రేవంత్ గోదావరిలో 1000 టీఎంసీ, కృష్ణాలో 500 టీఎంసీని ఏపీకి ఆఫర్ చేయడం పూర్తిగా అజ్ఞానం ఫలితం. "తమ్మిడిహట్టిలో వన్యప్రాణి పరిరక్షణ పరిమితుల కారణంగా కేవలం 44 టీఎంసీ నీరు మాత్రమే లభిస్తుంది. CWC కూడా ఆ ప్రాజెక్టును ఆమోదించలేదు. VAPCOS నివేదిక ప్రకారం మేడిగడ్డ వద్ద 282 టీఎంసీ నీరు అందుబాటులో ఉంది – అందుకే ప్రాజెక్టు అక్కడకు మార్చారు" అని వివరించారు. "ఉత్తమ్ కుమార్ రెడ్డి అసలు రాష్ట్ర నీటి హక్కులే అర్థం చేసుకోలేకపోతున్నారు. కృష్ణాలో 763 TMC కోసం పోరాటం అవసరమైనప్పుడు, 573 టీఎంసీ సరిపోతుందని ఆయన ఎలా అంటారు?" అని హరీష్ రావు ప్రశ్నించారు. "రేవంత్ గర్వం, అజ్ఞానంతో వ్యవహరిస్తున్నారు. తెలంగాణ కోసం పని చేస్తున్నారా? లేక చంద్రబాబు సూచనలతో నడుస్తున్నారా?" అని ఘాటుగా విమర్శించారు. "ప్రస్తుత ప్రభుత్వ తప్పుడు వాదనలు, తెలంగాణ నీటిపారుదల భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేస్తాయి" అని ఆయన హెచ్చరించారు.

# నైజీరియన్స్‌తో డ్రగ్స్ నెట్‌వర్క్ నడిపిన మల్నాడు కిచెన్ యజమాని

- **మల్నాడు డ్రగ్స్ కేసులో బయటపడ్డ మరో ట్విస్ట్**
- **హోటల్ యజమాని సూర్యకు సహకరిస్తున్న నైజీరియన్స్**
- **పోలీసుల అదుపులో ఇద్దరు, మరో నలుగురి కోసం మొదలైన వేట**

**కృష్ణకుమార్, టీపీఎన్, హైదరాబాద్ :**

మల్నాడు కిచెన్ డ్రగ్స్ కేసులో మరో ట్విస్ట్ వెలుగులోకి వచ్చింది. దర్యాప్తులో అధికారులకు అంతుచిక్కని రహస్యాలు బయటపడుతున్నాయి. ఈ డ్రగ్స్ నెట్‌వర్క్ ఢిల్లీ, గోవా నుండి సాగినట్లు తేలింది. హోటల్ యజమాని సూర్యకు ఏజెంట్లుగా నైజీరియన్ యువతులు సహకరించినట్లు తెలిసింది. మొత్తం ఆరుగురిలో ఇద్దరిని ఈగల్ అధికారులు అదుపులోకి తీసుకోగా, మరో నలుగురి కోసం గాలింపు చర్యలు మొదలైనాయి.





నగరంలో మొత్తం 60 మంది నైజీరియన్లు ఉండగా, ఇటీవల అధికారులు వారిని వారి వారి ప్రాంతాలకు పంపించారు. అయితే, ఈ ఆరుగురు పోలీసులకు చిక్కకుండా తప్పించుకున్నట్లు ఈ కేసు వెలుగులోకి వచ్చిన తర్వాత తెలిసింది. వీరంతా మల్నాడు కిచెన్ యజమాని సూర్యకు పనిచేస్తున్నట్లు సమాచారం. హైదరాబాద్ నుండి బలవంతంగా పంపించిన తర్వాత, ఢిల్లీ, గోవాకు చేరిన నైజీరియన్ యువతులు ఈ ఆరుగురికి డ్రగ్స్ సరఫరా చేసినట్లు, వారి ద్వారా సూర్య కమిషన్ రూపంలో విక్రయాలు చేసినట్లు అధికారులు గుర్తించారు.

ఈగల్ అధికారులతో పాటు, హైదరాబాద్ న్యూ పోలీసులు కూడా ఈ కేసులో రంగంలోకి దిగారు. తప్పించుకున్న నలుగురు ఎక్కడ ఉన్నారనే విషయంపై ఆరా తీస్తున్నారు. ప్రస్తుతం అదుపులో ఉన్న ఇద్దరు నైజీరియన్ యువతులు అసలు విషయాలను బయటపెట్టారు. నగరంలో ప్రముఖ డాక్టర్లు, వ్యాపారవేత్తలకు డ్రగ్స్ విక్రయించినట్లు, అమ్మిన డ్రగ్స్‌కు తగిన కమిషన్‌ను సూర్య ఇచ్చేవాడని వారు తెలిపారు. అంతేకాకుండా, రెగ్యులర్ కస్టమర్లకు వ్యభిచారం కోసం తమను పంపి డబ్బులు తీసుకున్నట్లు ఆ ఇద్దరు పోలీసులకు వాగ్మూలం ఇచ్చినట్లు సమాచారం. ఇప్పటి వరకు డ్రగ్స్ విక్రయాలపై దృష్టి సారించిన ఈగల్ అధికారులు, ఇప్పుడు ఢిల్లీ, గోవాలో ఉన్న నైజీరియన్ల వివరాలను సేకరిస్తున్నారు. అదనంగా, పట్టుబడిన వారి సెల్‌ఫోన్‌ల నుండి కాల్ లిస్ట్‌ను సేకరించి, డ్రగ్స్ వాడుతున్న డాక్టర్లు, వ్యాపారవేత్తల వివరాలను సేకరించారు. వారిని కూడా ఈ కేసులో అరెస్టు చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. మల్నాడు కిచెన్ వ్యవహారం బయటపడటంతో కొందరు పరారీలో ఉన్నట్లు తెలుసుకున్న ఈగల్ మరియు హెచ్ న్యూ అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు.మొత్తానికి, తీగలాగితే డొంక కదిలినట్లు, మల్నాడు కిచెన్ వ్యవహారంలో రోజుకో కొత్త విషయం బయటపడుతోంది. ఈ కేసులో కింగ్‌పిన్‌గా ఉన్న సూర్యతో పాటు, డ్రగ్స్ సప్లయర్లు, కస్టమర్లందరికీ ఈగల్ అధికారులు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

## కవిత వాదనను తోసిపుచ్చిన పీసీసీ చీఫ్..!



**టీపీఎన్, హైదరాబాద్ :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బ్యాక్‌వర్డ్ క్లాసెస్ (బీసీల) కోసం 42% రిజర్వేషన్‌లను అమలు చేసే కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గట్టిగా సమర్థించారు. దీనిని "సామాజిక న్యాయం కోసం చారిత్రాత్మక చర్య"గా అభివర్ణించి, బీఆర్ఎస్ నాయకురాలు కె. కవిత ఈ నిర్ణయంపై చేసిన వాదనలను తోసిపుచ్చారు. గాంధీ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఈ చర్య ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మరియు కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ యొక్క స్పష్టమైన దృష్టిని ప్రతిబింబిస్తుందని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. "కాంగ్రెస్ పార్టీ మరోసారి సామాజిక న్యాయం దాని నాయకత్వంలోనే సాధ్యమని నిరూపించింది" అని ఆయన పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు కేబినెట్‌ను రాహుల్ గాంధీ బీసీ సాధికారత అజెండాను అమలు చేయడంలో ధైర్యమైన చర్యలు తీసుకున్నందుకు ఆయన కొనియాడారు. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉన్నత కుల నేపథ్యం నుంచి వచ్చినప్పటికీ, బీసీల ఉన్నతి కోసం గట్టిగా నిలబడ్డారు" అని ఆయన జోడించారు.కవితపై నేరుగా విమర్శలు చేస్తూ, బీసీ సమస్యలపై ఆమెకు హఠాత్తుగా ఆసక్తి ఎందుకు వచ్చిందని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. "బీసీ రిజర్వేషన్‌లతో కవితకు ఏం సంబంధం? కవిత లేదు, భవిత లేదు. ఆమె అసత్య వాదనలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు" అని ఆయన అన్నారు. "చిన్న చిన్న నిరసనలు చేసి, 'నేనే జరిగేలా చేశాను' అని చెప్పుకోవడం హాస్యాస్పదం" అని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ మరియు దాని నాయకులు పదేళ్ల పాలనలో బీసీల కోసం ఏమీ చేయలేదని ఆయన ఆరోపించారు. "కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల పాలన తర్వాత బీసీల కోసం ఏం సాధించింది? ఇప్పుడు హఠాత్తుగా కవిత బీసీ గీతం ఆలపిస్తోంది, ఆమెనే మార్పు తెచ్చినట్లు. ప్రజలు మోసపోరు" అని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, "ఇది రాహుల్ గాంధీ యొక్క అజెండా మరియు రేవంత్ రెడ్డి యొక్క నిబద్ధత. మేం బీసీ సమాజానికి ఫలితాలను అందిస్తున్నాం—నీతులతో కాదు, చర్యలతో" అని మహేష్ కుమార్ గౌడ్ ముగించారు.




## పర్యావరణహిత నిర్మాణాలే పరిష్కారం..

**టీపీఎన్, హైదరాబాద్ :**

ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు, పట్టణీకరణ, కాలుష్యం, కర్బన ఉద్గారాల పెరుగుదల తదితర ఎన్నో సమస్యలకు పర్యావరణహిత నిర్మాణాలు పరిష్కారం చూపుతాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తుందని, ఈ ప్రయాణంలో భాగస్వామ్యం కావాలని సివిల్ ఇంజనీర్లను కోరారు. మూడున్నరేళ్లలో 5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను అర్హులకు పంపిణీ చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్(హైదరాబాద్) సెంటర్ ఆధ్వర్యంలో రాయదుర్గంలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో "నెక్స్ట్ జెన్ హైరైస్ బిల్డింగ్స్ (అడ్వాన్స్మెంట్స్ ఇన్ కాంపోజిట్ & స్టీల్ స్ట్రక్చర్స్)" అనే అంశంపై నిర్వహించిన రెండ్రోజుల జాతీయ సదస్సును ఆయన లాంఛనంగా ప్రారంభించారు. "2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్మాణ రంగం 11.97 శాతం వృద్ధి రేటును నమోదు చేసి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ₹80,000 కోట్లకు పైగా ఆదాయాన్ని సమకూర్చింది. రాష్ట్ర సేవల స్థూల విలువ జోడింపులో ఇది 24.9 శాతం. ఈ గణాంకాలు తెలంగాణ నిర్మాణ రంగ ప్రగతికి నిదర్శనం" అని ఈ సందర్భంగా మంత్రి వివరించారు.

"ఇటీవల కాలంలో దేశంలోని అన్ని మెట్రో నగరాల్లో హైరైస్ భవన నిర్మాణాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. మన హైదరాబాద్‌లో 100 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తున్న భవనాల సంఖ్య 200 కంటే ఎక్కువగా ఉంది. మరో 250 భవనాల నిర్మాణం వివిధ దశల్లో ఉంది. ఇలాంటి తరుణంలోనే మనం పర్యావరణహితంగా అడుగులు వేయాల్సిన బాధ్యత మనపై ఉంది. ఈ తరహా భారీ భవనాల నిర్మాణంలో రీన్‌ఫోర్స్డ్ సిమెంట్ కాంక్రీట్ (ఆర్ సీసీ) నిర్మాణాలకు బదులుగా కాంపోజిట్ & స్టీల్ స్ట్రక్చర్స్ కు ప్రాముఖ్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది" అని అభిప్రాయపడ్డారు. "కంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్ వినియోగం వల్ల భవనం పూర్తయ్యేందుకు పట్టే సమయం 40 శాతం, భారం 30 శాతం తగ్గుతుంది. భూకంపాలను సమర్థవంతంగా తట్టుకోగలవు. నిర్మాణ సమయంలో వెలువడే కాలుష్యం తగ్గుతుంది. మరీ ముఖ్యంగా... పునర్వినియోగం వల్ల సర్క్యులర్ ఎకానమీ వృద్ధి చెందుతుంది" అని చెప్పారు. "తెలంగాణలో ఆవిష్కరణలు కేవలం మాటలకే పరిమితం కావడం లేదు. ఆచరణలోనూ చూపిస్తున్నాము. భావితరాల కోసం కాంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్ నిర్మాణాలను ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నాం. ఇందుకు నగరవాసులకు అందుబాటులోకి తెచ్చిన స్టీల్ వంతెనలు గొప్ప ఉదాహరణ. నిర్మాణ రంగంలో ఏఐ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ వినియోగం, బిల్డ్ నౌ పోర్టల్ ద్వారా నిర్మాణ అనుమతుల్లో వేగం, జవాబుదారీతనం, విశ్వాసాన్ని పెంపొందించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం" అని పేర్కొన్నారు. కాంపోజిట్ స్టీల్ హైరైజ్ డిజైన్‌పై జాతీయస్థాయిలో ఒకే రకమైన మార్గదర్శకాలు(కోడ్) తెచ్చేలా కేంద్రం, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్)తో కలిసి పని చేస్తామన్నారు. సాంప్రదాయబద్ధంగా కాకుండా ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వినూత్నంగా ఆలోచించాలని, కొత్త ఆలోచనలను ప్రోత్సహించేందుకు మా ప్రభుత్వం ఎల్లపుడూ సిద్ధంగా ఉంటుందని యువ సివిల్ ఇంజనీర్లకు సూచించారు. స్మార్ట్ నగరాలు, స్థిరమైన గృహ నిర్మాణం, సుస్థిర మౌలిక సదుపాయాల కల్పన ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేరుస్తామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ ప్రతినిధులు ఎస్ జీఎస్ మూర్తి, మహేందర్ రెడ్డి, శేషాద్రి, కాశీరాం, నర్మదా, రమేష్, భీం రావు తదితరులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూమ్ అంటేనే లబ్ధిదారులు భయపడుతున్నారు : ఈటల

**టీపీఎన్, శామీర్ పేట్ :**

డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అనగానే సంబరపడి వచ్చిన లబ్ధిదారులు సరైన సదుపాయాలు లేక ఆ ఇంట్లో ఉండాలంటే భయపడుతున్నారని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శుక్రవారం శామీర్ పేట్ మండలంలోని మురారిపల్లి గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆయన సందర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సందర్శనకు వచ్చిన ఎంపీని చూసి లబ్ధిదారులు వారి సమస్యలు చెప్పుకున్నారు. లబ్ధిదారులకు ఉద్దేశించి ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఇక్కడ ఉన్నవారంతా పని చేసుకుని బతుకున్నారని ఎక్కడి నుండో ఇక్కడకు బతుకుదామని వచ్చిన వారికి సరైన సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. డబుల్ బెడ్ రూమ్‌లలో సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వానికి ఇంకెన్నాళ్లు పడుతుందని ప్రశ్నించారు. అద్దె ఇంట్లో ఉంటే చనిపోతే శవాన్ని కూడా ఇంటికి తీసుకుని రానివ్వరని, ప్రతి ఒక్కరూ సొంత ఇల్లు కావాలని కోరుకున్న వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వచ్చిన తరువాత ఎక్కడి నుండో వచ్చి ఇక్కడ బతకడం వల్ల వారు ఉపాధి కోల్పోయారన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు ఎక్కడి వారికి అక్కడే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించాలరని కోరానని, కాని అప్పుడు వినలేదని గుర్తు చేశారు. మంచినీళ్లు తీసుకురావడానికి విశ్వప్రయత్నం చేస్తున్నానని, ఫారెస్ట్, రెవివ్యూ అనుమతులు రావడం లేదన్నారు. తాను ఇక్కడికి మాటలు చెప్పి పోవడానికి రాలేదని, మీ బాధలన్నీ సాధ్యమైంనంత తొందరలోనే తీరుస్తామని లబ్ధిదారులకు హామీ ఇచ్చారు.

## దళితులకు వ్యతిరేకంగా వ్యవహరించే వారికి బీజేపీ పదవులు : భట్టి

**టీపీఎన్, హైదరాబాద్ :**



భద్రాచలం పట్టణాన్ని ఆనుకొని ఉన్న యటపాట, కన్నాయిగూడెం, గుండాల, పిచ్చుకలపాడు, పురుషోత్తపట్నం గ్రామ పంచాయతీలను తెలంగాణలో విలీనం చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి లేఖ రాశారు. ఉమ్మడి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలుగా విడిపోయిన తర్వాత, పోలవరం ముంపు పేరుతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను చీకటి ఆర్డినెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేయించుకున్నారని కవిత ఆరోపించారు. 2014లో ఎన్డీఏ ప్రభుత్వంలో కీలక పాత్రలో ఉన్న చంద్రబాబు నాయుడు, ఈ మండలాలను ఏపీలో విలీనం చేసుకునేందుకు పట్టుబట్టారన్నారు. దీంతో లోయర్ సీలేరు పవర్ ప్లాంట్‌ను లాగేసుకొని తెలంగాణలో విద్యుత్ కష్టాలకు కారణమయ్యారని తెలిపారు.

పోలవరం ప్రాజెక్టు పేరుతో భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయాన్ని ముంచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె ఆరోపించారు. ఏడు మండలాలను ఏకపక్షంగా విలీనం చేసుకోవడంతో, భద్రాచలం పట్టణానికి అంతర్భాగంగా, ఆనుకొని ఉన్న యటపాట, కన్నాయిగూడెం, గుండాల, పిచ్చుకలపాడు, పురుషోత్తపట్నం గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.

భద్రాచలం రాములవారి గుడి మన్యం భూములు పురుషోత్తపట్నం రెవెన్యూ గ్రామ పరిధిలో ఉన్నాయని కవిత పేర్కొన్నారు. రాములవారు తెలంగాణలో ఉంటే, ఆయన మన్యం భూములు ఏపీలో ఉండటంతో, ఆ భూములపై ఇష్టారాజ్యంగా కబ్జాలు కొనసాగుతున్నాయని తెలిపారు. కబ్జాలను అడ్డుకునేందుకు ప్రయత్నించిన భద్రాచలం రామాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రమాదేవిపై కబ్జాదారులు దాడి చేసిన తీరు సభ్య సమాజాన్ని తలదించుకునేలా చేసిందని ఆమె వెల్లడించారు. రాముడి పేరు చెప్పి కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు నాయుడు, రాములవారు కొలువైన భద్రాచలం పట్టణాన్ని పోలవరం ప్రాజెక్టులో ముంచే కుట్రలు చేస్తున్నారని కవిత ఆరోపించారు. ఈ ఐదు గ్రామాల ప్రజలు విద్య, వైద్యం, ఇతర సేవలు, ఉపాధి కోసం వందల కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సిన దుస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.ప్రజల ఇబ్బందులను పరిష్కరించడంతో పాటు, భద్రాచలం రాముల వారి భూముల పరిరక్షణ కోసం, యటపాట, కన్నాయిగూడెం, గుండాల, పిచ్చుకలపాడు, పురుషోత్తపట్నం గ్రామాలను వెంటనే తెలంగాణలో విలీనం చేయాలని కవిత డిమాండ్ చేశారు.

## 42 శాతం రిజర్వేషన్లు బీసీ పోరాట ఫలితం : ఆర్ కృష్ణయ్య

**టీపీఎన్, హైదరాబాద్ :**

స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని మంత్రివర్గం నిర్ణయించడం... బీసీల పోరాట విజయమని... రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య స్పష్టం చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు నీలం వెంకటేష్ అధ్యక్షతన... బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కృష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని, ప్రత్యేకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నట్లు కృష్ణయ్య తెలిపారు. గత మార్చి నెలలో అసెంబ్లీలో బీసీ బిల్లు పాస్ చేసినప్పుడే... జీవో జారీ చేసి ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి ఉంటే ఇప్పటికే ఎన్నికలు జరిగి ఉండేవన్నారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేవరకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో... ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ చట్టం చేశారని... జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చునని... ఏమైనా న్యాయమైన సమస్యలున్నాయని భావిస్తే సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్లినా బీసీలు, కేసులు గెలిచే అవకాశం ఉందన్నారు. చట్ట ప్రకారమైన న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవని... కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీసీలకు ప్రజాస్వామ్య రాజ్యాంగబద్ధమైన వాటా రాకుండా.. 76 సంవత్సరాలుగా అన్యాయం జరుగుతోందన్నారు. స్థానిక సంస్థలలో బీసీలకు వాటా ఇస్తుంటే... అగ్రకులాలు ఓర్వలేక పోతున్నారని విమర్శించారు.

## మాడ్గులలో అభివృద్ధి పనులకు మంత్రుల శంకుస్థాపన

**టీపీఎన్, మాడ్గుల :**

రంగారెడ్డి జిల్లా మాడ్గులలో మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి విగ్రహానికి రాష్ట్ర మంత్రులు, స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతకుముందు రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావులకు కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. పర్యటనలో భాగంగా మాడ్గుల మండల కేంద్రంలో 12 కోట్ల 70 లక్షల రూపాయలతో నిర్మించబోయే 30 పడకల ఆసుపత్రికి మంత్రులు శంకుస్థాపన చేశారు. 220 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం, వెల్దండ నుండి శిరసనగండ్ల వరకు 40 కోట్ల రూపాయలతో నిర్మించే బిటి (డబుల్ లేన్) రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి శ్రీకారం చుట్టారు. కోనాపూర్ నుండి మాడ్గుల వరకు మరియు మాడ్గుల నుండి దేవరకొండ వరకు 70 కోట్ల రూపాయలతో నిర్మించే బిటి (డబుల్ లేన్) రోడ్డుకు కూడా శంకుస్థాపన చేశారు.



## ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్లు అమలు చేయాలనుకోవడం హర్షణీయం..!

**టీపీఎన్, హైదరాబాద్ :**



కేంద్రం మోకాలడ్డుతున్నా ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఆర్డినెన్స్ ద్వారా అమలు చేయాలని నిర్ణయించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గ సభ్యులకు, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఇందిరాశోభన్ కృతజ్ఞతలు తెలిపారు. 2018 పంచాయతీరాజ్ యాక్ట్‌లోని 285ఏ ను సవరించి 50% స్లాబ్‌ను ఎత్తివేయొచ్చని, ఎవరూ కోర్టును ఆశ్రయించకుండా సుప్రీంకోర్టులో కేవీటీ వేయవచ్చని అడ్వకేట్ జనరల్ ముఖ్యమంత్రికి సూచించినట్లు ఆమె తెలిపారు. దీనివల్ల సామాజిక తెలంగాణ కోసం సోనియాగాంధీ బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నవారమవుతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు పేదింట్లో పండుగ మాత్రమే కాదు ప్రతిపక్షాలను సైతం సంబురాల్లో ముంచెత్తుతాయని.. ఇది బీసీల పట్ల కాంగ్రెస్‌కు ఉన్న చిత్తశుద్ధి అన్నారు ఇందిరా శోభన్. ఊర్లో వాళ్ల పెళ్లికి అదేదో హడావుడి అన్నట్లు.. అధికారంలో ఉన్నప్పుడు ఏనాడూ బీసీల ఊసెత్తని ఎమ్మెల్సీ కవిత, కాంగ్రెస్ సర్కార్ క్రెడిట్‌ను ఆమె ఖాతాలో వేసుకోవాలనుకోవడం హాస్యాస్పదమన్నారు. సంబరాలు ఎందుకు జరుపుకుంటుందో కవిత ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ఆమెకు నిజంగా బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక ఎన్నికల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే.. తెలంగాణ వచ్చాక కేసీఆర్ హయాంలో రిజర్వేషన్ల అంశం కోర్టు పరిధిలో ఉండగానే 22 శాతానికి బీసీ రిజర్వేషన్లు తగ్గించి నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు ఎందుకు నోరుమెదపలేదో కవిత సమాధానం చెప్పాలన్నారు. తొమ్మిదిన్నరేళ్లు బడుగు, బలహీన వర్గాలను విస్మరించిన మీరు.. మా కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రశ్నించే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదని ఇందిరాశోభన్ మండిపడ్డారు. అప్పుడైనా, ఇప్పుడైనా, ఇకముందైనా పేదల సంక్షేమం కోసం పాటు పడేది కాంగ్రెస్ మాత్రమేనన్నారు.


## కాంగ్రెస్‌పై 42% కోటా ఆర్డినెన్స్‌పై బీఆర్ఎస్ నేతల ప్రశ్నల వర్షం

**టీపీఎన్, హైదరాబాద్ :**



స్థానిక సంస్థల ఎన్నికల్లో బ్యాక్‌వర్డ్ క్లాసెస్ (బీసీల) కోసం 42 శాతం రిజర్వేషన్‌లను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్ యొక్క చట్టబద్ధత మరియు ఉద్దేశంపై బీఆర్ఎస్ నాయకులు తీవ్ర సందేహాలు వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ బీసీ నాయకులు, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్, మరియు ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ శుక్రవారం తెలంగాణ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ ఉద్యమం వల్ల ఒత్తిడిలో ఉందని, కామారెడ్డి డిక్లరేషన్‌లో వాగ్దానం చేసినట్లు 42% రిజర్వేషన్ చట్టబద్ధంగా నిర్ధారణ అయ్యే వరకు ఎన్నికలు నిర్వహించకూడదని హెచ్చరించారు. "బిల్లును గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపినప్పటికీ, ఇప్పుడు ఆర్డినెన్స్‌తో ప్రక్రియను దాటవేస్తామని మాట్లాడుతున్నారు. గతంలో జరిగిన మోసాల కారణంగా మాకు నమ్మకం లేదు" అని ఆయన అన్నారు. కౌన్సిల్‌లో ప్రతిపక్ష నాయకుడు మధుసూదనాచారి, కాంగ్రెస్ బీసీ సమాజాన్ని మోసం చేసిందని ఆరోపించారు. "బీసీ ఓట్ల కోసం వాగ్దానాలు చేశారు. ఇప్పుడు రాజ్యాంగపరమైన గందరగోళం సృష్టించారు, జాతీయ స్థాయిలో ఎలాంటి ఒత్తిడి చేయలేదు. స్పష్టమైన మోసం కనిపిస్తోంది" అని ఆయన అన్నారు.మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ మాట్లాడుతూ.. కేంద్రంతో సమర్థవంతంగా చర్చించడంలో ప్రభుత్వం విఫలమైందని సూచించారు. "కేంద్రం నుంచి ఆమోదం పొందేందుకు వారు నిజమైన ప్రయత్నం చేయలేదు. ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి జీవోలు కోర్టుల్లో నిలబడలేదు. తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చకుండా 70 శాతం రిజర్వేషన్‌లను ఎలా అమలు చేస్తారు?" అని ఆయన ప్రశ్నించారు.

ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయాన్ని తప్పుగా నిర్వహించిందని అన్నారు. "అన్ని చోట్లా లోటుపాట్లు ఉన్నాయి. వారు ఈ నివేదికను కేబినెట్‌లో కూడా సమర్పించలేదు. రేవంత్ రెడ్డి ఢిల్లీలో నాటకం ఆడారు. బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉండగా ఆర్డినెన్స్ తీసుకురావడం రాజ్యాంగ సంక్షోభం" అని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ బీసీ నాయకులు ఏకగ్రీవంగా, 42% బీసీ రిజర్వేషన్‌లు పూర్తిగా చట్టబద్ధంగా మారి, రాజ్యాంగంలో తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చే వరకు స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. సరైన చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రమైన ప్రజా వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.



# హైదరాబాద్‌లో అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..!

- **చీఫ్ గెస్ట్‌గా హాజరైన రేవంత్ రెడ్డి**

**టీపీఎన్, హైదరాబాద్ :**

హైదరాబాద్‌లో నిర్వహించిన అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమెరికా ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికన్ మిత్రులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు."అమెరికా స్వాతంత్ర్యం ప్రపంచ దిశను మార్చింది. ప్రజాస్వామ్య, ఆవిష్కరణల విలువలను ప్రపంచానికి చూపించిన దేశం అమెరికా. ఓటమిని అంగీకరించని ఆ దేశ స్ఫూర్తి అన్ని దేశాలకు ఆదర్శం" అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.తెలంగాణ స్ఫూర్తి కూడా అమెరికా మాదిరిగానే ముందుకు సాగే, స్నేహానికి ప్రాధాన్యతనిచ్చే దిశగా సాగుతోందని పేర్కొన్నారు. 2008లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో యూఎస్ కాన్సులేట్ స్థాపన జరిగినట్టు గుర్తు చేసిన రేవంత్ రెడ్డి, అమెరికాతో తెలుగు ప్రజలకు గాఢమైన అనుబంధం ఉందని, ఇది కాలక్రమేణా మరింత బలపడుతోందని చెప్పారు.

అమెరికాలో తెలుగు భాష వేగంగా విస్తరిస్తోంది. హైదరాబాదులోని యుఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ ఈ రెండు సంస్కృతుల మధ్య వారధిగా నిలుస్తూ వాణిజ్య, సామాజిక సంబంధాలను గాఢం చేస్తున్నారని కొనియాడారు. ఐటీ, ఫార్మా, డిఫెన్స్, మాన్యుఫాక్చరింగ్, ఏరోస్పేస్ రంగాల్లో సుమారు 200కి పైగా అమెరికన్ కంపెనీలు హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకుని కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. వీటి ద్వారా రాష్ట్రానికి ఉపాధి, పెట్టుబడులు, విజ్ఞాన సంపద పెరుగుతున్నాయని ముఖ్యమంత్రి వివరించారు. తెలంగాణ నుండి లక్షలాది మంది విద్యార్థులు అమెరికాలో తమ విద్యార్హతలు పెంచుకోవడానికి వెళ్తున్నారని, వారు అక్కడ ప్రతిభ చాటుతూ రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తున్నారని అన్నారు. "2035 నాటికి తెలంగాణను $1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి $3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దే దిశగా 'తెలంగాణ రైజింగ్' దార్శనికతతో మేము పని చేస్తున్నాం" అని సీఎం తెలిపారు.ఈ లక్ష్య సాధనకు అమెరికా సహకారం అవసరమని, పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం, అవగాహన పరంగా అమెరికన్ మిత్రుల మద్దతు కోరుతున్నామని స్పష్టం చేశారు.భారతదేశంఅమెరికా మధ్య విశ్వాసం, ప్రజాస్వామ్య విలువల ఆధారంగా వ్యూహాత్మక భాగస్వామ్యం బలపడుతోందని సీఎం చెప్పారు. వ్యాపారం, పెట్టుబడులు, అంతరిక్ష పరిశోధన, సైనిక సహకారం వంటి రంగాల్లో ఇరు దేశాలు గణనీయమైన పురోగతిని సాధిస్తున్నాయని చెప్పారు."అమెరికాలో ఉన్న ఉత్తమ అవకాశాలు, పరిజ్ఞానం తెలంగాణకు రావాలని కోరుకుంటున్నాను. హైదరాబాదులో మరింత పురోగతి, సమగ్ర అభివృద్ధి కోసం ఈ బంధం ఎంతో కీలకం" అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వేడుకల యొక్క సందేశం 'ఒకటిగా ఉంటే, మరింత బలంగా ఎదగగలము' అని నా నమ్మకం" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన


**టీపీఎన్, హైదరాబాద్ :**



జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 5.15 కోట్ల రూపాయల తో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రులు పొన్నం ప్రభాకర్,వివేక్ వెంకటస్వామి, తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. షేక్ పేట్ వార్డులో 315.90 లక్షల వ్యయం తో చేపట్టనున్న ఫ్లైఓవర్ క్రింద స్పోర్ట్స్ పార్క్ కి , కమ్యూనిటీ డెవలప్మెంట్ , ఫుట్ పాత్ తో పాటు హరిజన బస్తీ వద్ద సి సి రోడ్లు నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఇక వెంగల్ రావు నగర్ వార్డు లో గురుద్వార్ కమాన్ వద్ద 100 .5 లక్షల వ్యయం తో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం యూసఫ్ గూడ వార్డులో రూ.95.75 లక్షల వ్యయం తో కమలాపురి అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ పక్కన చేపట్ట నున్న సీసీ రోడ్ల నిర్మాణలకు శంకుస్థాపన చేశారు.

సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ జూబ్లిహిల్స్ నియోజకవర్గం లో ఈరోజు 5 కోట్ల రూపాయలకు పైగా నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని జూబ్లిహిల్స్ నియోజకవర్గంను అన్ని రంగాల్లో ముందుంచుతామని తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని సమస్యలు తొలగిస్తున్నామన్నాడు. గత 10 సంవత్సరాలుగా హైదరాబాద్ నగరంలో బస్తీలు ,కాలనీలు అభివృద్ధి జరగలేదని విమర్శించారు. గత ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వహించిన వారిలో వారికి సన్నిహిత ఉన్నవారి నియోజకవర్గాలు మాత్రమే అభివృద్ధి జరిగాయని వివక్షపూర్తితంగా వ్యవహరించారని పేర్కొన్నారు. హైదరాబాద్ ల తాగునీరు ,రోడ్లు ,డ్రైనేజీ సమస్యలు లేకుండా పరిష్కారం చేస్తున్నామని నగరంలో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి ప్రత్యేక ప్రణాళికలు వేస్తున్నామన్నారు. నగర ప్రజలు ఎక్కడైనా ప్రజా సమస్యలు ఉంటే స్థానిక అధికారి ,ప్రజా ప్రతినిధుల దృష్టి కి లేదంటే మంత్రుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని,సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేయడంతో పాటు మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, తమ ప్రభుత్వం ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి అండగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.


మంత్రులు వివేక్ వెంకటస్వామి, తుమ్మల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తాము ఎక్కడికి వెళ్లిన ప్రజలు నాళాలు, సీసీ రోడ్లు, డ్రింకింగ్ వాటర్ సమస్యలను తీర్చమని పబ్లిక్ కోరుతున్నారని ప్రజా సమస్యలన్నింటినీ తీరుస్తామన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలు తమ దృష్టికి తీసుకొస్తే స్పెషల్ శాంక్షన్ చేయించి అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, కమిషనర్ ఆర్వీ కర్ణన్,కలెక్టర్ దాసరి హరిచందన, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలు ,అధికారులు పాల్గొన్నారు.



# లాల్ దర్వాజా బోనాల ఉత్సవాలకు పటిష్ఠ బందోబస్తు..!

**టీపీఎన్, సికింద్రాబాద్ :**

ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాల నేపథ్యంలో శాంతిభద్రత దృష్ట్యా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు ఉత్తర మండల డీసీపీ రశ్మీ పెరుమాళ్ తెలిపారు. అమ్మవారి బోనాల జాతర జయప్రదం చేసేందుకు వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించినట్లు వెల్లడించారు. పోలీసు శాఖ తరపున 2000 మంది సిబ్బంది బోనాలు, రంగం కార్యక్రమంలో బందోబస్తు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. భక్తులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు, బోనాలతో వచ్చే మహిళలకు మొత్తం ఆరు క్యూ లైన్లు ఏర్పాటు చేసినట్లు అందులో బోనాల కోసం ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బోనాల ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రతతో పాటు నూతనంగా 40 సీసీ కెమెరాలు కూడా పెంచినట్లు వెల్లడించారు. ఈ ఏడాది కూడా డీజేలకు అనుమతి లేదని, ఫలహారం బండ్లు ఊరేగించే వారు తమను సంప్రదిస్తే వారికి బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. భక్తుల వాహనాలకు ప్రత్యేకంగా పార్కింగ్ వసతి కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. జూలై 13, 14వ తేదీలలో జరిగే బోనాల ఉత్సవాలకు ప్రజలు తరలిరావాలని ఆహ్వానించారు. బోనాలతో వచ్చే మహిళలను, పిల్లలను, కుటుంబ సభ్యులను బోనాల క్యూ లైన్‌లో అనుమతిస్తామని తెలిపారు. బోనాల రోజు బాటా కూడలి నుండి మధ్యాహ్నం ఒంటిగంట నుండి మూడు గంటల వరకు శివసత్తులు, జోగినిలకు ప్రత్యేక దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు.




# ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్‌పై న్యాయ పోరాటం: మంత్రి వివేక్ వెంకటస్వామి

**టీపీఎన్, హైదరాబాద్ :**

ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ నిర్ణయంపై న్యాయ పోరాటం చేస్తూ మాల జాతికి న్యాయం జరుగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ధీమా వ్యక్తం చేశారు. మాలలు ఐక్యంగా ఉంటేనే వారికి దక్కాల్సిన హక్కులు సాధ్యమవుతాయని ఆయన అన్నారు.లక్డికపూల్‌లోని వాసవీ సేవ కేంద్రంలో మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య ఆధ్వర్యంలో ఈ సమావేశంలో మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మంత్రిని ఘనంగా సన్మానించారు.మాలల సింహ గర్జనతో కొంతమంది నోర్లు మూతపడ్డాయని, స్పాన్సర్ ప్రోగ్రామ్ అనే ప్రచారానికి మాలలు సంఘటితంగా తమ శక్తిని చూపెట్టి చెంపపెట్టుగా సమాధానం ఇచ్చారని మంత్రి పేర్కొన్నారు. ఈ జోష్‌ను ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఇంతకాలం మాలలు సంఘటితం కాకపోవడం వల్లే అన్ని రంగాల్లో నష్టపోయారని, ఎంపిరికల్ డేటాను పరిశీలించగా జరిగిన అన్యాయం స్పష్టమైందని ఆయన వెల్లడించారు. మాలలు తన వెంట ఐక్యంగా ఉంటే జాతి బాగు కోసం పనిచేసే బలం తనకు ఉంటుందని, ఈ దిశగా మాలలు ఒక్కటిగా ఉండాలని వివేక్ కోరారు. ఎవరికైనా అన్యాయం జరిగితే తాను అండగా ఉంటానని, వారికి న్యాయం జరిగేలా చూస్తానని మంత్రి వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చారు.

# నవాబ్ అలీ నవాజ్ జంగ్ జయంతి సందర్భంగా ఘన నివాళి


Harish Rao Thanneeru
@BRSHarish

తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు ఆద్యుడు, ఇరిగేషన్ రంగంలో చెరగని ముద్ర వేసిన ప్రఖ్యాత ఇంజనీరు నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ గారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళి.

సర్ ఆర్థర్ కాటన్, కేఎల్ రావు, మోక్షగుండం విశ్వేశ్వరయ్య వంటి దిగ్గజాల సరసన నిలిచిన గొప్ప ఇంజినీర్ మన తెలంగాణలో పుట్టడం మనందరికీ గర్వకారణం.

నవాబ్ అలీ నవాజ్ జంగ్ నాడు నిర్మించిన నిజాం సాగర్ ను కాళేశ్వరం జలాలతో నింపి సజీవంగా మార్చింది BRS ప్రభుత్వం.

అంతటి మహనీయుడి సేవలను ప్రస్తుత, భవిష్యత్తు తరాలు స్మరించేలా నవాజ్ జంగ్ జన్మదినాన్ని తెలంగాణ ఇంజనీర్స్ డే గా జరపాలని నిర్ణయించి గౌరవించింది తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు

తెలంగాణ పునర్నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర అమోఘమైనది. నవాజ్ జంగ్ గారిని స్పూర్తిగా తీసుకొని జాతి నిర్మాణం కోసం ఇంజనీర్లు మరింతగా కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నాను.

ఇంజనీర్స్ డే సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు.

తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు ఆద్యుడు, ఇరిగేషన్ రంగంలో చెరగని ముద్ర వేసిన ప్రఖ్యాత ఇంజనీర్ నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ గారి జయంతి సందర్భంగా వారికి మాజీ మంత్రి హరీశ్ రావు ఘన నివాళి అర్పించారు. సర్ ఆర్థర్ కాటన్, కేఎల్ రావు, మోక్షగుండం విశ్వేశ్వరయ్య వంటి దిగ్గజాల సరసన నిలిచిన ఈ గొప్ప ఇంజనీర్ తెలంగాణలో జన్మించడం మనందరికీ గర్వకారణమని హరీశ్ రావు పేర్కొన్నారు. నవాబ్ అలీ నవాజ్ జంగ్ నిర్మించిన నిజాం సాగర్‌ను కాళేశ్వరం జలాలతో నింపి సజీవంగా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని ఆయన తెలిపారు. అంతటి మహనీయుడి సేవలను ప్రస్తుత మరియు భవిష్యత్ తరాలు స్మరించేలా, నవాజ్ జంగ్ జన్మదినాన్ని తెలంగాణ ఇంజనీర్స్ డే గా జరిపేందుకు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు నిర్ణయించి గౌరవించారని హరీశ్ రావు అన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర అమోఘమైనదని, నవాజ్ జంగ్ గారిని స్ఫూర్తిగా తీసుకొని జాతి నిర్మాణం కోసం ఇంజనీర్లు మరింత కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఇంజనీర్స్ డే సందర్భంగా హరీశ్ రావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



# మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న టీపీసీసీ చీఫ్..!

**టీపీఎన్, హైదరాబాద్ :**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలపై అమ్మవారి కరుణ, కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తోందని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రులు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్నారని ఆయన ప్రశంసించారు.అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణలో అభివృద్ధి మరియు సంక్షేమం మరింతగా పెంపొందాలని ఆయన ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మహంకాళి అమ్మవారి ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని మహేష్ కుమార్ గౌడ్ పునరుద్ఘాటించారు.




## ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం

**టీపీఎన్, మేడ్చల్ :**


అంతాయిపల్లిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రపంచ జనాభా దినోత్సవం 2025 సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఉమా గౌరీ హాజరై సభను ప్రారంభించారు. జనాభా పెరుగుదల అంటే కేవలం గణాంకాలు కాదని, ఇది మన భవిష్యత్తు పట్ల ఉండవలసిన బాధ్యతను సూచిస్తుందని ఉమా గౌరీ అన్నారు. కుటుంబ నియంత్రణ మన సమాజ భద్రతకు, మాతాశిశు ఆరోగ్యం మన భవిష్యత్ తరాల ఆరోగ్యానికి, గర్భ నిరోధక సాధనాల వినియోగం వ్యక్తిగత నిర్ణయాధికారానికి ప్రతిరూపంగా నిలుస్తాయని వివరించారు. జిల్లా వైద్య శాఖలో విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులకి మెరిట్ సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేశారు. మల్కాజిగిరి, కీసర డివిజన్ ఉప జిల్లా వైద్యాధికారులు డా. శోభ, డా. సత్యవతి, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డా. చంద్రకళ, డా. గీత, డా. మల్లేశ్వరి, డా. కౌశిక్, సూపర్వైజర్లు ఎర్రగిన్నల విజయ్ కుమార్, లింగాల అక్షయ్ కుమార్, కమల్, జిల్లాలోని పిహెచ్‌సిలు, యుపిహెచ్‌సిలు వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## అభివృద్ధికి అడుగులు వేస్తూ.. అడవిలో మంత్రి సీతక్క

**టీపీఎన్, ములుగు :**

ఏటూరూ నాగారం మండలం కొండాయి గ్రామంలోని వాగుపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిని మంత్రి సీతక్క స్వయంగా సందర్శించారు. రూ.15 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనుల పురోగతిని ఆమె దగ్గరుండి పరిశీలించారు. పనుల వేగాన్ని పెంచాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర్‌తో కలిసి బ్రిడ్జి నిర్మాణ ప్రాంతాన్ని తిలకించిన మంత్రి, తక్కువ సమయంలో ప్రజలకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే సందర్భంలో, వాగును దాటి ట్రాక్టర్‌పై ప్రయాణించి అవతలి వైపునకు చేరుకున్న మంత్రి సీతక్క, ఇటీవల నిర్మితమైన పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. హోదాని పక్కన పెట్టి, అన్ని ఆటంకాలను అధిగమిస్తూ ములుగు అభివృద్ధిలో ప్రత్యేకతను చాటుకుంటున్నారు మంత్రి సీతక్క.





## డాక్టర్ల నిర్లక్ష్యంతో శిశువు మృతి..!

**టీపీఎన్, నాచారం :**

మల్లాపూర్ సూర్యానగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా ఒక శిశువు మృతి చెందిన ఘటన గురువారం చోటు చేసుకుంది. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. మల్లాపూర్ బాబానగర్‌కు చెందిన గుడిసె కవిత గురువారం సాయంత్రం 5:30 గంటలకు డెలివరీ కోసం సూర్యానగర్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లింది. అయితే, డ్యూటీలో ఉన్న డాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించి, స్టాఫ్ నర్సుతో డెలివరీ చేయించారు. ఈ ప్రక్రియలో శిశువు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత బాధితులను గాంధీ ఆసుపత్రికి పంపించారు. గాంధీ ఆసుపత్రిలో శిశువును పరిశీలించిన డాక్టర్లు, శిశువు చాలా సమయం క్రితమే మృతి చెందినట్లు తెలిపారు. డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే శిశువు మృతి చెందిందని ఆరోపిస్తూ, కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు.

## భర్తతో గొడవపడి భార్య ఆత్మహత్య ..!

**టీపీఎన్, అల్లాపూర్ :**



అల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో షమీనా బేగం తన ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. వివరాల్లోకి వెళితే.. శుక్రవారం ఉదయం 9 గంటలకు అల్లాపూర్ పోలీస్ స్టేషన్‌కి సమాచారం వచ్చింది . అల్లాపూర్‌లో ఓ ఇంట్లో ఉంటున్న సాధిక్ అలీ అనే వ్యక్తికి 10 సంవత్సరాల క్రితం షమీనా బేగంతో పెద్దలు కుదిరించిన పెళ్లి జరిగింది. వారికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. పెళ్లి అయిన రెండు సంవత్సరాల తర్వాత నుంచి సాదిక్ అలీ.. షమీనా బేగాన్ని వేధించటం మొదలుపెట్టాడు. మద్యానికి బానిసై ప్రతిరోజు షమీనా బేగాన్ని మానసికంగా, శారీరకంగా వేధించేవాడు.. ఇతని బాధ తట్టుకోలేక షమీనా కుటుంబానికి తెలియపరచింది. ఈ క్రమంలో గురువారం రాత్రి సమయంలో సాదిక్ అలీ ఎప్పటిలాగే తాగి వచ్చి భార్యతో గొడవపడ్డాడు. గొడవ తీవ్రంగా జరిగడంతో .. మనస్తాపానికి గురైన షమీనా బేగం.. ఉదయం సాదిక్ అలీ పనికి వెళ్లిన సమయంలో.. సీలింగ్ ఫ్యాన్‌కి ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. షమీనా బేగం చావుకు కారణం తన భర్త సాదిక్ అలీనే అని ఆమె బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై అల్లాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అధునాతన మొబైల్ ఆస్పత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే

**టీపీఎన్, భద్రాద్రి కొత్తగూడెం :**



చర్ల మండల పరిధిలోని మారుమూల గిరిజన గ్రామం పూసుగుప్ప సీఆర్పీఎఫ్ క్యాంప్ వద్ద కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన అధునాతన మొబైల్ ఆసుపత్రి ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావు ప్రారంభించారు. జిల్లా సరిహద్దు మారుమూల గిరిజన గ్రామాల్లో LWE ఫండ్ కోటి రూపాయలతో నిర్మించిన ఆసుపత్రికి ప్రారంభమవడం చాలా సంతోషం గా ఉందని చెప్పిన జిల్లా యస్పి రోహిత్ రాజ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుమూల ఛత్తీస్గఢ్ సరిహద్దు గ్రామాలైన రాంపురం, భీమారం, ఊట్లపల్లి, ప్రజలు సరైన సమయంలో వైద్యం అందక చనిపోయిన సందర్భాలు చాలా ఉన్నాయన్నారు. అలాంటివి ఇంకా జరుగకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ మొబైల్ ఆసుపత్రి ఈ గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ప్రమాదం జరిగిన గంటలో సరైన ప్రాథమిక చికిత్స జరిగేతే మనిషి చనిపోయే అవసరం ఉండదని దాన్నే గోల్డెన్ అవర్ అంటారని.. ఈ గ్రామం నుంచి చర్ల అంబులెన్స్ లో వెళ్లేందుకు అనువుగా వర్షాకాలంలో కూడా రహదారిపై నీరు వచ్చే లో లెవెల్ చప్టా లను హై లెవెల్ కూడా పెంచడం జరిగిందన్నారు. ఇక్కడ నుంచి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అరగంటలో చర్ల గ్రామానికి కూడా వెళ్లేందుకు అంబులెన్స్ కూడా ఏర్పాటు చెయ్యడం జరిగిందని తెలిపారు, కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ... మారుమూల గ్రామంలో ఇలాంటి అధునాతన సదుపాయాలతో ఆసుపత్రి నిర్మించడంతో పాటు అన్నీ రకాల మందులు కూడా ఏర్పాటు చెయ్యడం ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. ఈ గ్రామానికి వచ్చే మార్గం చూస్తుంటే చాలా అహ్లాదకరంగా ఉందని దీనిని పర్యటన కేంద్రంగా చేస్తే చాలా బాగుంటుందన్నారు. ముఖ్యంగా ఇక్కడి గ్రామస్తులను ఉద్దేశించి వ్యవసాయంలో పత్తి పంట సాగుచేస్తే వచ్చే అరకొరకగా వచ్చే ఆదాయానికి కన్నా మునగ సాగు చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని, మునగ ఆకు వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని రక్త హీనత ఉన్న వాళ్లు మునగాకు పప్పు, కూర తినడం వల్ల చాలా ప్రయోజనం ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. చేపల పెంపకం కావలసిన ట్రైనింగ్ కూడా ఇవ్వడం జరుగుతుంది అని దానిని కూడా వినియోగించుకోవాలని తెలిపారు భద్రాచలం ఎంఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. మారుమూల గిరిజన గ్రామంలో ఇలాంటి అధునాతన సదుపాయలో ఆసుపత్రికి నిర్మించడం చాలా గర్వకారణం అని మెరుగైన వైద్యం కోసం పర్మినెంట్ డాక్టర్ ని నియమించడాని తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతే కాకుండా పాము కాటుక జరిగిన వెంటనే వాడే వ్యాక్సిన్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. వైద్య సేవలు అందుబాటులో ఉన్నవి కాబట్టి ఈ ప్రాంత ప్రజలు మంచిగా వినియోగించు కోవాలని పిల్లల ఆరోగ్య విషయంలో జాగ్రత్త వహించాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల అధికారులు సిఆర్పిఎఫ్ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు



## గంజాయి స్మగ్లింగ్‌లో వడ్డీ వ్యాపారి అరెస్ట్ ..!

**టీపీఎన్, హైదరాబాద్ :**

సికింద్రాబాద్ డివిజన్ టాస్క్ ఫోర్స్ (DTF) ఎక్సైజ్ శాఖ అధికారులు నారాయణగూడలోని YMCA ఎక్స్ రోడ్డు వద్ద సంయుక్త ఆపరేషన్‌లో గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న వడ్డీ వ్యాపారిని అరెస్ట్ చేశారు. అరెస్టైన వ్యక్తి చెన్న రమేష్ గౌడ్ (27), మల్లాపూర్ నివాసి. ఇప్పటికే వడ్డీ వ్యాపారీగా పలు ప్రాంతాల్లో వ్యవహరిస్తున్న అతను, అధిక లాభాల ఆశతో గంజాయి రవాణాకు పాల్పడ్డాడు. రమేష్ గౌడ్ నాలుగు నుండి ఐదు భవనాలకు యజమానిగా ఉండి, లక్షల్లో వడ్డీ వ్యాపారం చేస్తున్నాడు. ఇటీవల ఒడిశా నుంచి గంజాయిని రహస్యంగా తెచ్చి, తన రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ ద్వారా స్థానిక వినియోగదారులకు సరఫరా చేస్తున్నాడని అధికారులు గుర్తించారు. విశ్వసనీయ సమాచారంతో స్పందించిన DTF బృందం — సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సావిత్రి సౌజన్య, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, ఖలీమ్, కానిస్టేబుళ్లు రాజు, రవి, శిల్ప, సునీత, రమేష్‌లు — కలిసి మల్లాపూర్ నుంచి కోఠికి వెళ్లుతున్న రమేష్‌ను అడ్డగించి అరెస్ట్ చేశారు. అతని దగ్గర నుంచి 4.5 కిలోల గంజాయి, రూ.20,000 నగదు, రవాణా కోసం ఉపయోగించిన రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అనంతరం అడిషనల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస రావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ పంచక్షరి, సబ్ ఇన్‌స్పెక్టర్ శివకృష్ణ సీఐ, ఇతర బృంద సభ్యులతో సమన్వయంతో, నిందితుడిని, స్వాధీనం చేసుకున్న సొత్తుతో పాటు నారాయణగూడ ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించారు. అతనిపై NDPS చట్టంలోని సంబంధిత సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.



## పాలిసెట్ అవకతవకలపై ఏబీవీపీ ధర్నా

**టీపీఎన్, హైదరాబాద్ :**

మాసబ్ ట్యాంక్‌లోని ఎస్‌బీటీఈటీ కార్యాలయం ముందు పాలిసెట్‌లో జరిగిన అవకతవకలను నిరసిస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పాలిసెట్‌లో విద్యార్థుల డేటా తారుమారు విషయంలో అధికారుల తీరును ఎబివిపి తీవ్రంగా ఖండించింది. రాష్ట్రంలో దాదాపు 22 వేల మంది విద్యార్థులు రాసిన పాలిసెట్‌లో జరిగిన అవకతవకల కారణంగా వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని ఏబీవీపీ పేర్కొంది. ఈ నెల 4వ తేదీన పాలిటెక్నిక్ సీట్లు కేటాయించాల్సి ఉన్నప్పటికీ, ఇప్పటివరకు సీట్ల కేటాయింపు జరగకపోవడంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. ఇంత జరిగినా అధికారులు ఈ విషయంపై స్పందించకపోవడం సిగ్గుచేటని ఏబీవీపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారులను అడిగితే సాంకేతిక సమస్యలని సాకులు చెబుతున్నారని, ఈ సమస్య జరిగి వారం రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని ఆరోపించారు. డేటాను అధికారులే డిలీట్ చేశారని కూడా చెబుతున్నారని ఏబీవీపీ తెలిపింది. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు ఉన్నతాధికారులకు మెమొరాండం అందజేశారు.

# ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల పదోన్నతుల్లో అన్యాయం జరిగితే ఊరుకోం..!

**టీపీఎన్, హైదరాబాద్ :**



ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల బదిలీలు మరియు పదోన్నతుల్లో అగ్రవర్ణాలు అడ్డుపడితే ఊరుకునేది లేదని, ఎవరైనా సరే ఉపేక్షించేది లేదని ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య హెచ్చరించారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషన్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలపై ఆయన ఎక్సైజ్ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఛైర్మన్ కార్యాలయ పరిసరాల్లోకి ప్రవేశించగానే ప్రోటోకాల్ ప్రకారం పోలీసులు వందనం సమర్పించారు. అనంతరం ఉన్నతాధికారులు పూలబొకే ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ జిల్లాల్లో పర్యటించినప్పుడు, గ్రామాల్లో బెల్ట్‌షాపుల ద్వారా మద్యం ప్రభావంతో ఎస్టీ తండాల్లో చాలా మంది మరణిస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని ఛైర్మన్ తెలిపారు. కల్తీ కల్లును అరికట్టడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని, మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఈ విషయంలో ప్రభుత్వానికి నివేదికలు పంపాలని ఆయన ఆదేశించారు. తాను కూడా ప్రభుత్వానికి సిఫారసు చేస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో బాబూ జగ్జీవన్‌రామ్, అంబేద్కర్ జయంతి, వర్ధంతులను నిర్వహించాలని ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో మద్యం ఎంఆర్‌పీ ధరల కంటే ఎక్కువగా అమ్ముతున్నారని, ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు పదోన్నతులు, మంచి పోస్టింగ్‌లు ఇవ్వాలని, వారి ఆత్మగౌరవానికి ఎలాంటి లోటు రాకుండా చూడాలని కోరారు. ఎక్సైజ్ శాఖలో అనేక ఖాళీలు, బ్యాక్‌లాగ్ పోస్టులు ఉన్నాయని, వీటిని భర్తీ చేయకపోవడం వల్ల ఎస్సీ, ఎస్టీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని కమిషనర్ సి. హరి కిరణ్ కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘాలు ఉన్నాయని, వారి విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని సాధ్యమైనంత వరకు పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఛైర్మన్ సూచించిన ప్రతి అంశాన్ని ఎక్సైజ్ శాఖ పాటిస్తుందని, ఉద్యోగులకు న్యాయం చేస్తామని అడిషనల్ కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఛైర్మన్ బక్కి వెంకటయ్యతో పాటు సభ్యులు జిల్లా శంకర్, ఎన్. రాంబాబు నాయుడు, ఈడీ చరణ్ దాస్, డిప్యూటీ కమిషనర్లు దశరథ్, అంజన్ రావు, డివిడ్ రవికాంత్, ఏ. శ్రీనివాసరెడ్డి, సోమిరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో అంతర్రాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్

**టీపీఎన్, హైదరాబాద్ :**

రాజేంద్రనగర్ పోలీసులు మరియు స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ (SOT) సంయుక్తంగా చేపట్టిన భారీ ఆపరేషన్‌లో, అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ ముఠాను ఛేదించి, ఒక మహిళతో సహా ఏడు మంది నిందితులను అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్‌లో మొత్తం 108.797 కిలోల గంజాయి, రెండు కార్లు, ఆరు మొబైల్ ఫోన్లు, ₹9,700 నగదు పోలీసుల చేతికి చిక్కాయి. పోలీసుల కథనం ప్రకారం.. జూలై 10, 2025 సాయంత్రం 6:00 గంటల సమయంలో, ఔటర్ రింగ్ రోడ్ (ORR) ఎగ్జిట్ నెం. 17 వద్ద పోలీసులు రెండు వాహనాలను అడ్డగించారు. వాటిలో మారుతి స్విఫ్ట్ మరియు మారుతి ఇగ్నిస్ కార్లను తనిఖీ చేయగా, స్విఫ్ట్‌లో 60 కిలోలు, ఇగ్నిస్‌లో 48 కిలోల గంజాయి ప్యాకెట్లు దాచి ఉంచినట్లు బయటపడ్డది.అరెస్టైన వారిలో ప్రశాంత్ గణేష్ పసల్కర్ అలియాస్ నానా.. NDPS, IPC కేసుల్లో రిపీట్ అఫెండర్. లతా గణేష్ జాధవ్‌కు ఎలాంటిక్రిమినల్ రికార్డు లేదు. సచిన్ దిలీప్ రనవరే అనేక దోపిడీ, దాడి కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. రోహన్ పాండురంగ్ పవార్‌కు ఎలాంటి క్రిమినల్ నేపథ్యం లేదు. రాహుల్ బాబురావ్ ధవ్రే సతారా జిల్లాలో దాడి, దోపిడీ కేసుల్లో నిందితుడు. ఈ ముఠా ఒడిశాకు చెందిన సరఫరాదారు పవన్ దీప్ అలియాస్ జీవన్ నుంచి గంజాయి సేకరించి, విశాఖపట్నం, విజయవాడ, సూర్యపేట, హైదరాబాద్ మీదుగా పూణేకు రవాణా చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఆపరేషన్‌పై స్పందించిన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ చెర్ల శ్రీనివాస్, రాజేంద్రనగర్ పోలీసులు మరియు SOT బృందం సమన్వయంతో చాలా వేగంగా, సమర్థవంతంగా ఈ డ్రగ్ రాకెట్‌ను బస్ట్ చేశారని ప్రశంసించారు. డ్రగ్ కార్యకలాపాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద సమాచారం వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## AI విప్లవానికి గ్రాఫిటీ సహకారం..

# భారత్‌కు పిలుపు..!

**టీపీఎన్ ప్రతినిధి** : అమెరికాలో ఒక లెక్చర్ సందర్శన సందర్భంగా, హ్యూస్టన్ విశ్వవిద్యాలయంలో నా స్నేహితుడు మరియు సహోద్యోగి సియమియన్ ఫజ్‌ట్‌లోవిచ్‌తో ఒకరితో ఒకరు ఆసక్తికరమైన ట్యుటోరియల్ జరిగింది. సియమియన్ నన్ను తాను అభివృద్ధి చేసిన గ్రాఫిటీ అనే అద్భుతమైన సాఫ్ట్‌వేర్‌ను పరిచయం చేశాడు. ఈ ప్రోగ్రామ్ గ్రాఫ్ సిద్ధాంతంలో—నోడ్స్ మరియు ఎడ్జెస్ యొక్క నెట్‌వర్క్‌లను అధ్యయనం చేసే గణిత శాఖలో—కొత్త మరియు సాధారణం కాని ఊహాగానాలను ఉత్పత్తి చేయగల సామర్థ్యం కలిగి ఉంది. నాకు, గ్రాఫిటీ 1980లు మరియు 1990లలో గణితం మరియు కంప్యూటర్ సైన్స్ రంగాలలో కృత్రిమ మేధస్సు (AI) యొక్క తొలి రూపాలలో ఒకటిగా కనిపించింది.

**గ్రాఫిటీ యొక్క AI సామర్థ్యాలు**

గ్రాఫిటీ యొక్క స్వయంచాలక రీజనింగ్ మరియు సృజనాత్మక సమస్యా పరిష్కార సామర్థ్యాలు AI యొక్క పలు లక్షణాలను ప్రదర్శించాయి. 1992 నాటికి, సియమియన్ గ్రాఫిటీని రసాయన శాస్త్రానికి కూడా విస్తరించాడు, ఇది అంతర్జాతీయ గుర్తింపు పొందింది. న్యూయార్క్ టైమ్స్ ఈ సాఫ్ట్‌వేర్ ప్రభావాన్ని హైలైట్ చేస్తూ ఒక కథనాన్ని ప్రచురించింది. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ గ్రాఫ్ సిద్ధాంతకారులు గ్రాఫిటీ ద్వారా ఉత్పత్తి చేయబడిన ఊహాగానాల రుజువులను ప్రచురించడం ప్రారంభించారు. ప్రసిద్ధ గణిత శాస్త్రజ్ఞుడు పాల్ ఎర్డోస్ కూడా ఈ ఊహాగానాలపై పనిచేశాడు, ఈ సాఫ్ట్‌వేర్ యొక్క ప్రాముఖ్యతను రేఖాంకితం చేశాడు.

AI విప్లవానికి గ్రాఫిటీ యొక్క సహకారం

ఈ రోజు మనం చూస్తున్న AI విప్లవం, గ్రాఫిటీ వంటి తొలి వేదికలకు చాలా రుణపడి ఉంది, ఇవి డేటా సైన్స్, న్యూరల్ నెట్‌వర్క్‌లు, మరియు మెషిన్ లెర్నింగ్‌లలో తర్వాతి అభివృద్ధులకు బీజాలు నాటాయి. భారతదేశం ఒకప్పుడు సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో వాగ్దానాన్ని చూపించినప్పటికీ, ప్రేరణ లేని పాఠ్యప్రణాళికలు మరియు బౌద్ధిక ధైర్యం లేకపోవడం వల్ల AI విస్ఫోరణంలో పెద్దగా వెనుకబడిపోయింది. దశాబ్దాలుగా ఈ నిర్లక్ష్యం భారతదేశానికి భారీ ధరను చెల్లించవచ్చు.

**AI యొక్క ప్రస్తుత పురోగతి**


ప్రస్తుత AI విస్ఫోరణం ఒకవైపు ఉత్తేజకరంగా, మరోవైపు భయానకంగా ఉంది. మే మధ్యలో, యూకే మరియు యూఎస్ నుండి నిపుణులతో సహా సుమారు 30 ప్రముఖ గణిత శాస్త్రజ్ఞులు కాలిఫోర్నియాలోని బర్కిలీలో రహస్యంగా సమావేశమై, అత్యాధునిక రీజనింగ్ చాట్‌బాట్‌ను పరీక్షించారు. వర్జీనియా విశ్వవిద్యాలయం నుండి కెన్ ఒనో నాయకత్వంలో, ఈ గణిత శాస్త్రజ్ఞులు రెండు రోజుల పాటు AIకి ప్రొఫెసర్‌స్థాయి సవాలు సమస్యలను ఉంచారు. ఆశ్చర్యకరంగా, చాట్‌బాట్ ప్రతి సమస్యను పరిష్కరించింది, ఒక కష్టమైన PhDస్థాయి ప్రశ్నను కేవలం పది నిమిషాల్లో పరిష్కరించింది—ఇది అత్యంత ప్రతిభావంతమైన మానవ మేధావులను కూడా ఆకట్టుకునే సామర్థ్యం.

**AI యొక్క సవాళ్లు**

OpenAI యొక్క o4మినీ మోడల్‌పై ఆధారపడిన ఈ AI, అనేక మానవ నిపుణులను అధిగమించే అధునాతన రీజనింగ్ సామర్థ్యాన్ని ప్రదర్శించింది. అయితే, ఒక ప్రమాదం ఉంది: దాని ఆత్మవిశ్వాసం మరియు అధికారిక స్పందనలు కొందరిని భయపెట్టవచ్చు, దాని పరిష్కారాలను పరిశీలన లేకుండా అంగీకరించేలా చేయవచ్చు. ఒనో హాస్యంగా చెప్పినట్లు, చాట్‌బాట్ "భయపెట్టడం ద్వారా రుజువు" చేయడంలో నైపుణ్యం సాధించింది.

భారత్‌కు ఒక పిలుపు

గణిత శాస్త్రజ్ఞులకు మరియు సమాజానికి, ఈ క్షణం ఉత్తేజకరమైనది మరియు అస్థిరమైనది. ఒకప్పుడు అభివృద్ధి చేయడానికి మరియు సాధన చేయడానికి దశాబ్దాలు పట్టిన సాధనాలు ఇప్పుడు క్షణాల్లో సంక్లిష్ట సమస్యలను పరిష్కరిస్తున్నాయి. తన గొప్ప బౌద్ధిక సంప్రదాయంతో, భారతదేశం ఈ సవాలును స్వీకరించాలి మరియు AIని కేవలం సాధనంగా కాక, ఆవిష్కరణలో భాగస్వామిగా స్వీకరించాలి, లేకపోతే ఈ రూపాంతర యుగంలో మరింత వెనుకబడిపోయే ప్రమాదం ఉంది.






# సవాళ్లకు దీటుగా యంగ్ టీమిండియా..!

**టీపీఎన్ ప్రతినిధి | బర్మింగ్‌హామ్**

ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో ఎడ్జ్‌బాస్టన్‌లో భారత్ సాధించిన ఉత్తేజకర విజయం తర్వాత ఒక చర్చ రగిలింది: కొత్త టీమ్ ఇండియా చివరకు తన శిఖరాన్ని చేరుకుంటోందా? ఈ యువ జట్టు చుట్టూ ఉన్న కథనం తీవ్రంగా మారింది—లీడ్స్‌లో ఓటమి తర్వాత తీవ్ర విమర్శలు, ఆపై బర్మింగ్‌హామ్‌లో చారిత్రక విజయం తర్వాత ఉత్సాహపూరిత ప్రశంసలు. అయితే, తీవ్ర భావోద్వేగాలలో కొట్టుకుపోకుండా, వాస్తవాలను జాగ్రత్తగా పరిశీలించే సమయం ఇది.

**లీడ్స్ ఓటమి మరియు ఎడ్జ్‌బాస్టన్ పునరాగమనం**

లీడ్స్ టెస్ట్ ఓటమి శుభమన్ గిల్ మరియు జట్టుపై అభిమానులు మరియు విమర్శకులలో నిరాశను కలిగించింది. అయితే, క్రికెట్ అనేది గెలుపోటములతో నిండిన క్రీడ. ముఖ్యంగా, రెండవ టెస్ట్‌లో భారత్ యొక్క ప్రతిస్పందన స్థిరత్వం, నేర్చుకోవడం, మరియు అనుసరణను చూపించింది. సాపేక్షంగా కొత్త కెప్టెన్ నాయకత్వంలోని ఈ యువ జట్టు గొప్ప సామర్థ్యాన్ని కలిగి ఉంది. రవీంద్ర జడేజా తప్ప, ప్రస్తుత లైనప్‌లోని ప్రతి ఆటగాడు 34 ఏళ్ల కంటే తక్కువ వయస్సు కలిగినవాడు, ఇది రాబోయే సంవత్సరాల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించే జట్టును సూచిస్తుంది.ఇంగ్లండ్‌లో టెస్ట్ సిరీస్ గెలవడం: ఒక సవాలు

ఉపఖండ జట్లకు ఇంగ్లండ్‌లో టెస్ట్ సిరీస్ గెలవడం అత్యంత కష్టమైన సవాలు. భారత్ చివరిసారిగా 2007లో రాహుల్ ద్రవిడ్ నాయకత్వంలో ఇంగ్లండ్‌లో సిరీస్ గెలిచింది. ఎంఎస్ ధోని మరియు విరాట్ కోహ్లీ వంటి దిగ్గజాలు కూడా అక్కడ సిరీస్ విజయాన్ని సాధించలేకపోయారు. ఈ సందర్భంలో, రెండవ టెస్ట్ విజయం మరింత ఆకట్టుకుంది—భారత్ అరుదైన అవే విజయాన్ని సాధించడమే కాక, ఇంగ్లండ్‌ను 336 పరుగుల తేడాతో ఘోరంగా ఓడించింది, ఇది రన్స్ పరంగా వారి అతిపెద్ద అవే విజయం. రికార్డు సృష్టించిన బ్యాటింగ్ మరియు బౌలింగ్ ఈ మ్యాచ్‌లో భారత్ అద్భుతంగా 1014 పరుగులు సాధించింది, ఇది ఒక టెస్ట్ మ్యాచ్‌లో భారత జట్టు 1000 రన్స్ మార్కును దాటిన మొదటి సందర్భం. శుభమన్ గిల్ చరిత్ర సృష్టించాడు, ఒకే మ్యాచ్‌లో డబుల్ సెంచరీ మరియు సెంచరీ సాధించిన తొలి టెస్ట్ ఆటగాడిగా నిలిచాడు. రిషభ్ పంత్ మరియు రవీంద్ర జడేజా కూడా కీలక సమయాల్లో ఫామ్‌లోకి వచ్చారు.

ఇంగ్లండ్ బౌలింగ్ దాడి, జోఫ్రా ఆర్చర్, ఒల్లీ స్టోన్, మరియు మార్క్ వుడ్ వంటి కీలక బౌలర్లు లేకపోవడంతో సతమతమైంది. భారత బౌలర్లు, స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా లేనప్పటికీ, అద్భుతంగా రాణించారు. ఆకాశ్ దీప్ మరియు మహ్మద్ సిరాజ్ ఇంగ్లండ్ బ్యాటింగ్ లైనప్‌ను ధ్వంసం చేశారు. ఆకాశ్ దీప్ రెండు ఇన్నింగ్స్‌లలో 10 వికెట్లు తీసి, ఇంగ్లండ్‌లో భారత బౌలర్‌కు ఉత్తమ బౌలింగ్ గణాంకాలను నమోదు చేశాడు. ఫ్లాట్ పిచ్‌పై వారి క్రమశిక్షణతో కూడిన, అవిశ్రాంత బౌలింగ్ ఒక మాస్టర్‌క్లాస్‌గా నిలిచింది. రాబోయే సవాళ్లుఇంగ్లండ్ దెబ్బతిన్నప్పటికీ, వారు తిరిగి బలంగా వస్తారని భావిస్తున్నారు. మూడవ టెస్ట్‌కు ఆర్చర్ తిరిగి రావచ్చు మరియు ఇతర బౌలర్లు ఫిట్‌నెస్ సాధించవచ్చు, ఇది ఆతిథ్య జట్టుకు బలాన్ని ఇస్తుంది. ఫ్లాట్ పిచ్‌లు మరియు కీలక ఆటగాళ్ల అనుపస్థితి ఇంగ్లండ్ యొక్క లోతును పరీక్షించాయి. అయినప్పటికీ, మూడు టెస్ట్‌లు మిగిలి ఉండటంతో, సిరీస్ ఫలితం ఇంకా నిర్ణయం కాలేదు. భారత్‌కు ఆత్మవిశ్వాసం ఉవ్వెత్తున ఉంది, చారిత్రక విజయం మరియు పూర్తిగా ఫిట్‌గా ఉన్న బుమ్రా తిరిగి వస్తే సిరీస్‌ను మరింత అనుకూలంగా మార్చవచ్చు.

**యువ జట్టు యొక్క బలం**

ఈ యువ భారత జట్టు ధైర్యం, ప్రతిభ, మరియు ఓటముల నుండి నేర్చుకునే సామర్థ్యాన్ని చూపించింది. ఎడ్జ్‌బాస్టన్ విజయం కేవలం స్కోర్‌బోర్డ్‌పై విజయం మాత్రమే కాదు; ఇది ఒక మానసిక బ్రేక్‌త్రూ, ఇంగ్లండ్ యొక్క దీర్ఘకాల ఆధిపత్యాన్ని భేదించింది. ఈ ఫామ్‌ను కొనసాగించి సిరీస్ విజయాన్ని సాధించగలరా అనేది చూడాల్సి ఉంది. కానీ ఒక విషయం స్పష్టం—ఈ టీమ్ ఇండియా తన లయను కనుగొంటోంది, ప్రపంచంలోని ఉత్తమ జట్లను వారి సొంత మైదానంలో సవాలు చేయడానికి సిద్ధంగా ఉంది.

# మెగా PTM 2.0 సరికొత్త అధ్యాయానికి నాంది..!

ఈ రోజు ప్రపంచంలో, వ్యక్తులు తమ "జీవన ప్రయాణాన్ని రూపొందించుకోవాలి" అనే ఆలోచనను ప్రోత్సహిస్తున్నారు, మరియు ఈ విజయానికి సూక్ష్మమైన ప్రణాళిక కీలకం. గత కొన్ని దశాబ్దాలుగా, "విద్యార్థి జీవితాన్ని రూపొందించడం" అనే భావన గణనీయమైన ఆదరణ పొందింది. అనేక ప్రైవేట్ విద్యా సంస్థలు, వ్యక్తిగతీకరించిన మార్గమే పిల్లల వ్యక్తిగత వృద్ధికి ఏకైక మార్గమని ఒప్పించే ప్రయత్నంలో ఉన్నాయి.

అయితే, వాస్తవం భిన్నంగా ఉంది. మధ్య మరియు తక్కువ ఆదాయ కుటుంబాల తల్లిదండ్రులు ఈ కథనానికి ఆకర్షితులై, దురదృష్టవశాత్తూ, ఇది ప్రభుత్వ విద్యా వ్యవస్థను నాశనం చేసింది. అయినప్పటికీ, ఉచిత ఆరోగ్యం మరియు విద్య అనేవి మంచి పాలన యొక్క ప్రాథమిక నిబద్ధతలుగా మిగిలాయి.

బాహ్య దృక్కోణం నుండి చూస్తే, ఆంధ్రప్రదేశ్‌లో గణనీయమైన సంఖ్యలో యువత ప్రతిష్టాత్మక IITలు మరియు ఇతర జాతీయ సంస్థలలో స్థానం సంపాదించారు. అయినప్పటికీ, ఈ సంస్థలను చేరాలని కలలు కనే విద్యార్థులలో వాస్తవంగా లక్ష్యాన్ని సాధించే వారి శాతం 3% కంటే తక్కువగా ఉంది, ఎందుకంటే చాలా మంది కోచింగ్ సంస్థల్లో చేరుతారు. ఇది తల్లిదండ్రులకు ఆర్థిక భారాన్ని మరియు యువతకు నిరాశను తెచ్చిపెడుతుంది, ఫలితంగా వారు రాష్ట్రంలోని ప్రైవేట్ వృత్తిపరమైన సంస్థల వైపు మొగ్గు చూపుతారు. ఈ మార్గాన్ని ఎంచుకున్న వారు తరచుగా తక్కువ జీతం గల ఉద్యోగాలతో జీవనం సాగించడానికి అవిశ్రాంత పోరాటం చేయాల్సి వస్తుంది.

**మెగా PTM 2.0: ప్రభుత్వ విద్యను పునరుజ్జీవనం చేయడం**

ఈ రోజు జరుగుతున్న మెగా పేరెంట్‌టీచర్ మీటింగ్ (PTM) ప్రభుత్వ విద్యను పునరుజ్జీవనం చేయడానికి మరియు ప్రజల విశ్వాసాన్ని పునర్నిర్మించడానికి ఒక ఉద్దేశపూర్వక మరియు కీలకమైన చర్య. రెండు మెగా PTMలు మరియు రెండు త్రైమాసిక పేరెంట్‌టీచర్ సమావేశాల షెడ్యూల్, రాష్ట్ర భవిష్యత్ కార్యక్రమాలకు సంతోషకరమైన, విజయవంతమైన, మరియు సామర్థ్యవంతమైన మానవశక్తిని తీర్చిదిద్దేందుకు ఒక బాగా రూపొందిన వ్యూహాన్ని సూచిస్తుంది. ఇటువంటి చురుకైన చర్యలు లేకపోతే, మహారాష్ట్ర మరియు కర్ణాటక వంటి రాష్ట్రాలు ఎదుర్కొన్న సవాళ్లను ఆంధ్రప్రదేశ్ కూడా ఎదుర్కోవచ్చు, ఇక్కడ ఆర్థిక వృద్ధి మరియు సంపద దిగుమతి చేసుకున్న నైపుణ్య కార్మికులపై మరియు స్థానికుల నుండి తిరుగుబాట్లపై ఆధారపడుతున్నాయి.

**తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సహకారం**

ఈ ప్రయత్నంలో, సమాచారం కలిగిన తల్లిదండ్రి ప్రధాన పాత్ర పోషిస్తారు, మరియు తల్లిదండ్రులుఉపాధ్యాయుల సంయుక్త ప్రయత్నం పిల్లల భవిష్యత్తును వారి సహజ బలాలను ఉపయోగించుకుని, బలహీనతలను సవరించే విధంగా రూపొందించడంలో కీలకం. ఈ సహకారం సాంప్రదాయ విద్యను అధిగమిస్తూ, వ్యక్తిగత అభివృద్ధి ప్రయాణాన్ని ప్రోత్సహిస్తుంది, ఇది అభివృద్ధి చెందిన దేశానికి అవసరమైన మానవ వనరులను నిర్మించడానికి ఆధారం.

ప్రభుత్వ విద్యలో పునరుజ్జీవనం

మన ప్రభుత్వ విద్యా వ్యవస్థ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క విఘాతకర శక్తి మరియు జనరేషన్ Z యొక్క సూక్ష్మ ప్రాధాన్యతలతో గుర్తించబడిన గ్లోబల్ యుగంలో ఎప్పుడో ఆలస్యమైన పునరుజ్జీవనాన్ని గుర్తించింది. ప్రతి విద్యార్థి యొక్క పురోగతిని సంపూర్ణంగా సమీక్షించడం ద్వారా, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు సహకరించి విద్యార్థి యొక్క అభ్యాస శైలి, బలాలు, మరియు బలహీనతలను సమగ్రంగా అర్థం చేసుకోవచ్చు. ఈ సహకార దృష్టి విజయాన్ని నిర్ధారిస్తుంది మరియు సరైన కెరీర్ ఎంపికలను సమాచారం చేస్తుంది, ఇంటిలో మరియు పాఠశాలలో వ్యక్తిగతీకరించిన మద్దతును అందిస్తుంది. ఈ సమన్వయం విద్యా పనితీరును మెరుగుపరుస్తుంది, ఉన్నత గ్రేడ్‌లను సాధిస్తుంది, మరియు జీవితకాల అభ్యాస ప్రేమను నాటుతుంది.

**హోలిస్టిక్ ప్రోగ్రెసివ్ కార్డ్**

ఈ రోజు సమావేశం యొక్క ప్రధాన లక్షణాలలో ఒకటి, రాష్ట్ర విద్యా శాఖ రూపొందించిన విద్యార్థి యొక్క హోలిస్టిక్ ప్రోగ్రెసివ్ కార్డ్ సమీక్ష. ఇది కేవలం విద్యా సమీక్షతో పాటు, విద్యార్థి యొక్క అకడమిక్ కాని, పాఠ్యేతర, మానసిక, మరియు శారీరక ఆరోగ్యాలను సమగ్రంగా అందిస్తుంది, ఇది విద్యార్థిని నిర్వచించడానికి మరియు భవిష్యత్తును రూపొందించడానికి ఒక ముఖ్యమైన మైలురాయి.

మానసిక శ్రేయస్సు మరియు కెరీర్ ఎంపికలు

ఈ సంవత్సరం, సమగ్ర శిక్షా ఆంధ్రప్రదేశ్ యొక్క చురుకైన విద్యా నిర్వహణ బృందం కింద నియమించబడిన ఇన్‌హౌస్ శిక్షణ పొందిన మనస్తత్వవేత్తలు మరియు కెరీర్ నిపుణుల ద్వారా రాష్ట్రం మానసిక శ్రేయస్సు మరియు సమాచార కెరీర్ ఎంపికలను ప్రాధాన్యత ఇస్తోంది. ఈ రోజుల్లో చిన్న, న్యూక్లియర్ కుటుంబాలలో, ఇంటి మరియు పాఠశాల మధ్య స్థిరమైన సందేశాలు మరియు వ్యూహాలు చాలా ముఖ్యం. ఇవి పిల్లలకు సానుభూతి, స్థిరత్వం, ఆత్మవిశ్వాసం, సాంస్కృతిక విలువలు, మరియు సమర్థవంతమైన సంభాషణ వంటి కీలకమైన సామాజికమానసిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయపడతాయి. ఈ సమన్వయ విధానం కుటుంబాలు మరియు పాఠశాలలకు సమాచార నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని ఇస్తుంది, పిల్లలు సవాళ్లను ఎదుర్కోవడానికి, ఆరోగ్యకరమైన సంబంధాలను ఏర్పరచడానికి, మరియు వైవిధ్యమైన సామాజిక సెట్టింగులలో వృద్ధి చెందడానికి సన్నద్ధం చేస్తుంది.

పేరెంట్‌టీచర్ సమావేశాల లక్ష్యాలు

పేరెంట్‌టీచర్ సమావేశాల యొక్క ప్రధాన ఫలితాలను స్థిరత్వం, వనరుల విస్తరణ, మరియు సానుకూల పాఠశాల సంస్కృతిగా నిర్వచించవచ్చు.

LEAP: విద్యా శ్రేష్ఠతను నడిపించే సాధనం

ఈ అన్ని ప్రయత్నాలు LEAP (లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్) అనే బలమైన అప్లికేషన్ ద్వారా ఖచ్చితంగా పర్యవేక్షించబడుతున్నాయి, ఇది పాఠశాల నిర్వహణ మరియు ప్రణాళిక కోసం రూపొందించబడింది. అన్ని పురోగామి దేశాలు నాణ్యమైన డేటాపై ఆధారపడినట్లే, LEAP ఆంధ్రప్రదేశ్ అంతటా విద్యా శ్రేష్ఠతను నడిపించి, బలమైన మరియు ఆర్థికంగా స్థిరమైన భవిష్యత్తును నిర్ధారిస్తుంది. గుర్తుంచుకోండి, విద్య అందరికీ, మరియు ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం ఈ హక్కులను నిర్ధారిస్తుంది.

**గమనిక: ఈ కథనం రచయిత యొక్క దృక్కోణం మాత్రమే.**



**రామ్ కమల్,**
**సోషల్ ఇంజినీర్, సమగ్ర విద్య సలహాదారు,ఏపీ**

# టెన్నిస్ ప్లేయర్‌ని చంపిన కేసులో కొత్త ట్విస్ట్

- **అవమానాలు భరించలేకనే కూతురిని చంపేశా**
- **పోలీసుల విచారణలో దీపక్ యాదవ్ సంచలన విషయాలు**




**టీపీఎన్, హర్యానా :**

హర్యానాలో టెన్నిస్ ప్లేయర్ ను కాల్చి చంపిన కేసులో కొత్త ట్విస్ట్ చోటు చేసుకుంది. పోలీసుల విచారణలో మృతురాలి తండ్రి దీపక్ యాదవ్ సంచలన విషయాలు వెల్లడించారు. రాధిక ప్రస్తుతం ఇంటర్నేషనల్ టెన్నిస్ ఫెడరేషన్ లో 113 వ స్థానంలో ఉంది. అయితే ఇటీవల టెన్నిస్ అకాడమీ ప్రారంభించిన రాధిక అనతి కాలంలో తన కోచింగ్ తో పేరు ప్రఖ్యాతలు సొంతం చేసుకుంది. దీంతో ఇరుగుపొరుగు వారు దీపక్ యాదవ్ ను కూతురు సంపాదనతో బతుకుతున్నావా అది ఓ బతికేనా అని చాలామంది ఎగతాళి చేయడంతో విసిగిపోయిన దీపక్ యాదవ్ తన కూతురిని గన్ తో కాల్చి చంపారు. కాల్పుల సమయంలో రాధిక తల్లి అక్కడే ఉంది. తన కుమార్తె టెన్నిస్ అకాడమీ గురించి ప్రజలు చేసిన నిందలు తనను చాలా బాధించాయని పోలీసుల విచారణలో అంగీకరించాడు. నేను పాలు తెచ్చుకోవడానికి వజీరాబాద్ గ్రామానికి వెళ్ళినప్పుడు, నా కూతురి సంపాదనతో నేను జీవిస్తున్నానని ప్రజలు నన్ను ఎగతాళి చేసేవారు. ఇది నన్ను చాలా బాధపెట్టింది. కొంతమంది నా కూతురి స్వభావాన్ని కూడా ప్రశ్నించారు. నా కూతురిని టెన్నిస్ అకాడమీని మూసివేయమని చెప్పాను. కానీ ఆమె నిరాకరించిందని దీపక్ యాదవ్ పోలీసులకు చెప్పినట్లు సమాచారం. దీపక్ యాదవ్ ఆర్థికంగా బాగానే ఉన్నాడని.... అద్దెల ద్వారా ఆదాయం వస్తుందని తెలిపారు పోలీసులు. తన కుమార్తె అకాడమీని నిర్వహించాల్సిన అవసరం లేదని పోలీసులు పేర్కొన్నారు. గురువారం గురుగ్రామ్‌లోని సుశాంత్ లోక్ ప్రాంతంలోని రెండంతస్తుల ఇంట్లో 25 ఏళ్ల టెన్నిస్ క్రీడాకారిణిని ఆమె తండ్రి కాల్చి చంపడం యావత్ దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. మాజీ బ్యాంక్ ఉద్యోగి అయిన దీపక్ యాదవ్, తన కుమార్తె పెరుగుతున్న స్థాయి, రీల్స్ వ్యవహారం మరింత ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది, ముఖ్యంగా ఆమె గురుగ్రామ్ సెక్టార్ 57లో తన సొంత టెన్నిస్ అకాడమీని ప్రారంభించిన తర్వాత తండ్రీ కూతుళ్ల మధ్య మనస్పర్థలు ఎక్కువ అయ్యాయి. ఇటీవల జరిగిన ఒక మ్యాచ్ సందర్భంగా రాధిక భుజానికి గాయం కావడంతో ఆమె టెన్నిస్ ఆడకుండా విరామం తీసుకుంది. అయితే, క్రీడ నుండి పూర్తిగా వైదొలగడానికి బదులుగా, ఆమె యువ టెన్నిస్ ఆటగాళ్లకు శిక్షణ ఇవ్వడానికి ఎంచుకుంది. అకాడమిని మూసివేయాలని ఎంత ఒత్తిడి తెచ్చినా వినిపించుకోలేదు. తన కుమార్తె ఆదాయంతో జీవించడంపై గ్రామంలోని ప్రజలు రాధిక యాదవ్‌ను ఎగతాళి చేయడంతో, ఆమె తండ్రి తన కుమార్తె స్వతంత్ర వ్యాపారాన్ని తీవ్రంగా వ్యతిరేకించడం ప్రారంభించాడని తెలుస్తోంది. ఈ మేరకు పోలీసులు దీపక్ యాదవ్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్ట్ చేశారు పోలీసులు.

# ఒక్క ఆధారం అయినా చూపించగలారా?

- **విదేశీ మీడియాలో విష ప్రచారం చేస్తున్నారు**
- **ఆపరేషన్ సిందూర్ పై దోవల్ ప్రశంసలు**

**టీపీఎన్, న్యూఢిల్లీ :**



ఆపరేషన్ సిందూర్ పై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ప్రశంసలు కురిపించారు. భారత్ స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పాకిస్తాన్ వెన్నులో వణికిపుట్టించిందని చెప్పారు. బ్రహ్మోస్ క్షిపణి అయినా లేదా ఇంటిగ్రేటెడ్ ఎయిర్ కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టమ్ అయినా పనిచేసిన వ్యవస్థల పట్ల తాను గర్వపడుతున్నానని అన్నారు.పాకిస్థాన్ దాడుల్లో భారత్‌కు నష్టం జరిగిందని ఒక్క ఆధారం చూపించాలని ఆయన సవాల్ విసిరారు.ఐఐటీ మద్రాస్ లో జరిగిన 62వ స్నాతకోత్సవంలో దోవల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆపరేషన్ సిందూర్ గురించి ఆయన తొలిసారిగా బహిరంగ వ్యాఖ్యలు చేశారు. విదేశీ పత్రికల్లో చాలా విషయాలు చెప్పబడ్డాయి" అని ఆయన అన్నారు, కానీ పాకిస్తాన్ వల్ల భారత దేశానికి ఏదైనా నష్టం జరిగిందని చూపించే ఛాయాచిత్రాలు లేకపోవడాన్ని ఆయన ఎత్తి చూపారు.

సోషల్ మీడియాలో విదేశీ మీడియా చేస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌కు నష్టం వాటిల్లిందని చేస్తున్న ప్రచారం సరికాదని అన్నారు. అదే సమయంలో పాకిస్థాన్, పీవోకేలలో తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను గుర్తించి మన సైన్యం కచ్చితత్వంతో దాడులు నిర్వహించిందని గుర్తు చేశారు. ఇందుకు సంబంధించి ఫొటోలు కూడా బయటకు వచ్చాయని తెలిపారు. ఎవరు ఎక్కడ ఉన్నారో మాకు ఖచ్చితంగా తెలుసు. మొత్తం ఆపరేషన్ 23 నిమిషాలే పట్టిందన్నారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా ఆయుధ సంపత్తిని దేశీయంగా రూపొందిస్తోందని అజిత్ దోవల్ తెలిపారు. మన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్‌లోని పలు వైమానిక స్థావరాలను ధ్వంసం చేశాయని అన్నారు. ఢిల్లీ లక్ష్యంగా పాకిస్థాన్ ప్రయోగించిన ఫతాహ్ 11 బాలిస్టిక్ క్షిపణులను భారత్ బలగాలు మధ్యలోనే సమర్థవంతంగా పేల్చివేశాయని తెలిపారు.




# ముంబై డీఎన్ఏ హిందువులదే..!

- **గుండ్రని టోపీలు, గడ్డాలు ఉన్నవారు నాకు ఓటు వేయలేదు**

**టీపీఎన్, ముంబై :**

మహారాష్ట్ర మంత్రి నితీష్ రాణా సంచలన వ్యాఖ్యలు చేశారు. ముంబై డీఎన్ఏ హిందువులదే అని.., గుండ్రని టోపీలు, గడ్డాలు ఉన్నవారు నాకు ఓటు వేయలేదని వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించాయి. నేను హిందువుల ఓట్లతో ఎమ్మెల్యే అయ్యాను. నేను హిందువులకు మద్దతు ఇవ్వకపోతే, ఉర్దూ మాట్లాడే ప్రజలకు మద్దతు ఇస్తానా? అని తెలిపారు. మేము హిందువులమని, మరాఠీ పట్ల కూడా గర్వంగా ఉన్నామని నితేష్ రాణే అన్నారు. జిహాదీలు సమాజాన్ని విభజించడానికి ప్రయత్నించినట్లే, ఈ ఇద్దరూ (రాజ్, ఉద్ధవ్) కూడా అదే చేస్తున్నారు. హిందువులను .. మరాఠీ సమాజాన్ని విభజించడానికి వర్లి ర్యాలీ నిర్వహించబడిందని ఆయన ఆరోపించారు.



# వరుసగా రెండోరోజు ఢిల్లీని వణికించిన భూకంపం..!

**టీపీఎన్, న్యూఢిల్లీ :**


దేశ రాజధానిలో మరోసారి భూ ప్రకంపనలు సంభవించాయి. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 3.7 గా నమోదైంది. ఢిల్లీతో పాటు హరియాణాలోని పలు చోట్ల భూ ప్రకంపనలు చోటుచేసుకోవడంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. భూమి కంపించడంతో వరుసగా ఇది రెండోరోజు కావడంతో జనం బెంబేలెత్తుతున్నారు. గురువారం నాడు కూడా ఢిల్లీలో 4.4 తీవ్రతో ప్రకంపనలు వచ్చాయి. నోయిడా, గురుగ్రామ్, ఫరీదాబాద్, హర్యానాతో సహా పరిసర ప్రాంతాల్లో భూకంపం సంభవించింది. కాగా, శుక్రవారం సాయంత్రం 7.49 గంటలకు ఢిల్లీలో భూకంపం సంభవించినట్టు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ ప్రకటించింది. భూమి నుంచి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్ర ఉన్నట్టు తెలిపింది. ఝజ్జార్ సమీపంలో భూకంపం రావడంతో ఢిల్లీఎన్‌సీఆర్ ప్రాంతంలో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ఈ రెండు ఘటనల్లో ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం చోటు చేసుకోలేదని అధికారులు చెబుతున్నారు.



# రిటైర్మెంట్‌పై ఆర్ఎస్ఎస్ చీఫ్ సంచలన వ్యాఖ్యలు

**టీపీఎన్, నాగ్‌పూర్ :**

బీజేపీలో 75 ఏళ్ల పరిమితి దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. ఎవరైనా సరే 75 ఏళ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. మోదీని ఉద్దేశించే ఈ వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ ఆరోపించింది. ఇటీవల మహారాష్ట్రలోని నాగ్ పూర్ లో జరిగిన ఓ కార్యక్రమంలో మోహన్ భాగవత్ మాట్లాడుతూ రిటైర్మెంట్ పై మరాఠా సామ్రాజ్య మొదటి పీష్వా, సంఘ్ సిద్ధాంతకర్త మోరోపంత్ పింగ్లే అభిప్రాయాన్ని ప్రస్తావించారు. ఈ ఏడాది సెప్టెంబర్ లో ప్రధాని మోదీకి 75 ఏళ్లు నిండుతాయి. ఆయనను ఉద్దేశించే భగవత్ ఈ వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు.



# సీఎంనే అవమానిస్తారా?

- **రాహుల్ గాంధీపై బీజేపీ ఆగ్రహం**

టీపీఎన్, బెంగళూరు : కర్నాటకలో సీఎం కుర్చీ కోసం డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మరోవైపు సిద్ధరామయ్య మాత్రం సీఎం సీటు ఖాళీగా లేదని..ఐదేళ్లు నేనే ముఖ్యమంత్రిగా ఉంటానని చెప్పారు. వీరిద్దరి పంచాయతీ ఢిల్లీకి చేరింది. ఈ మేరకు ఇరువురు నేతలు హస్తినలో మంతనాలు సాగించారు. సొంత పార్టీకి చెందిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఢిల్లీకి వచ్చి అపాయింట్‌మెంట్ కోరితే కలవకుండా అవమానిస్తారా? అని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. కర్ణాటకలో కొంతకాలంగా అధికార మార్పిడిపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గురువారం ఢిల్లీకి వచ్చారు. రాహుల్ గాంధీని కలవాలని ప్రయత్నించగా ఆయనకు అపాయింట్‌మెంట్ లభించలేదు. ఈ అంశంపై బీజేపీ స్పందిస్తూ, "మీ పార్టీ నేత, ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి మిమ్మల్ని కలిసేందుకు ఢిల్లీ వరకు వస్తే ఆయనకు అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా అవమానిస్తారా?" అని బీజేపీ నేత అమిత్ మాలవీయ ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ నాయకులను గాంధీ కుటుంబం అవమానించడం ఇదే మొదటిసారి కాదని ఆయన ఆరోపించారు. గతంలో వీరేంద్ర పాటిల్‌ను రాజీవ్ గాంధీ అప్రజాస్వామికంగా ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించి అవమానించారని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు సిద్ధరామయ్యపై కుట్రపన్ని డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పీఠాన్ని లాక్కోవాలని చూస్తున్నప్పటికీ, రాహుల్ గాంధీ మాత్రం ఈ విషయంపై ఆయనతో చర్చలు జరపడానికి అవకాశం ఇవ్వకుండా అవమానించారని విమర్శించారు. ఇటీవల కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీతో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సమావేశమయ్యారు. అయితే, సిద్ధరామయ్యకు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ మాత్రం లభించకపోవడం చర్చనీయాంశంగా మారింది.


# నాకేం తెలియదు.. ఆ డబ్బు నాది కాదు..!

**టీపీఎన్, ముంబై :**

మహారాష్ట్రలో మంత్రి షిర్సాత్ నగదుతో నిండిన సూట్ కేస్ తో కనిపించడం రాష్ట్రంలో రాజకీయంగా పెను దుమారం చెలరేగింది. తన బెడ్ రూమ్ లో సిగరెట్ తాగుతూ కూర్చుని, అతని పక్కనే నగదుతో నిండిన బ్యాగ్ తెరిచి ఉంచిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఈ విషయాన్ని గమనించాలని సంజయ రౌత్ పోస్టులో సూచించారు. సోషల్ మీడియాలో ఉన్న వీడియోలో, మహారాష్ట్ర సామాజిక న్యాయ మంత్రి షిర్సాత్ తన బెడ్ రూమ్ లో కూర్చుని సిగరెట్ తాగుతూ, అతని పక్కనే డబ్బుతో నిండిన బ్యాగ్ తెరిచి పడి ఉంది. సమీపంలోనే మరో సూట్‌కేస్ కూడా ఉంది. వీడియోలో పెంపుడు కుక్క కూడా కూర్చుని ఉంది.

**'నేను అంత డబ్బు ఉంచుకోవాల్సి వస్తే...'**

"నేను ఒక ప్రయాణం నుండి తిరిగి వచ్చాను. నా బట్టలు విప్పి నా బెడ్ రూమ్ లో కూర్చున్నాను. నా పెంపుడు కుక్క నాతో ఉంది, బహుశా ఆ సమయంలో ఎవరైనా వీడియో తీసి ఉండవచ్చు. డబ్బు గురించి నాకు తెలియదు. నేను అంత డబ్బు ఉంచుకోవాల్సి వస్తే, నేను దానిని అల్మారాలో ఉంచేవాడిని. ఎవరో కావాలనే వీడియో తీసి ఉండాలి, వారు ఉద్దేశపూర్వకంగా ఒక కథను సృష్టిస్తున్నారు అని షిర్సత్ తెలిపారు. ఔరంగాబాద్ (పశ్చిమ) ఎమ్మెల్యే షిర్సాత్ కు ఆదాయపు పన్ను శాఖ నోటీసు జారీ చేసిన ఒక రోజు తర్వాత ఈ వీడియో బయటపడింది. కేంద్ర సంస్థ ముందు తన వైఖరిని త్వరలో స్పష్టం చేస్తానని షిర్సాత్ అన్నారు.



# లేజర్ యుద్ధం యుగం ప్రారంభం

- **ఆపరేషన్ సిందూర్‌లో లేజర్ శక్తిని చూపించిన భారత్**

**టీపీఎన్, స్పెషల్‌డెస్క్ :**



టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కడంతో డ్రోన్లు, క్షిపణులతో దాడులకు బదులు... ఇప్పుడు లేజర్ యుద్ధం యుగం ప్రారంభమైంది. విదేశీ విమానాలపై లేజర్‌లను ప్రయోగించిందని చైనాపై ఆరోపణలు రావడం ఇదే మొదటిసారి కాదు. అయితే, చైనా ప్రతిసారీ దానిని ఖండిస్తూనే ఉంది. అయితే, ఈ సంఘటన మరోసారి తీవ్రతరం అవుతున్న లేజర్ ఆయుధ పోటీపై చర్చను లేవనెత్తింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సైన్యాలు. రక్షణ ప్రయోగశాలలు గాలిలో లక్ష్యాలను నిలిపివేయగల సామర్థ్యం ఉన్న శక్తివంతమైన లేజర్ కిరణాల కొత్త తరగతిని అభివృద్ధి చేయడంలో నిమగ్నమై ఉన్నాయి.ప్రస్తుత పరిస్థితుల్లో చైనా , జర్మనీ మధ్య ఉద్రిక్తత నెలకొంది. ఈ ఉద్రిక్తతకు కారణం జర్మన్ విమానంలో ఉపయోగించినట్లు చెప్పబడుతున్న లేజర్. స్పష్టంగా కొంతకాలం క్రితం ఎర్ర సముద్రంలో జరిగిన ఈ సంఘటనపై జర్మనీ కోపంగా ఉంది. చైనా ఈ ఆరోపణలను తిరస్కరిస్తోంది. వాస్తవానికి ఇటీవల జర్మన్ సిబ్బందితో ఎగురుతున్న ఒక పౌర విమానం సముద్రంలో లేజర్ పుంజంతో లక్ష్యంగా పెట్టుకుందని కనుగొన్నారు.పైలట్ లేజర్ పుంజం పరిధిలోకి రాగానే, అతను వెంటనే జిబౌటిలోని యూరోపియన్ స్థావరానికి తిరిగి వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. కానీ జర్మన్ రక్షణ మంత్రిత్వ శాఖ ఈ లేజర్ పుంజం ఎక్కడి నుండి ప్రయోగించబడిందో దర్యాప్తు ప్రారంభించింది. ఆడెన్ గల్ఫ్ సమీపంలోని అరేబియా సముద్రంలో ఉన్న చైనా యుద్ధ నౌక నుండి లేజర్ పుంజం ప్రయోగించబడిందని జర్మన్ దర్యాప్తులో తేలింది. ఈ సంఘటనను తీవ్రమైన భద్రతా ముప్పుగా పేర్కొంటూ జర్మన్ ప్రభుత్వం తన అసంతృప్తిని వ్యక్తం చేసింది. డ్రోన్లు, క్షిపణులను నాశనం చేయడానికి లేజర్ కిరణాలను ఉపయోగించవచ్చు. అలాగే, శక్తివంతమైన లేజర్ కిరణాల ద్వారా ఫైటర్ పైలట్లను అంతం చేయవచ్చు. విమానాలను నాశనం చేయడం సాధ్యమవుతుంది. రష్యాఉక్రెయిన్ యుద్ధం నుండి ఇజ్రాయెల్ఇరాన్ మధ్య 12 రోజుల యుద్ధం, భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఆపరేషన్ సిందూర్ వరకు, డ్రోన్ ఆయుధాలను పెద్ద ఎత్తున ఉపయోగించినప్పటికీ, లేజర్ కిరణాలను యాంటీడ్రోన్ వ్యవస్థలలో కూడా ఉపయోగించారు.

**ఆపరేషన్ సిందూర్‌లో లేజర్ శక్తిని చూపించిన భారత్**

ఆపరేషన్ సిందూర్ సమయంలో, భారతదేశం స్వదేశీ D4 యాంటీడ్రోన్ వ్యవస్థను ఉపయోగించింది. ఇది 2 కిలోవాట్ సామర్థ్యం గల బీమ్‌తో దాదాపు ఒక కిలోమీటరు దూరంలో ఉన్న డ్రోన్‌లను కూల్చివేసగలదు. బహుళ దశల యాంటీడ్రోన్ గ్రిడ్ ద్వారా పాకిస్తాన్ పంపిన డ్రోన్ సమూహాన్ని కూడా భారతదేశం విజయవంతంగా కూల్చివేసింది. రక్షణ మంత్రిత్వ శాఖ అధికారుల ప్రకారం ఈ వ్యవస్థను కేవలం 24 నెలల రికార్డు సమయంలో అభివృద్ధి చేశారు.భారతదేశం ఇటీవల 30 కిలోవాట్ల సామర్థ్యం గల యాంటీడ్రోన్ గన్‌ను కూడా విజయవంతంగా పరీక్షించింది. DRDO యొక్క సెంటర్ ఫర్ హై ఎనర్జీ సిస్టమ్స్ అండ్ సైన్సెస్ లేజర్ డైరెక్ట్ వెపన్ సిస్టమ్‌ను అభివృద్ధి చేసింది. ఇది చాలా దూరం నుండి కూడా పెద్ద సంఖ్యలో డ్రోన్‌లను నాశనం చేయగలదు. ఈ ఆయుధంతో, భారతదేశం అధిక శక్తి లేజర్ ఆయుధాలను కలిగి ఉన్న ఎంపిక చేసిన దేశాల జాబితాలో చేరింది.భారతదేశం అధిక కిలోవాట్ సామర్థ్యం కలిగిన లేజర్ ఆయుధాల అభివృద్ధిపై వేగంగా కృషి చేస్తోంది. ఎందుకంటే అలాంటి ఆయుధాల సహాయంతో, శత్రు పరికరాలను చాలా దూరంలో నాశనం చేయవచ్చు. ఉపగ్రహాలను కూడా నిలిపివేయవచ్చు.. నాశనం చేయవచ్చు. భారతదేశం ఇప్పటికే తన అగ్ని5 క్షిపణితో తన ఉపగ్రహ నిరోధక సామర్థ్యాన్ని నిరూపించుకుంది. ఆపరేషన్ శక్తి కింద, 2019లో, భారతదేశం ఈ శక్తి యొక్క నమూనాను ప్రపంచానికి చూపించింది.

**ఎవరి దగ్గర ఎంత లేజర్ శక్తి ఉంది?**

గత మూడు సంవత్సరాలలో జరిగిన యుద్ధాలు , ఘర్షణల్లో క్షిపణులు , డ్రోన్లు ఎక్కువగా ఉపయోగించిన ఆయుధాలు. దీనితో పాటు, బాలిస్టిక్ క్షిపణి రక్షణ వ్యవస్థలు యాంటీడ్రోన్ వ్యవస్థలు కూడా ఎక్కువగా ఉపయోగించబడుతున్నాయి. కానీ దాడి చేసే క్షిపణిని కూల్చివేసేందుకు, క్షిపణి రక్షణ వ్యవస్థ అనేక క్షిపణులను ప్రయోగించాల్సి ఉంటుంది. యుద్ధం చాలా కాలం పాటు కొనసాగితే, ఏ దేశం ఎంత పెద్ద క్షిపణుల నిల్వను కలిగి ఉందో .. వాటిని తయారు చేయగల సామర్థ్యాన్ని బట్టి ఫలితం నిర్ణయించబడుతుంది. అటువంటి పరిస్థితిలో, ప్రతి పెద్ద దేశం ఇప్పుడు లేజర్ లేదా మైక్రోవేవ్ ఆధారిత ఆయుధాలను అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తోంది. ఎందుకంటే ఇందులో దాడి చేసే డ్రోన్ లేదా క్షిపణిని కేవలం ఒక లేజర్ లేదా మైక్రోవేవ్ బీమ్‌తో కాల్చివేయవచ్చు. అంటే, ఖరీదైన క్షిపణులకు బదులుగా, పనిని కేవలం ఒక లేజర్ బీమ్‌తో పూర్తి చేయవచ్చు. అమెరికా తన యుద్ధనౌక USS ప్రిబుల్‌లో హీలియోస్ (హై ఎనర్జీ లేజర్ అండ్ ఆప్టికల్ డాజ్లర్ అండ్ సర్వైలెన్స్)ను అధికారికంగా మోహరించింది. దాదాపు 70 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన హీలియోస్ వ్యవస్థ చాలా శక్తివంతమైంది ఇది డ్రోన్‌ను మాత్రమే కాకుండా 8 కి.మీ దూరంలో ఉన్న పడవను కూడా నాశనం చేయగలదు. దీనితో పాటు, హీలియోస్‌తో విస్తృతమైన నిఘా కూడా చేయవచ్చు.2014లో USS పోన్స్ యుద్ధనౌకలో లేజర్ వెపన్ సిస్టమ్స్ లేదా లావ్స్ ద్వారా హై ఎనర్జీ డైరెక్టెడ్ వెపన్స్‌ను అమెరికా ప్రవేశపెట్టింది. ఇది 30 కిలోవాట్ల సాలిడ్ స్టేట్ లేజర్‌ను ఉపయోగిస్తుంది.రష్యా కూడా PERESVET లేజర్ ఆయుధ వ్యవస్థను అభివృద్ధి చేసింది. దాదాపు 100 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన ఈ ఆయుధాన్ని సుదూర ప్రాంతాలలోని శత్రు నిఘా పరికరాలను నిలిపివేయడానికి ఉపయోగిస్తారు. నిఘా విమానాలను మరియు వాటిని గుర్తించడానికి పంపిన తక్కువకక్ష్య ఉపగ్రహాలను నిలిపివేయడానికి రష్యా తన ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులతో దీనిని ఉపయోగిస్తుందని చెబుతారు. దీనిని ప్రపంచంలోని ఏకైక ఉపగ్రహ వ్యతిరేక లేజర్ ఆయుధం అని కూడా పిలుస్తారు.



# రష్యాకు భారీగా ఆయుధాలు సరఫరా చేస్తున్న కిమ్

- **40శాతం మందుగుండు సామాగ్రి రష్యాకు తరలింపు**
- **ప్రతిఫలంగా డబ్బు..టెక్నాలజీ అందజేత**

**టీపీఎన్, ఉక్రెయిన్ :**

ఉక్రెయిన్‌లో యుద్ధం కోసం రష్యాకు అవసరమైన మందుగుండు సామగ్రిలో 40 శాతం ఉత్తర కొరియా ఇప్పుడు సరఫరా చేస్తోందని ఉక్రెయిన్ సైనిక నిఘా విభాగం అధిపతి బుడనోవ్ తెలిపారు. ప్యోంగ్యాంగ్ , మాస్కో మధ్య ఈ లోతైన భాగస్వామ్యంలో రష్యా నుండి డబ్బు , సాంకేతికతకు బదులుగా ఉత్తర కొరియా నుండి బాలిస్టిక్ క్షిపణులు, మందుగుండు సామాగ్రిని మార్పిడి చేసుకోవడం జరుగుతుందన్నారు.

**రష్యా-ఉత్తర కొరియా మైత్రిని మరింత బలోపేతం**

గత ఏడాది జూన్‌లో అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందంపై సంతకం చేశారు. అప్పటి నుంచి రష్యా ఉత్తర కొరియా మధ్య సైనిక సంబంధాలు మరింత బలపడ్డాయని బ్లూమ్‌బెర్గ్ నివేదించింది. ఈ కూటమి కారణంగా ఉత్తర కొరియా రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలో స్వాధీనం చేసుకున్న ఉక్రేనియన్ దళాలను బయటకు వెళ్లగొట్టడంలో పుతిన్ సైన్యానికి సహాయం చేయడానికి వేలాది మంది సైనికులను .. మిలియన్ల కొద్దీ ఫిరంగిదళాలను పంపిందని నివేదికలు చెబుతున్నాయి.

**యుద్ధంలో రష్యాకు కిమ మద్దతు**

పుతిన్ సైన్యానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు ఉత్తరకొరియా నియంత కిమ్ ప్రతిజ్ఞ చేసినట్టు తెలుస్తోంది. అందుకే యుద్ధంలో రెండు దేశాలు సహాయ సహకారాలు అందిపుచ్చుకుంటున్నాయని తెలిపారు. ప్రతిఫలంగా రష్యా నుంచి భారీగా ఉత్తరకొరియా లబ్ధి పొందుతుందని చెప్పారు.

**ఉక్రెయిన్‌కు అమెరికా మద్దతు**

ఈ పరిణామాల మధ్య, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్రెయిన్‌కు కీలకమైన వైమానిక రక్షణతో సహా ఆయుధ సరఫరాలను తిరిగి ప్రారంభించాలని ఆదేశించారు. పుతిన్ "చాలా మందిని చంపేశారని ఆయన ఆరోపించారు. రష్యా నాయకుడు అమెరికాతో ఒప్పందం కుదుర్చుకోవడం అర్థరహితం అన్నారు. అమెరికా నిరంతర మద్దతు , అదనపు వైమానిక రక్షణ వ్యవస్థలకు సామర్థ్యంపై బుడనోవ్ విశ్వాసం వ్యక్తం చేశారు. కాల్పుల విరమణ చర్చల సందర్భంగా పుతిన్ గత వారం ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ, రష్యా తన యుద్ధ లక్ష్యాల విషయంలో "వెనుకడుగు వేయదు" అని అన్నారు. ఇటీవల కాలంలో రష్యా ఇప్పటికే రికార్డు సంఖ్యలో డ్రోన్‌లతో ఉక్రెయిన్‌పై దాడి చేసింది. ఈనెల 9న 728 డ్రోన్‌లను ప్రయోగించి, నివాస భవనాలు , మౌలిక సదుపాయాలను దెబ్బతీసింది. రష్యాఉక్రెయిన్ సంఘర్షణ దృష్ట్యా, జూన్ నెలలో మూడు సంవత్సరాలలో అత్యధిక మంది పౌరులు చనిపోయారు. సుమారు 232 మంది మరణించారని ,1,343 మంది గాయపడ్డారని ఐక్యరాజ్యసమితి పేర్కొంది.

# పాక్ ఆర్మీ ఛీఫ్ విలాసవంతమైన విదేశీ పర్యటనలు

**టీపీఎన్, పాకిస్తాన్ :**



పాకిస్తాన్ ప్రజలు పేదరికంలో మగ్గుతున్నారు. సరైన పౌష్టికాహారం లేక అనేక మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చుట్టూ పుష్కలంగా వనరులు ఉన్నా వాటిని సద్వినియోగం చేసుకోవడంలో ఘోరంగా విఫలమైందనే విమర్శలు ఉన్నాయి. అక్కడ ఉగ్రవాదులకు స్వర్గధామంగా మారిన దేశంలో డెవలప్ గురించి మాట్లాడుకోడం హాస్యాస్పదంగానే అనిపిస్తోంది. కానీ పాకిస్తాన్ సైన్యాధిపతి అసిం మునీర్ మాత్రం లగ్జరీ లైఫ్ అనుభవిస్తుంటాడు. ప్రజలు ఏమైతే నాకెంటీ అనే ధోరణిలో ఉంటుంది ఆయన వ్యవహార శైలి. బయటకు అడుగు పెట్టాలంటే రాజు మాదిరి..మందీ మార్బలంతో నానా హంగామా ఉంటుంది. ఇక విదేశీ పర్యటనలకు ప్రైవేట్ జెట్ లో ప్రయాణిస్తారు.

**ప్రైవేట్ జెట్‌లో ప్రయాణం**

ఈ నెలలో శ్రీలంకను సందర్శించనున్నారు. ఆయన శ్రీలంక పర్యటన చాలా రాజరికంగా ఉండబోతోందని, అందులో ఆయన ప్రైవేట్ జెట్‌లో ప్రయాణించి.. హెలికాప్టర్‌లో శ్రీలంక చుట్టూ తిరుగుతారని చెబుతున్నారు. తమ సైన్యాధిపతి పర్యటనపై పేద పాకిస్తాన్ ప్రజలు మాత్రం తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

**విలాసవంతమైన ప్రపంచంలో జీవనం**

పాకిస్తాన్ ప్రజలు పేదరికంతో సతమతమవుతుండగా ప్రధాని షాబాజ్ షరీఫ్ ప్రభుత్వం కొన్నిసార్లు అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF)కి, కొన్నిసార్లు చైనా వంటి దేశాలకు డబ్బు కోసం అడుక్కుంటుంది. కానీ ఆ దేశ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ వేరే విలాసవంతమైన ప్రపంచంలో నివసిస్తున్నారు. మునీర్ ఈనెల 20 నుంచి 24 మధ్య శ్రీలంకలో పర్యటించనున్నారు. ఇది దౌత్య పర్యటనలాగా కనిపించడం లేదు. పన్ను చెల్లింపుదారుల డబ్బుతో రాజ మాదిరి విలాసవంతమైన జీవితాన్ని గడుపుతూ ఎంజాయ్ చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**హెలికాప్టర్లలో మాత్రమే ప్రయాణం**

మునీర్ రాబోయే విదేశీ పర్యటన చాలా విలాసవంతంగా ఉండబోతోంది. దీనిలో అతను ప్రత్యేక విమానంలో శ్రీలంకకు వెళ్తాడు. శ్రీలంక పర్యటనలో, అతను బైక్ ఎస్కార్ట్‌లను ఆస్వాదిస్తాడు. విలాసవంతమైన నగరాల పర్యటనకు వెళ్తాడు. మునీర్ శ్రీలంకలో పర్యాటకాన్ని కూడా ఆస్వాదిస్తాడు. దీని కోసం అతను వాహనాలను ఉపయోగించడు. హెలికాప్టర్లను మాత్రమే ఉపయోగిస్తాడు. శ్రీలంకలోని ప్రసిద్ధ సిగిరియా రాక్ ఫోర్ట్ ఆడమ్స్ శిఖరాన్ని చూడటానికి అతను హెలికాప్టర్‌లో వెళ్తాడు.పాకిస్తాన్ తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది.ఇక్కడ విదేశీ అప్పు $133 బిలియన్లను దాటింది. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం గరిష్ట స్థాయిలో ఉన్నాయి. మూడు పూటలా తినడానికి తిండి కూడా దొరకడం లేదు. అటువంటి పరిస్థితిలో అసిమ్ మునీర్ విలాసవంతమైన పర్యటనలు చేయడంపై అక్కడి ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# భారత్‌తో బంధం కోరుకుంటున్న చైనా..!

**టీపీఎన్, చైనా :**

ఆసియాలో చైనా తర్వాత అత్యంత కీలకమైన దేశంగా భారత్ నిలుస్తోంది. అయితే, భారత్ ఆధిపత్యాన్ని తగ్గించేందుకు చైనా ప్రయత్నిస్తోంది. పాకిస్తాన్ తర్వాత చైనా మరో శత్రుదేశంగా మారుతూ, తరచూ కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. దీంతో భారత్ పాకిస్తాన్, చైనా రెండింటి నుంచి సవాళ్లను ఎదుర్కొంటోంది. ఇదే సమయంలో అమెరికా సుంకాల పేరుతో ఒత్తిడి తెస్తూ వాణిజ్య ఒప్పందాల కోసం బలవంతం చేస్తోంది. ఈ నేపథ్యంలో చైనా అమెరికాకు షాక్ ఇచ్చేలా వ్యవహరిస్తోంది. చైనా రాయబార కార్యాలయ ప్రతినిధి యూ జింగ్, భారత్‌చైనా సంబంధాలు కీలక దశకు చేరుకున్నాయని జులై 2025లో ఎక్స్ వేదికపై ప్రకటించారు. ఈ రెండు ఆసియా శక్తుల మధ్య సంబంధాలను మెరుగుపరచడానికి చైనా సిద్ధంగా ఉందని ఆమె సూచించారు. అయితే, రికార్డు స్థాయిలో ఉన్న వాణిజ్య లోటు మరియు భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఈ సంబంధాలను సంక్లిష్టంగా మార్చాయి. గతంలో గల్వాన్ లోయ ఘర్షణ వంటి సంఘటనల తర్వాత, రెండు దేశాలు సంబంధాలను స్థిరీకరించే దిశగా అడుగులు వేస్తున్నాయని యూ జింగ్ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. పరస్పర గౌరవం, సహకారంతో ముందుకు సాగాలని చైనా కోరుకుంటోందని ఆమె స్పష్టం చేశారు, ఇది దౌత్యపరమైన ఒత్తిడిని తగ్గించే ప్రయత్నంగా కనిపిస్తోంది.

**దౌత్య సంబంధాలలో సానుకూల మార్పులు**

2024 అక్టోబర్‌లో సరిహద్దు ఒప్పందం తర్వాత భారత్‌చైనా సంబంధాలలో సానుకూల మార్పులు కనిపిస్తున్నాయి. 2020 నుంచి కొనసాగుతున్న సరిహద్దు ఉద్రిక్తతలను తగ్గించడానికి ఈ ఒప్పందం సహాయపడింది. యూ జింగ్ వ్యాఖ్యలు మరింత సంభాషణ, సహకారానికి తలుపులు తెరిచే ఉద్దేశంతో ఉన్నాయని అనిపిస్తుంది. చైనా భారత్‌తో ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలను మెరుగుపరచడానికి ఆసక్తి చూపుతోందని ఈ సందేశం సూచిస్తోంది.

**రికార్డు స్థాయిలో వాణిజ్య లోటు**

202425 ఆర్థిక సంవత్సరంలో భారత్‌చైనా వాణిజ్య లోటు 99.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది, ఇది గతంతో పోలిస్తే గణనీయమైన పెరుగుదల. భారత్ చైనా నుంచి 113.45 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను దిగుమతి చేసుకోగా, ఎగుమతులు కేవలం 14.25 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఎలక్ట్రానిక్స్, సోలార్ సెల్స్, ఎలక్ట్రిక్ బ్యాటరీల వంటి హైటెక్ ఉత్పత్తుల దిగుమతులు పెరగడం ఈ లోటుకు ప్రధాన కారణం. అయితే, భారత్ ఎగుమతులు ఇనుప ఖనిజం, పత్తి, సముద్ర ఉత్పత్తుల వంటి తక్కువ విలువ ఉత్పత్తులపై ఆధారపడటం ఈ అసమతుల్యతను తీవ్రతరం చేస్తోంది.

**ప్రాంతీయ స్థిరత్వానికి చైనా కట్టుబాటు**

భారత్‌పాకిస్తాన్ మధ్య జరుగుతున్న శాంతి చర్చలను స్వాగతిస్తూ, చైనా ప్రాంతీయ స్థిరత్వానికి కట్టుబడి ఉందని యూ జింగ్ పేర్కొన్నారు. ఈ చర్చలను జాగ్రత్తగా గమనిస్తున్నామని, అవసరమైతే సహాయక పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆమె తెలిపారు. గతంలో పాకిస్తాన్‌కు సైనిక మద్దతు ఇచ్చిన చైనా, ఇప్పుడు దౌత్యపరమైన సమతుల్యతను కోరుకుంటున్నట్లు ఈ వైఖరి సూచిస్తుంది.

**చైనా వ్యూహంలో మార్పు**

2025లో చైనా ఉత్పత్తులపై అమెరికా విధించిన 104% వరకు భారీ సుంకాలు చైనా ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని పెంచాయి. ఈ నేపథ్యంలో, యూ జింగ్ ఏప్రిల్ 2025లో భారత్‌తో కలిసి ‘అమెరికా సుంకాలను ఎదుర్కోవాలని’ పిలుపునిచ్చారు, ఇది చైనా వ్యూహాత్మక మార్పును సూచిస్తుంది. అమెరికా మార్కెట్‌లో తమ ఉత్పత్తులు ఖరీదైనవిగా మారడంతో, చైనా భారత్ వంటి ప్రత్యామ్నాయ మార్కెట్‌లపై దృష్టి సారిస్తోంది.



## మే 2025లో 9 నెలల కనిష్ఠానికి భారత పారిశ్రామిక వృద్ధి

**టీపీఎన్, ముంబై :**

సానుకూల అంతర్జాతీయ సంకేతాలు, అలాగే PSU బ్యాంకులు మరియు ఐటీ రంగాల్లో ప్రారంభంలో ఉన్న కొనుగోళ్ల ఆసక్తి కారణంగా, భారత స్టాక్ మార్కెట్ సోమవారం స్థిరంగా ప్రారంభమైంది. ఉదయం 9:27 IST సమయంలో, BSE సెన్సెక్స్ స్వల్పంగా 1.35 పాయింట్లు పెరిగి 84,057.55 వద్ద ట్రేడవుతుండగా, NSE నిఫ్టీ కూడా 6.50 పాయింట్లు లేదా 0.03% పెరిగి 25,644.30 వద్ద కొనసాగింది. నిఫ్టీ బ్యాంక్ 15.15 పాయింట్ల లాభంతో 57,459.05 వద్ద కొనసాగింది.

మార్కెట్ విశ్లేషకుల ప్రకారం, పశ్చిమాసియాలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గుతుండడం, అలాగే బ్రెంట్ క్రూడ్ ధరలు బ్యారెల్‌కు $67కి పడిపోవడం వంటి అంశాలు మార్కెట్ మనోభావాలకు మద్దతు ఇవ్వడంలో కీలకంగా నిలిచాయి.

అమెరికాచైనా, అమెరికాభారత్ మధ్య వాణిజ్య చర్చల్లో సానుకూలత కనబడుతున్నట్టు వచ్చిన నివేదికలు పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచుతున్నాయి.

జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ట్ డాక్టర్ వీకే విజయకుమార్ మాట్లాడుతూ, గత రెండు వారాల మార్కెట్ ర్యాలీలకు HDFC బ్యాంక్, ICICI బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, లార్సెన్ & టౌబ్రో వంటి లార్జ్ క్యాప్ స్టాక్స్ ప్రధాన కారణమని తెలిపారు. ఇవి బలమైన సంస్థాగత కొనుగోళ్లకు కేంద్రంగా నిలిచాయని ఆయన పేర్కొన్నారు.

**మిడ్క్యాప్ మరియు స్మాల్‌క్యాప్ స్టాక్‌లు కూడా లాభాలు నమోదు చేశాయి.**
- నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 220.90 పాయింట్లు (0.37%) పెరిగి 59,606.05 వద్దకు చేరింది.
- నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 153.35 పాయింట్లు (0.81%) పెరిగి 19,130.15 వద్ద స్థిరపడింది.

**సెన్సెక్స్‌లో నష్టపోయిన టాప్ షేర్లు:**
- M&M
- కోటక్ మహీంద్రా బ్యాంక్
- భారతి ఎయిర్‌టెల్
- HDFC బ్యాంక్
- NTPC
- అల్ట్రాటెక్ సిమెంట్

**లాభాల్లో కొనసాగిన షేర్లు:**
- ట్రెంట్
- SBI
- లార్సెన్ & టౌబ్రో
- ఆక్సిస్ బ్యాంక్
- హిందుస్తాన్ యూనిలీవర్

డాలర్ ఇండెక్స్ బలహీనత విదేశీ పెట్టుబడిదారులకు లాభదాయకంగా మారింది. రిటైల్ పెట్టుబడిదారుల్లో కొనసాగుతున్న ఆశావాదం దేశీయ పెట్టుబడుల ప్రవాహాన్ని సమర్థిస్తోంది.

నిపుణుల సూచన ప్రకారం, ప్రస్తుత బుల్లిష్ మార్కెట్ ట్రెండ్‌ను దృష్టిలో ఉంచుకుని పెట్టుబడి కొనసాగించడం సమంజసం. అయితే, మార్కెట్ ఇప్పటికే ఎక్కువగా విలువపడినందున కొత్త పెట్టుబడులు చేపడుతున్నప్పుడు జాగ్రత్త అవసరమని హెచ్చరిస్తున్నారు.

**జూన్ 27న:**
విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (FIIs) ₹1,397.02 కోట్ల విలువైన ఈక్విటీలను కొనుగోలు చేశారు.
దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు (DIIs) ₹588.93 కోట్ల విలువైన షేర్లను విక్రయించి నికర విక్రేతలుగా నిలిచారు.
ఆసియా మార్కెట్లు మిశ్రమ ధోరణి చూపించాయి —
చైనా, బ్యాంకాక్, జపాన్, సియోల్, జకార్తా మార్కెట్లు లాభాల్లో ట్రేడ్ అయ్యాయి; అయితే హాంకాంగ్ మార్కెట్ నష్టాల్లో ట్రేడవుతోంది.

# నష్టాలతో ముగిసిన మార్కెట్లు



భారత ఈక్విటీ మార్కెట్లు నష్టాలతో ముగిశాయి. BSE సెన్సెక్స్ మరియు NSE నిఫ్టీలు ప్రారంభంలో లాభాల్లో ప్రారంభమై తర్వాత క్రమంగా దిగజారాయి. HDFC బ్యాంక్, లార్సెన్ & టౌబ్రో, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి ప్రధాన స్టాల్లో అమ్మకాల ఒత్తిడి కొనసాగడంతో సూచీలు నష్టాల్లో ముగిశాయి.

అమెరికా వాణిజ్య సుంకాల గడువు సమీపిస్తున్న నేపథ్యంలో, విదేశీ పెట్టుబడిదారుల ఉపసంహరణ, అలాగే అంతర్జాతీయ మార్కెట్ల నుండి వచ్చిన మిశ్రమ సంకేతాలు, మార్కెట్ మానసికతపై ప్రభావం చూపాయి.

30 షేర్లతో కూడిన BSE సెన్సెక్స్, ప్రారంభ లాభాలు కోల్పోయి 287.60 పాయింట్లు లేదా 0.34% తగ్గి 83,409.69 వద్ద ముగిసింది. ట్రేడింగ్ సమయంలో ఇది 546.52 పాయింట్లు పతనమై 83,150.77 కనిష్ఠ స్థాయిని తాకింది. NSE నిఫ్టీ కూడా 88.40 పాయింట్లు లేదా 0.35% నష్టంతో 25,453.40 వద్ద ముగిసింది.

**సెన్సెక్స్‌లో ఎక్కువ నష్టాలు:**
బజాజ్ ఫిన్‌సర్వ్
లార్సెన్ & టౌబ్రో
బజాజ్ ఫైనాన్స్
HDFC బ్యాంక్
భారత్ ఎలక్ట్రానిక్స్
కోటక్ మహీంద్రా బ్యాంక్
అంతే కాకుండా కొన్ని స్టాక్స్ మార్కెట్ పతనాన్ని అడ్డుకున్నాయి, వాటిలో:
టాటా స్టీల్
ఏషియన్ పెయింట్స్
అల్ట్రాటెక్ సిమెంట్
ట్రెంట్

వినోద్ నాయర్, జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ ప్రకారం, "సుంకాల గడువు సమీపిస్తున్నదీ, గ్లోబల్ మార్కెట్లలో అనిశ్చిత పరిస్థితులు పెట్టుబడిదారులను జాగ్రత్తగా వ్యవహరించడానికి దారితీశాయి. ఇప్పుడు ఫోకస్ Q1 ఫలితాలపై ఉంది, ఇవి చాలా అంచనాలతో ఎదురుచూస్తున్నాయి."

సానుకూల ఆర్థిక సూచికలు కూడా కొన్ని ఆశాజనక సంకేతాలు ఇచ్చాయి. HSBC ఇండియా మాన్యుఫాక్చరింగ్ PMI జూన్‌లో 58.4కి చేరింది, ఇది మే నెలలోని 57.6 నుండి 14 నెలల గరిష్ఠం. ఉపాధి స్థాయులు కూడా గణనీయంగా మెరుగయ్యాయి, ఇది పరిశ్రమలో విశ్వాసాన్ని సూచిస్తోంది.

అయితే, జూన్‌లో స్థూల GST ఆదాయం ₹1.84 లక్షల కోట్లకు తగ్గింది, ఇది గత రెండు నెలలలో ₹2 లక్షల కోట్ల కంటే ఎక్కువగా ఉన్న దాన్ని దాటి తగ్గడాన్ని సూచిస్తోంది. అయినప్పటికీ, ఇది గత సంవత్సరం అదే నెలతో పోలిస్తే 6.2% వృద్ధి చూపింది.

**ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ముగిశాయి:**
దక్షిణ కొరియా కోస్పీ,
జపాన్ నిక్కీ 225,
చైనా షాంఘై కాంపోజిట్ — ఇవన్నీ నష్టాలతో ముగిశాయి.
హాంకాంగ్ హాంగ్ సెంగ్ మాత్రం లాభాలతో ముగిసింది.

## 2026లో భారత్ వాణిజ్య లోటు $300 బిలియన్లు : ICICI బ్యాంక్ నివేదిక

**టీపీఎన్, ముంబై :**


ICICI బ్యాంక్ తాజా అంచనాల ప్రకారం, 202526 ఆర్థిక సంవత్సరంలో భారత్ వాణిజ్య లోటు $300 బిలియన్లకు పెరిగే అవకాశం ఉంది. ఇది గత సంవత్సరాలతో పోలిస్తే మరింత పెరుగుదల. 202425లో వాణిజ్య లోటు $287 బిలియన్లు కాగా, 202324లో ఇది $245 బిలియన్లు. తాజా అంచనాల ప్రకారం, ఇది **జీడీపీలో సుమారు 7%**ను సూచిస్తుంది.

బ్యాంక్ తెలిపిన ప్రకారం, వాణిజ్య లోటు పెరుగుతున్న ప్రధాన కారణం నాన్‌ఆయిల్ ఎగుమతుల బలహీనత. ఇవి వేగంగా పెరుగుతున్న దిగుమతులతో పోలిస్తే సరిపడలేకపోతున్నాయి. అంతేకాక, బలమైన దేశీయ ఆర్థిక వృద్ధి కారణంగా దిగుమతుల పరిమాణం పెరుగుతుంది, దీని వలన ఎగుమతులుదిగుమతుల మధ్య తేడా మరింత విస్తరిస్తోంది.

అయితే, ఈ లోటుతోపాటు ఒక సానుకూల అంశం కూడా ఉంది. సర్వీసుల ఎగుమతులు మరియు ప్రవాస భారతీయుల రెమిటెన్సులు వంటి స్థిరమైన ఆదాయాలు, కరెంట్ అకౌంట్ లోటును (CAD) **జీడీపీలో 0.7% (దాదాపు $30 బిలియన్లు)**గా నియంత్రించగలవని ICICI అంచనా వేస్తోంది. కరెంట్ అకౌంట్ లోటులో వాణిజ్య లోటుతో పాటు పెట్టుబడి ఆదాయాలు, రెమిటెన్సులు వంటి ఇతర విదేశీ ఆదాయాలు కూడా ప్రభావం చూపుతాయి.

వాణిజ్య లోటు అంటే, దేశం దిగుమతి చేసుకునే వస్తువుల విలువ, ఎగుమతుల విలువ కంటే అధికంగా ఉన్నప్పుడు ఏర్పడే పరిస్థితి. భారత్‌లో ఇది ఒక పదేపదే ఎదురయ్యే సమస్యగా మారింది. ముఖ్యంగా చమురు రంగం తప్ప మిగిలిన రంగాల్లో ఎగుమతుల పోటీతత్వం మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉంది.

ఈ నేపథ్యంలో, నాన్‌ఆయిల్ ఎగుమతులను ప్రోత్సహించడం, దిగుమతులపై ఆధారాన్ని తగ్గించడం ద్వారా **దేశం మొత్తం బహిరంగ ఆర్థిక స్థిరత్వం (బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్స్)**ను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని బ్యాంక్ నివేదిక స్పష్టం చేసింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశీయ ఆర్థిక వ్యవస్థ నేపథ్యంలో, రాబోయే రోజుల్లో ఈ వాణిజ్య అసమతుల్యతలను సమర్థవంతంగా ఎదుర్కోవడం చాలా కీలకమని హెచ్చరించింది.



## చమురు ధరల పెరుగుదల, మార్కెట్ అనిశ్చితి మధ్య రూపాయి 9 పైసలు క్షీణత!

టీపీఎన్, ముంబై : భారత రూపాయి బుధవారం అమెరికా డాలర్‌తో పోలిస్తే 9 పైసలు బలహీనమై 85.68 వద్ద ముగిసింది. దేశీయ స్టాక్ మార్కెట్లలోని నష్టాలు, ముడి చమురు ధరల పెరుగుదల, డాలర్ బలపడటం రూపాయిపై ఒత్తిడికి దారితీశాయి.

ఫారెక్స్ ట్రేడర్లు పేర్కొన్నట్లుగా, భారత్‌అమెరికా వాణిజ్య ఒప్పందం తుది దశలో ఉన్న నేపథ్యంలో, ట్రేడర్లు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. ఈ ఒప్పందంపై ఉన్న ఆశలు మొదట్లో మార్కెట్లకు కొంత మద్దతుగా నిలిచినా, సుంకాలు మరియు మార్కెట్ యాక్సెస్‌పై ఉన్న స్పష్టతలేమి రూపాయి బలాన్ని దెబ్బతీసింది.

ఇంటర్‌బ్యాంక్ విదేశీ మారకద్రవ్య మార్కెట్‌లో రూపాయి 85.59 వద్ద ట్రేడింగ్ ప్రారంభించగా, ట్రేడింగ్ సమయంలో 85.57 నుండి 85.75 మధ్య చలనం కనిపించి, చివరకు 85.68 వద్ద ముగిసింది. గత సెషన్‌లో రూపాయి 85.59 వద్ద ముగిసింది.

అంతర్జాతీయంగా డాలర్ బలాన్ని సూచించే డాలర్ ఇండెక్స్ 0.14% పెరిగి 96.95కి చేరుకుంది. ఇదే సమయంలో బ్రెంట్ క్రూడ్ ధరలు 0.92% పెరిగి బ్యారెల్‌కి $67.73కి చేరాయి. ఇవి భారత్ దిగుమతి బిల్లును పెంచే ప్రమాదం ఉన్నందున రూపాయిపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి.


మిరే యాసెట్ షేర్‌ఖాన్ రీసెర్చ్ అనలిస్ట్ అనుజ్ చౌధరి మాట్లాడుతూ, "జులై 9 గడువు సమీపిస్తున్న నేపథ్యంలో వాణిజ్య ఒప్పందంపై స్పష్టత లేకపోవడం రూపాయిపై ఒత్తిడిని పెంచుతోంది. డొనాల్డ్ ట్రంప్ తాజా వ్యాఖ్యలు కూడా ట్రేడర్లను అప్రమత్తంగా ఉంచుతున్నాయి" అని పేర్కొన్నారు.



వాషింగ్టన్‌లో జరుగుతున్న భారత్‌అమెరికా వాణిజ్య చర్చలలో భారత బృందం, ముఖ్యంగా శ్రమాధారిత ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ ప్రవేశం కోసం కృషి చేస్తోంది. వాణిజ్య విభాగ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ నేతృత్వంలోని బృందం జులై 9కి ముందు తాత్కాలిక ఒప్పందాన్ని ఖరారు చేయాలనే లక్ష్యంతో చర్చలు జరుపుతోంది. గ్లోబల్ మార్కెట్లలో మాత్రం కొంత సానుకూలత కనిపిస్తోంది. ఇజ్రాయెల్‌ఇరాన్ మధ్య కాల్పుల విరమణ, సానుకూల అంతర్జాతీయ మూడ్ రూపాయికి కొంత మద్దతును అందించవచ్చని అనుజ్ చౌధరి అంచనా వేశారు. USDINR స్పాట్ రేటు సమీప కాలంలో 85.45 నుంచి 86.05 మధ్య ట్రేడయ్యే అవకాశం ఉందని తెలిపారు.

దేశీయ ఈక్విటీ మార్కెట్ల విషయానికొస్తే, BSE సెన్సెక్స్ 287.60 పాయింట్లు పడిపోయి 83,409.69 వద్ద ముగిసింది, నిఫ్టీ 88.40 పాయింట్లు నష్టపోయి 25,453.40 వద్ద ముగిసింది. అయితే, ఒక పాజిటివ్ సంకేతంగా, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (FIIs) ₹890.93 కోట్ల విలువైన ఈక్విటీలను కొనుగోలు చేశారు, నికరంగా వారు కొనుగోలుదారులుగా నిలిచారు.

## మే 2025లో 9 నెలల కనిష్ఠానికి భారత పారిశ్రామిక వృద్ధి



**టీపీఎన్, న్యూఢిల్లీ :**

భారతదేశ పారిశ్రామిక ఉత్పత్తి వృద్ధి **మే 2025లో కేవలం 1.2%**కు పరిమితమైందని జాతీయ గణాంక కార్యాలయం (NSO) వెల్లడించింది. ఇది గత 9 నెలల కనిష్ఠ స్థాయిగా నిలిచింది. విద్యుత్ ఉత్పత్తి మరియు గనుల రంగాల్లో తీవ్ర మందగమనం ఈ వృద్ధి తగ్గుదలకు ప్రధాన కారణాలుగా గుర్తించబడింది.

ఈ గణాంకం ఏప్రిల్‌లో నమోదైన 2.6% వృద్ధితో పోలిస్తే గణనీయమైన క్షీణతను చూపుతోంది. అంతేకాక, ఏప్రిల్ గణాంకాన్ని మునుపటి అంచనా 2.7% నుంచి దిగువకు సవరించారు.

ఇండెక్స్ ఆఫ్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ (IIP) ప్రకారం, విద్యుత్ ఉత్పత్తి 5.8% క్షీణించగా, గనుల ఉత్పత్తి 0.1% తగ్గుదలను ఎదుర్కొంది. ఈ రంగాలలోని బలహీనత పారిశ్రామిక ఉత్పత్తిపై ప్రభావాన్ని చూపుతోంది.

అయితే, తయారీ రంగం మాత్రం కొంత ఉపశమనాన్ని ఇచ్చింది. యంత్రాలు, ప్రాథమిక లోహాలు, నాన్ మెటాలిక్ ఖనిజాలు వంటి ఉపరంగాల్లో వృద్ధితో కలిపి తయారీ రంగం 2.6% వృద్ధిని నమోదు చేసింది. కానీ ఇది గత సంవత్సరం మే నెలలో నమోదైన 5.1% వృద్ధితో పోలిస్తే తక్కువగా ఉంది.

**రంగాల వారీగా విశ్లేషిస్తే:**
- వినియోగ వస్తువుల ఉత్పత్తి బలహీనంగా కొనసాగుతోంది — ఇది వినియోగ డిమాండ్‌లో మందగమనాన్ని సూచిస్తోంది.
- క్యాపిటల్ గూడ్స్ మరియు మౌలిక సదుపాయాల ఉత్పత్తి మాత్రం కొంత హోరుతెచ్చాయి, అయితే ఇవి మొత్తం పారిశ్రామిక వృద్ధిపై మరింత బలమైన ప్రభావాన్ని చూపలేకపోయాయి.

మేలో IIP సూచీ విలువ 156.6గా ఉండగా, ఇది మే 2024లోని 154.7తో పోలిస్తే స్వల్ప పెరుగుదలే అయినప్పటికీ, వృద్ధి రేటు మందగించింది. ఇది అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితులు మరియు దేశీయ డిమాండ్ లోపం మధ్య పారిశ్రామిక పునరుద్ధరణ సుస్థిరతపై సందేహాలను కలిగిస్తోంది.

ఈ వృద్ధి మందగమనం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) యొక్క ద్రవ్య విధాన నిర్ణయాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇప్పటికే అధిక ద్రవ్యోల్బణ ఒత్తిళ్ల మధ్య, ఆర్బీఐ వృద్ధిని ఎలా ప్రోత్సహించాలి అన్నదానిపై చర్చలు కీలకంగా మారే అవకాశం ఉంది.

# ఈ నెల 14న భూమిపైకి శుభాంశు శుక్లా




అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న భారత వ్యోమగామి శుభాంశు శుక్లా టీమ్ ఈ నెల 14న భూమికి తిరిగి రానున్నారు. శుభాంశు శుక్లా.. దాదాపు రెండు వారాలుగా ఐఎస్ఎస్‌లో ఉన్నారు. ఇప్పటివరకు 230 సూర్యోదయాలు చూసిన శుభాంశు.. 96.5 లక్షల కిలోమీటర్ల దూరం ప్రయాణించారు. జూన్ 25న ఐఎస్ఎస్‌లో ల్యాండ్ అయిన శుభాంశు ఎన్నో రకాల పరిశోధనలు చేస్తున్నారు. నాసా నుంచి క్లియర్ డైరెక్షన్స్ వెళ్లిన తర్వాత త్వరలోనే భూమికి తిరిగిరానుది శుభాంశు టీమ్. యాక్సియం4 టీమ్ దాదాపు 230 సార్లు భూమిని చుట్టివచ్చింది. వారు ఆరు మిలియన్ మైళ్లు అంటే 96.5 లక్షల కి.మీ కంటే ఎక్కువ ప్రయాణించారు. భూమికి 250 మైళ్ల ఎత్తులో ఉండి.. తీరిక సమయాల్లో ఫొటోలు, వీడియోలు తీస్తూ సరదాగా గడిపింది. భూమిపై ఉన్న తమ సన్నిహితులతో మాట్లాడటంతో పాటు మన గ్రహాన్ని వారి కెమెరాల్లో షూట్ చేశారు. రోజువారీ బిజీ షెడ్యూల్ నుంచి ఇవి కాస్త రిలాక్స్ అయ్యేలా చేస్తాయి అని యాక్సియం స్పేస్ అనౌన్స్ చేసింది. శుభాంశు టీమ్ అనేక ప్రయోగాలు నిర్వహించడంతో పాటు ప్రధాని మోదీ, పాఠశాల విద్యార్థులు, ఇతరులతో అక్కడినుంచి ముచ్చటించింది. ఐఎస్ఎస్‌లో ఉంటూ ఇస్రో తరఫున ఏడు ప్రయోగాలు నిర్వహించింది శుభాంశు శుక్లా టీమ్. దీర్ఘకాల రోదసి యాత్రల సమయంలో పోషకాహారం, జీవనాధార వ్యవస్థల విషయంలో ముందడుగు వేయడానికి శుభాంశ్ వర్క్ ఉపయోగపడుతుంది. రోదసీలో ఎముకలు, కండరాలు, గుండె, రక్తనాళాలు, రోగనిరోధక వ్యవస్థపై ప్రభావాన్ని అధ్యయనం చేశారు. దీంతో మున్ముందు ఐఎస్ఎస్‌లో వ్యోమగాముల లైఫ్ స్టైల్ మరింత ఈజీ కాబోతుంది. అటు నాసా నిర్వహించే ఐదు ఉమ్మడి అధ్యయనాల్లో శుభాంశు పాల్గొన్నారు. మొత్తం మీద యాక్సియం4 వ్యోమగాములు.. 31 దేశాలకు చెందిన 60 శాస్త్రీయ ప్రయోగాలు నిర్వహించారు. ఐఎస్ఎస్‌లో ఒకే మిషన్‌లో ఇన్ని ప్రయోగాలు చేయడం ఒక రికార్డ్. భారత్ గగన్‌యాన్‌కు సైతం శుభాంశు మిషన్ ఉపయోగపడుతుంది. మధుమేహ నిర్వహణ, మెరుగైన క్యాన్సర్ చికిత్సలు, మానవ ఆరోగ్యం పర్యవేక్షణ పురోగతికి ఈ పరిశోధనలు కీలకంగా మారనున్నాయి. రానున్న కాలంలో కూడా శుభాంశు టీమ్ మరిన్ని ప్రయోగాలు చేస్తారని అధికారికంగా ప్రకటించారు. కాగా గత కొన్ని రోజులుగా శుభాంశు టీమ్ పంపిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

# వ్యాధి మూలాన్ని కనిపెట్టిన చాట్ జీపీటీ

ప్రజంట్ టెక్ యుగం నడుస్తోందని అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇదే టైమ్ లో చాట్ జీపీటీ వినియోగం కూడా ఎక్కువైంది. మీకు ఏదైనా సమస్యకు పరిష్కారం కావాలంటే లేదా సలహా కావాలంటే.. ముందుగా గుర్తుకు వచ్చేది చాట్ జీపీటీనే. ఈ అప్లికేషన్ ద్వారా ప్రజలు సలహా పొంది తమ సమస్యల నుండి బయటపడుతున్న న్యూస్ లు గురించి మనం నిత్యం వింటూనే ఉంటున్నాం. అయితే ఒక వ్యక్తి వ్యాధిని కూడా గుర్తించి ఇప్పుడు మరో సెన్సేషన్ క్రియేట్ చేసింది. గత పదేళ్లుగా ఒక వ్యక్తి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. వైద్యులు కూడా అతని వ్యాధిని నిర్ధారించలేకపోయారు. అయితే చాట్ GPT ఈ వ్యక్తి వ్యాధిని కొన్ని సెకన్లలోనే గుర్తించింది. దీని గురించి ఒక పోస్ట్ సోషల్ మీడియాలో దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు వివిధ రకాలుగా రెస్పాండ్ అవుతున్నారు. shwetak.ai అనే అకౌంట్ ఉన్న వ్యక్తి చాట్ జీపీటీ 10 సంవత్సరాలకు పైగా పడుతున్న సమస్యను నిమిషాల్లో పరిష్కరించింది. వైద్యులు దానిని కనుగొనలేకపోయారు అనే ట్యాగ్ లైన్ తో ఒక పోస్ట్‌ను షేర్ చేశారు. ఈ పోస్ట్‌లో, నేను గత 10 సంవత్సరాలుగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నాను. ఈ సమస్య గురించి నేను చాలా మంది వైద్యులను సంప్రదించాను. అయితే వైద్యులు ఎటువంటి పరిష్కారం ఇవ్వలేదు. కానీ చాట్ GPT ద్వారా తనకు సరైన పరిష్కారం లభించింది. నేను వెన్నెముక MRI, CT స్కాన్, రక్త పరీక్షలు చేయించుకున్నాను. దేశంలోని అనేక ప్రముఖ ఆసుపత్రులలో చికిత్స పొందాను. న్యూరాలజిస్ట్‌తో సహా చాలా మంది నిపుణులను సంప్రదించినప్పటికీ.. తన సమస్యను ఎవరూ సరిగ్గా నిర్ధారించలేదు. నేను ఫంక్షనల్ హెల్త్ టెస్ట్ చేయించుకున్నాను.. దానిలో నాకు హోమోజైగస్ A1298C MTHFR మ్యుటేషన్ ఉందని తేలింది. ఈ సమస్య జనాభాలో 712 శాతం మందిలో మాత్రమే కనిపిస్తుందని డాక్టర్ చెప్పారు. కానీ నేను ఈ ఆరోగ్య సంబంధిత లక్షణాలు, ల్యాబ్ నివేదికను చాట్ GPTలో నమోదు చేసినప్పుడు ఈ మ్యుటేషన్ గురించి తనకు తెలిసింది. ఈ సమస్య MTHFR మ్యుటేషన్‌కు సంబంధించినది. తన శరీరంలో B12 స్థాయిలు సాధారణంగా ఉన్నప్పటికీ.. ఈ మ్యుటేషన్ కారణంగా.. శరీరం B12ని సరిగ్గా ఉపయోగించుకోలేకపోతుంది. అందుకే చాట్ జీపీటీ సప్లిమెంట్లు తీసుకోవాలని తనకు సూచించింది. చివరగా చాట్ GPT ద్వారా తన ఆరోగ్య సమస్యకు పరిష్కారం లభించిందని ఆయన ఇక్కడ రాశారు. ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్ల చాట్ GPT గురించి చాలా పరిజ్ఞానం కలిగి ఉండాలని అన్నారు. AI టెక్నాలజీ వైద్యులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఆరోగ్యం విషయానికి వస్తే చాట్ GPT సలహాను పూర్తిగా అంగీకరించడం సరికాదని.. ఒకొక్కసారి ఆరోగ్యానికి పెద్ద దెబ్బ అని మరొకరు కామెంట్ చేశారు. చాట్ జీపీటీ సలహా తీసుకోవడం మంచిదే కానీ దానిని గుడ్డిగా నమ్మడం సరికాదని మరొక యూజర్ కామెంట్ చేశారు.



# రింగైనా... కాకపోయినా.. మీక్కూడా ఇలాగే అనిపిస్తుందా?

మొబైల్ ఫోన్ మన జీవితంలో ముఖ్యమైన పార్ట్ గా మారింది. పిల్లల నుంచి పెద్దల వరకూ ఎక్కువగా వాడుతున్నారు. అవసరం లేకపోయినా మొబైల్ ఉపయోగించాలన్న ఇంటెన్షన్ పెరుగుతోంది. కొవిడ్ తర్వాత నుంచి ఇది మరింత ఎక్కువైంది. ముఖ్యంగా యూత్ రోజుకు సగటున 2,500 సార్లు మొబైల్‌ను ట్యాప్ చేస్తున్నారు. అవసరానికి మించి వాడకంతో అనేక సమస్యలు తెచ్చి పెడుతోంది. కాల్స్, మెసేజ్‌లు, సోషల్ మీడియా నోటిఫికేషన్లు.. ఇలాంటి అవసరాల కోసం ఫోన్ పైనే ఎక్కువగా టైమ్ కేటాయిస్తున్నారు. ముఖ్యమైన పనిలో ఉంటూ కూడా మొబైల్ చూడకపోతే ఏదో కోల్పోతున్నామనే ఫీలింగ్ లో ఉంటున్నారు. దీనివల్ల రీసెంట్ టైమ్ లో కొంతమందిలో రింగ్జైటీ అనే సమస్య కనిపిస్తోంది. దీనిని ఫాంటమ్ రింగింగ్ సిండ్రోమ్, ఫాంటమ్ వైబ్రేషన్ సిండ్రోమ్ అని కూడా పిలుస్తున్నారు. ఇది పలు మానసిక సమస్యలకు దారితీస్తోంది. మెసేజ్‌లపై ఎక్కువ ఆధారపడే వారిలో ఈ రకమైన ఆదుర్దా, ఆందోళన కనిపిస్తున్నాయి. ఓ స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన సర్వేలో.. 68 శాతం మంది కాలేజీ విద్యార్థులు కనీసం వారానికి ఒకసారైనా ఈ సమస్య బారిన పడుతున్నట్లు తేలింది. ఈ సమస్యతో ఇబ్బంది పడేవారు నిద్రపోతున్న సమయంలోనూ మొబైల్‌ను అందుబాటులో పెట్టుకుంటున్నారు. తరచూ చెక్ చేసుకుంటే కానీ ఉండలేని పరిస్థితి. రోడ్డుపై నడిచి వెళ్తున్నప్పుడు, వాహనం నడుపుతూ కూడా ఫోన్ పై ఓ కన్నేసి ఉంచుతారు. 34.5 శాతం మంది మెడికోలు ఈ సమస్యను ఎదుర్కొంటున్నట్లు మంగళూరులోని కస్తూర్బా వైద్య కళాశాల అధ్యయనంలో తేలింది. తరగతి గదుల్లోనూ వీటిని ఉపయోగిస్తున్నారని, దీనివల్ల వారి చదువులు దెబ్బతింటున్నాయని గుర్తించారు. ఫోన్ రింగ్, వైబ్రేట్ అవుతుందేమోనని పదే పదే చూడడం.. చిన్న శబ్దం వచ్చినా.. మెసేజ్ వచ్చి ఉంటుందేమోనని ఆత్రుతగా చెక్ చేసుకోవడం.. మొబైల్‌కు ఏమైనా అప్‌డేట్స్ వస్తాయేమోనని ఆలోచనతో తరచూ వెతకడం.. అసలు ఏదీ రాకపోతే.. నిరాశకు గురికావడం.. వంటివి ఫోన్ ఎక్కువగా వాడేవారిలో కనిపిస్తోన్న సమస్యలు. ఈ సమస్య వల్ల ఆందోళన, ఒత్తిడికి గురవుతుంటారు. ఏ పనిలో ఉన్నా దానిపై ఏకాగ్రత లోపిస్తుంది. జ్ఞాపక శక్తిపై కూడా ప్రభావం పడుతుంది. ప్రశాంతంగా నిద్రపోలేని పరిస్థితి. మొబైల్‌కు కాల్స్ రాకపోయినా.. ఏదో వెలితిగా భావిస్తుంటారు. ఇటువంటి వారు వ్యక్తిగత సంబంధాలకు ప్రాధాన్యత ఇవ్వరు. కేవలం డిజిటల్ గానే లింక్ అయ్యేందుకు ఇష్టపడతారు. నిద్రలేమి కారణంగా మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. మొబైల్‌ను వినియోగించే సమయాన్ని గణనీయంగా తగ్గించాలి. ముఖ్యంగా అనవసరమైన విషయాలకు ప్రాధాన్యత ఇవ్వకూడదు. వర్క్ లో ఉన్నప్పుడు చేసే పనిపైనే ధ్యాసను లగ్నం చేయాలి. ఫోన్ చూసుకోవడానికి ప్రత్యేకంగా సమయం నిర్దేశించుకోవాలి. యోగా, ధ్యానం చేయడం అలవాటు చేసుకోవాలి. దీని వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది. అనవసర నోటిఫికేషన్లను ఆఫ్ చేయడం ఉత్తమం. కలత నిద్ర వల్ల మనసు చికాకుగా ఉంటుంది. అందుకే ఆ టైమ్ ని ఫ్యామిలీ అండ్ ఫ్రెండ్స్ తో టైమ్ స్పెండ్ చేయాలి అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఉదయం లేవగానే కుంకుమ పువ్వు నీళ్లు తాగితే..

కుంకుమ పువ్వు..ప్రపంచంలో అత్యంత విలువైన సుగంధ ద్రవ్యాలలో ఒకటి. ఇది ఆహారానికి అద్భుతమైన రంగు, రుచిని మాత్రమే కాకుండా.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. కుంకుమ పువ్వును నీటిలో నానబెట్టి, పరగడుపున తాగడం వల్ల మన శరీరానికి అనేక లాభాలు చేకూరుతాయి. పరగడుపున కుంకుమ పువ్వు నీరు తాగడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఇందులో ఉండే క్రోసిన్, సఫ్రానల్ వంటి కాంబినేషన్స్ నేచురల్ యాంటీడిప్రెసెంట్ గా వర్క్ చేస్తాయి. ఇవి మెదడులోని సెరోటోనిన్ స్థాయిలను పెంచి, ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలను తగ్గిస్తాయి. రోజు ప్రారంభంలో ఈ నీటిని తాగడం వల్ల రోజంతా ఉత్సాహంగా, ప్రశాంతంగా ఉంటారు. ఇంకా పరగడుపున ఈ నీటిని తాగడం వల్ల జీర్ణవ్యవస్థ శుభ్రపడుతుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచి, మలబద్ధకం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలను నివారిస్తుంది. కుంకుమ పువ్వులో ఉండే యాంటీఆక్సిడెంట్లు జీర్ణవ్యవస్థలోని మంటను తగ్గించడంలో సహాయపడతాయి. కుంకుమ పువ్వులో ఉండే విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను తొలగించి, కణాల డ్యామేజ్‌ను నివారిస్తాయి. ఫలితంగా, జలుబు, దగ్గు వంటి సాధారణ ఇన్ఫెక్షన్ల నుంచి శరీరం రక్షించబడుతుంది. కుంకుమ పువ్వు చర్మానికి ఎంతో మేలు చేస్తుంది. పరగడుపున కుంకుమ పువ్వు నీరు తాగడం వల్ల శరీరం లోపలి నుండి శుద్ధి అవుతుంది. ఇది చర్మంపై ఉండే మచ్చలు, మొటిమలను తగ్గించి, సహజమైన కాంతిని ఇస్తుంది. చర్మాన్ని తేమగా ఉంచి, పొడిబారకుండా చేస్తుంది. ఈ కుంకుమ పువ్వులో ఉండే క్రోసిన్ కంటి ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది కంటి చూపును మెరుగుపరచడంలో, వయస్సు పెరగడం వల్ల వచ్చే దృష్టి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా కుంకుమ పువ్వులో శక్తివంతమైన యాంటీఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇవి శరీరంలో ఉండే మంటను తగ్గించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా, కీళ్లనొప్పులు, శరీర నొప్పులతో బాధపడేవారికి ఇది చాలా ఉపయోగపడుతుంది. రాత్రి పడుకునే ముందు ఒక గాజు గ్లాసులో గోరువెచ్చని నీరు తీసుకుని, అందులో 23 కుంకుమ పువ్వు రేకులను వేసి రాత్రంతా నానబెట్టాలి. ఉదయం పరగడుపున ఈ నీటిని తాగాలి. కావాలనుకుంటే, కొద్దిగా తేనె కూడా కలుపుకోవచ్చు.



# రూ. 60 వేలకే ఐఫోన్ 16

జూలై 12 నుంచి దేశ వ్యాప్తంగా గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ సేల్ ను స్టార్ట్ చేసేందుకు ఫ్లిప్ కార్ట్ రెడీ అవుతోంది. మొబైల్ ఫోన్లు, స్మార్ట్ టీవీలు, హౌస్ హోల్డ్ థింగ్స్, ఎలక్ట్రానిక్స్, ఫిట్ నెస్ గేర్, ఫ్యాషన్ వస్తువులతో సహా బోలెడు ప్రొడక్ట్స్ ను అందుబాటులోకి తీసుకురాబోతోంది. వినియోగదారులకు అద్భుతమైన డీల్స్, తగ్గింపుల ధరలలో అందించబోతోంది. అందులో భాగంగానే ఐఫోన్ 17 సిరీస్ లాంచ్‌కు ముందు.. ఐఫోన్ 16 మీద బెస్ట్ డీల్స్ అందించబోతోంది. ఐఫోన్ 16 నిజానికి సెప్టెంబర్ 2024లో రూ. 79,999 బేస్ ధరతో స్టార్ట్ చేశారు. ఈ స్మార్ట్ ఫోన్ త్వరలో కేవలం రూ. 59,999 ధరకే అందుబాటులోకి వస్తుంది. రూ. 20,000 కనీస ధర తగ్గింపు ధర అందిస్తోంది. ఐఫోన్ 16 మూడు స్టోరేజ్ వేరియంట్లలో అందించబడుతుంది. అందులో ఒకటి 128GB, రెండోది 256GB, మూడోది 512GB. ప్రైమ్ సభ్యులకు ప్రత్యేకమైన అమెజాన్ ఈవెంట్ నిర్వహించనుంది. ఆ తర్వాత ఫ్లిప్ కార్ట్ సేల్ అందరు వినియోగదారులకు తెరిచి ఉంటుంది. అయితే, ఫ్లిప్ కార్ట్ ఫ్లస్ సబ్ స్క్రైబర్ లు జూలై 11న ఉదయం 12 గంటలకు ప్రారంభ యాక్సెస్ ను పొందుతారు. ఐఫోన్ 16 6.1అంగుళాల సూపర్ రెటినా XDR OLED స్క్రీన్ తో వస్తుంది. ఇది 2556×1179 పిక్సెల్స్ రిజల్యూషన్ ను అందిస్తుంది. ఇది ప్రామాణిక 60Hz రిఫ్రెష్ రేట్ ను కలిగి ఉంటుంది. హుడ్ కింద ఆపిల్ తాజా A18 చిప్ సెట్ ఉంటుంది. ఇది 6కోర్ CPU, 5కోర్ GPU, ఆపిల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యాలకు అనుగుణంగా 16కోర్ న్యూరల్ ఇంజిన్ ను ప్యాక్ చేస్తుంది. ఈ ఫోన్ 8 GB RAMని కలిగి ఉంటుంది. మూడు స్టోరేజ్ కాన్ఫిగరేషన్‌లను అందిస్తుంది 128GB, 256GB, 512GB. ఐఫోన్ 16 వెనుక భాగంలో డ్యూయల్‌కెమెరా సెటప్‌ను కలిగి ఉంది. ఇది f/1.6 ఎపర్చరు, సెన్సార్ షిఫ్ట్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్‌తో కూడిన 48MP ప్రైమరీ లెన్స్ ను కలిగి ఉంది. దానితో పాటు 12MP అల్ట్రా వైడ్ లెన్స్ కూడా ఉంది. కెమెరాలు ఇప్పుడు నిలువుగా అమర్చబడ్డాయి. ఇది స్పేషియల్ వీడియో రికార్డింగ్ కు చాలా బావుంటుంది. ముందు భాగంలో, f/1.9 ఎపర్చరుతో కూడిన 12MP ట్రూ డెప్త్ సెల్ఫీ కెమెరా పదునైన పోర్ట్రెయిట్స్, స్మూత్ వీడియో కాల్స్ అను అనుమతిస్తుంది. కొత్త మార్పులతో కూడిన యాక్షన్ బటన్ ఉంటుంది. గతంలో ప్రో వేరియంట్ లకు పరిమితం చేయబడింది. పూర్తిగా కొత్త కెమెరా కంట్రోల్ బటన్, ఫోటో, వీడియో సెట్టింగ్ లకు సులభంగా యాక్సెస్ ను అందిస్తుంది. కనెక్టివిటీ కోసం, ఫోన్ 5Gకి సపోర్టు చేస్తుంది. ఇంకా వీటితో పాటు ఈ సేల్ లో మరెన్నో టాప్ బ్రాండ్ గాడ్జెట్స్ కూడా అవైలబుల్ గా ఉన్నాయి.



# టీమిండియాకు షాకిచ్చిన ఆర్చర్



లార్డ్స్ టెస్టులో ఇంగ్లండ్ కథ ముగించి ఫస్ట్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసిన టీమిండియాకు షాక్ తగిలింది. క్రిస్ వోక్స్ వేసిన ఇన్నింగ్స్ మొదటి ఓవర్లో మూడు ఫోర్లతో దూకుడు కొనసాగించిన యశస్వీ జైస్వాల్ ఔటయ్యాడు. నాలుగేళ్ల తర్వాత టీమ్ లోకి వచ్చిన జోఫ్రా ఆర్చర్ (11) తన ఫస్ట్ ఓవర్లోనే డేంజరస్ యశస్వీని ఔట్ చేశాడు. లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేసిన ఆర్చర్.. మూడో బంతికి ఓపెనర్ ను డిఫెన్స్ కు రెడీ చేశాడు. కానీ, బంతి ఎడ్జ్ తీసుకోగా స్లిప్‌లో ఉన్న హ్యారీ బ్రూక్ చాలా తెలివిగా అందుకున్నాడు. అంతే.. ఆర్చర్ తన ఓన్ స్టైల్ లో సంబరాలు చేసుకున్నాడు. ప్రస్తుతం కేఎల్ రాహుల్ తో పాటు కరుణ్ నాయర్ ఆడుతున్నాడు. రెండు ఓవర్లకు టీమిండియా స్కోర్.. 16/1. ఇంకా గిల్ టీమ్ 371 పరుగులు వెనకబడి ఉంది. లార్డ్స్ టెస్టులో భారత పేసర్ల విజృంభణతో ఇంగ్లండ్ రెండో సెషన్‌లోనే ఆలౌటయ్యింది. ఓవర్ నైట్ స్కోర్ 251/4తో తో రెండో రోజు ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లండ్ చూస్తుండగానే మూడు ప్రధాన వికెట్లు కోల్పోయింది. జస్ప్రీత్ బుమ్రా ఇంగ్లండ్ బ్యాటింగ్ యూనిట్ ను తారుమారు చేశాడు. ఫస్ట్ సెషన్ లో మూడు వికెట్లతో ఆతిథ్య జట్టును దెబ్బతీసిన స్పీడ్‌స్టర్.. లంచ్ తర్వాత ఆర్చర్‌ను బౌల్డ్ చేసి ఐదో వికెట్ సాధించాడు. ఒకదశలో 271కే ఏడు వికెట్లు పడినా.. బ్రాండన్ కార్సే 56 రన్స్, వికెట్ కీపర్ జేమీ స్మిత్ 51 రన్స్ తో అసమాన పోరాటంతో స్టోక్స్ సేన కోలుకుంది. వీళ్లిద్దరూ ఎనిమిదో వికెట్‌కు 84 పరుగుల కీలక భాగస్వామ్యంతో భారీ స్కోర్ అందించారు. అర్ధ శతకం తర్వాత జోరు పెంచిన కార్సే.. సిరాజ్ సంధించిన స్లో బాల్‌కు బౌల్డ్ కావడంతో 387 పరుగులకే ఇంగ్లండ్ కుప్పకూలింది. మరి నెక్స్ట్ తమ టీమ్ ని ఎలా ముందుకు తీసుకెళ్తారనేది చూడాలి.





# ఆసియా కప్ 2025 పై బీసీసీఐ, శ్రీలంక బోర్డు నిర్ణయం?

బంగ్లాదేశ్ తో భారత్ వన్డే, టీ20 సిరీస్‌లను బీసీసీఐ వాయిదా వేసిన సంగతి తెలిసిందే. ఇంటర్నేషనల్ క్రికెట్ షెడ్యూల్ కఠినంగా ఉండటంతోనే వాయిదా వేసినట్లు తెలిపింది. కానీ, బంగ్లాలో రాజకీయ అనిశ్చితి కారణంగా ప్లేయర్స్ సేఫ్టీ కోసమే ఈ నిర్ణయం తీసుకుంది. తాజాగా ఆసియా కప్ 2025 పైనా అనుమానాలు వస్తున్నాయి. ఈనెల చివరి వారంలో ఆసియా క్రికెట్ కౌన్సిల్ టీమ్ మీటింగ్ జరగనుంది. ఇందుకు వేదిక బంగ్లాదేశ్ రాజధాని ఢాకా. ఇప్పుడు ఇదే మెయిన్ సమస్యగా మారింది. ఇక్కడ జరగబోయే ఏసీసీ మీటింగ్ కు తాము హాజరుకావడం లేదని ఇప్పటికే భారత్, శ్రీలంక దేశాలు సమాచారం ఇచ్చాయని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, షెడ్యూల్ ప్రకారం ఏసీసీ మీటింగ్ మాత్రం జరుగుతుందని పాక్ క్రికెట్ బోర్డు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఇంకా రెండు వారాల సమయం ఉంది. అన్ని సభ్య దేశాలు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. ఎవరైనా ఢాకాకు రాకూడదని భావిస్తే.. వారు ఆన్‌లైన్ వేదికగా పాల్గొనే అవకాశం ఉంది. మీటింగ్ మాత్రం తప్పకుండా ఢాకాలోనే జరుగుతుంది. జులై 20 24 మధ్య బంగ్లా పాక్ జట్ల మధ్య మూడు టీ20ల సిరీస్ జరగనుంది. కాబట్టి, ఏసీసీ మీటింగ్ కూడా ఇక్కడ నిర్వహించనుండటం న్యాయం అనే భావనతో ఉన్నామని చెప్పుకొచ్చింది. ఇప్పటివరకు ఒక్క సమావేశం కూడా ఢాకాలో జరగలేదు అని పాక్ బోర్డు ప్రతినిధి పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్లో ఆసియా కప్ జరగాలి. ఈ టోర్నీ నిర్వహించే హక్కులు భారత్‌వే. అయితే, టోర్నీని వేరే చోటుకు మార్చాలని ఏసీసీని బీసీసీఐ అడిగే అవకాశం ఉందని తెలుస్తుంది. భారత్ లోకి పాకిస్థాన్ జట్టుకు అనుమతి ఇవ్వడం కష్టమే. గత ఛాంపియన్ ట్రోఫీ నుంచి ఒప్పందం అమలవుతోంది. అప్పుడు కూడా పాక్ అతిథ్యంలో టోర్నీ జరిగినప్పటికీ.. భారత్ ఆడే మ్యాచులను దుబాయ్ లో నిర్వహించిన సంగతి తెలిసిందే. మరోవైపు అసలు టోర్నీని నిర్వహించేందుకు సిద్ధమేనా? అని బీసీసీఐని ఏసీసీ అడిగినట్లూ వార్తలు వస్తున్నాయి. టోర్నీ నుంచి తాము వైదొలగడం లేదని ఇప్పటికే బీసీసీఐ స్పష్టత ఇచ్చింది. మరి మున్ముందు ప్లేయర్స్ సేఫ్టీ కోసం బీసీసీఐ ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది తెలియాలి. అయితే ఈ విషయంలో బీసీసీఐ ఇప్పటికే పలు కీలక నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసిందే.

# 'నాకో ప్రాబ్లెమ్ ఉంది' నీరజ్ చోప్రా కామెంట్స్




ఇండియన్ జావెలిన్ స్టార్ నీరజ్ చోప్రా ఈ సీజన్‌లో సూపర్ ఫామ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. పారిస్ డైమండ్ లీగ్‌లో ఛాంపియన్‌గా నిలిచిన చోప్రా.. ఇండియాలో తన పేరుతో నిర్వహించిన ఎన్‌సీ క్లాసిక్ ఫస్ట్ సీజన్ లో విన్నర్‌గా మారారు. ప్రస్తుతం యూరప్ లో శిక్షణకు సిద్ధమవుతున్న వరల్డ్ బెస్ట్ జావెలిన్ త్రోయర్ తన వ్యక్తిగత జీవితం గురించి ఒక ఇంట్రెస్టింగ్ విషయాన్ని పంచుకున్నాడు. తన ఆటలో ఓ సమస్య ఉందని.. అదేంటో ఈమధ్యే తెలుసుకున్నానని చెప్పాడు చోప్రా. నా గేమ్ పరంగా ఒక సమస్య ఉంది. ఈ ప్రాబ్లమ్ ఏంటనేది ఈమధ్యే తెలుసుకున్నా. అదేంటంటే.. ఈటెన్ బలంగా విసిరేసిన తర్వాత నేను తరచూ ఎడమ పక్కకు పడిపోతున్నా. అయితే.. ట్రైనింగ్ సమయంలో నేను అలా పడిపోవడం లేదు. కానీ, పోటీలోకి దిగాక మాత్రం ఈటెను శక్తికొద్ది దూరం విసిరిన తర్వాత నాకు తెలియకుండానే ఎడమ వైపు కూలబడుతున్నా. దీనికి కారణం నేను ఎక్కువ శక్తిని ఉపయోగించడమే కారణమని కోచ్ చెప్పాడు. అందుకే ఈ సమస్య మళ్లీ తలెత్తకుండా చూసుకోవడంపై దృష్టి సారించాను అని చోప్రా అన్నారు. ఈమధ్యే దోహా డైమండ్ లీగ్‌లో తొలిసారి 90 మీటర్ల మార్క్ అందుకున్న చోప్రా అసాధ్యమన్నది లేదని చాటాడు. ఇదే అంశంపై స్పందించిన బడిసె వీరుడు ఏం అన్నాడంటే.. నా కెరీర్లో మొదటిసారి 90 మీటర్ల దూరం విసిరాను. అందుకు చాలా సంతోషంగా ఉంది. కానీ, ప్రతిసారి తొంభై మీటర్ల మార్క్ అందుకోవడంపై ఫోకస్ పెడుతున్నా. అయితే... నేను నిలకడగా 8889 మీటర్ల దూరం చేరుకుంటున్నా. నా ప్రదర్శన పట్ల కోచ్ సంతృప్తిగా ఉన్నానని చెప్పాడు. నేను మరింత నిలకడగా రాణించాలని అనుకుంటున్నా. నా తదుపరి లక్ష్యం వరల్డ్ ఛాంపియన్‌షిప్స్. అక్కడ కచ్చితగా పతకం గెలవాలి. సో.. ఆ టోర్నీకి రెడీ అవ్వాలంటే ఏ ఈవెంట్ పనికొస్తుందో కోచ్‌తో మాట్లాడాక తేల్చుకుంటాను అని నీరజ్ అన్నారు. ఇక టోక్యో వేదికగా సెప్టెంబర్‌లో వరల్డ్ ఛాంపియన్‌షిప్స్ ప్రారంభం కానుంది. 13 నుంచి 21 తేదీ వరకూ జరుగబోయే ఈ మెగా టోర్నీ కోసం నీరజ్ చెక్ రిపబ్లిక్‌లో 57 రోజులు శిక్షణ తీసుకోనున్నాడు. అంతేకాకుండా ప్రజంట్ తన గేమ్ పరంగా తీసుకునే జాగ్రత్తలు గురించి కూడా చోప్రా షేర్ చేసుకున్నారు.





# 'మళ్లీ ఛాన్స్ వస్తే..' ముల్డర్ తో లారా?

ఇండియాలోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అంటే ఇష్టమైన వారు చాలామందే ఉంటారు. అందులోనూ తమ అభిమాన క్రికెటర్ల మ్యాచ్ లను అస్సలు మిస్ కాకుండా చూస్తుంటారు. అయితే ఈ ప్లేయర్స్ కి సాధారణ మ్యాచ్ లతో పాటుగా టెస్ట్ మ్యాచులు కూడా ఇంపార్టెంట్. అలా టెస్టుల్లో అరుదుగా వచ్చే ఛాన్స్‌ను దక్షిణాఫ్రికా ఆటగాడు వ్యాన్ ముల్డర్ వదిలేయడంపై క్రికెట్ ప్రపంచం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. జింబాబ్వేపై 367 పరుగులతో నాటౌట్‌గా ఉన్న అతడు తమ ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నాడు. సౌతాఫ్రికా జట్టుకు స్టాండ్ ఇన్ కెప్టెన్‌గా అతడే వ్యవహరిస్తుండటం హైలెట్ గా నిలిచింది. ఈ క్రమంలో ముల్డర్ రెస్పాన్డ్ అవుతూ.. దీంతో 400 పరుగులు చేసే ఛాన్స్‌ను కావాలనే వదిలేసుకున్నాడు. బ్రియాన్ లారాపై గౌరవంతోనే తాను రికార్డును వదిలేసినట్లు ముల్డర్ చెప్పిన సంగతి తెలిసిందే. టెస్టుల్లో అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డు లారా పేరిటే ఉంది. మరి ఈ విషయం తెలిసిన క్రికెట్ దిగ్గజం బ్రియాన్ లారా దీనిపై స్పందించాడు. లారాతో జరిగిన డిస్కషన్ ను ముల్డర్ బయటపెట్టాడు. రికార్డులు ఉండేదే బ్రేక్ చేసేందుకని లారా చెప్పారు. ఆయన ఘనతను మరొకరు అధిగమించాలని కోరుకున్నారు. ఒకవేళ మరోసారి ఛాన్స్ వస్తే మాత్రం నన్ను వదులుకోవద్దని సూచించారు. వీలైతే అంతకంటే ఎక్కువే పరుగులు చేయమన్నారు. జింబాబ్వే మ్యాచ్ తర్వాత లారాతో మాట్లాడా. సొంతంగా కష్టపడి లెగసీని సృష్టించుకున్నానని, రికార్డులను ఎవరో ఒకరు బ్రేక్ చేస్తే తనకెంతో సంతోషంగా ఉంటుందని చెప్పారు. కానీ, ఇప్పటికీ నేను సరైన నిర్ణయమే తీసుకున్నానని భావిస్తున్నా. ఆట గౌరవాన్ని అందరూ కాపాడాలి. భారీ స్కోర్లు దిగ్గజాల పేరిటే ఉంచుదాం అని ముల్డర్ తెలిపారు. ముల్డర్ నిర్ణయాన్ని విండీస్ స్టార్ క్రిస్ గేల్ తప్పుబట్టాడు. తనకు అవకాశం వస్తే అస్సలు వదులుకోనని.. దిగ్గజ ఆటగాడిగా మారాలంటే ఇలాంటివి సాధించాలని కామెంట్ చేశారు. ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ స్పందిస్తూ.. సారథిగా అతడు ఈ నిర్ణయం తీసుకున్నాడేమో మరి. లారా కోసం రికార్డును ఉంచినట్లు చెప్పాడు. మళ్లీ ఇలాంటి ఛాన్స్ అతడికి రావడం కష్టమే అని తెలిపాడు. ప్రజంట్ ఈ మాటలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

# సక్సెస్ సీక్రెట్ చెప్పిన నితీష్ రెడ్డి

లార్డ్స్ టెస్ట్‌లో తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి బౌలింగ్ లో అదరగొట్టాడు. కెరీర్‌లో ఇప్పటివరకు ఎక్కువగా బ్యాటింగ్‌లో సత్తా చాటుతూ వచ్చిన నితీష్.. ఈసారి బౌలింగ్‌లో దుమ్మురేపాడు. బ్రేక్‌త్రూల కోసం టీమిండియా ఎదురు చూస్తున్న టైమ్ లో ఒకే ఓవర్‌లో ఇద్దరు ఇంగ్లండ్ బ్యాటర్లను వెనక్కి పంపించాడు నితీష్ రెడ్డి. ఓపెనర్లు బెన్ డకెట్, జాక్ క్రాలేకు పెవిలియన్ దారి చూపించాడు. ఆ తర్వాత కూడా అతడు అదే రీతిలో బౌలింగ్ వేస్తూ పోయాడు. పిచ్ నుంచి స్వింగ్ రాబడుతూ ప్రత్యర్థి బ్యాటర్లను వణికించాడు. సెంచరీకి చేరువలో ఉన్న జో రూట్‌ను కూడా దాదాపుగా ఔట్ చేశాడు నితీష్. ఇలా ఊహించని రీతిలో సత్తా చాటిన నితీష్.. తన సక్సెస్ సీక్రెట్ ఏంటో బయటపెట్టాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ సారథి ప్యాట్ కమిన్స్‌తో పాటు టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ వల్లే తాను ఇంత ఎఫెక్టివ్ గా బౌలింగ్ చేయగలిగానని నితీష్ తెలిపాడు. ఐపీఎల్ 2025 సమయంలో కమిన్స్ నుంచి కొన్ని బౌలింగ్ టిప్స్ తెలుసుకున్నానని పేర్కొన్నాడు. ఇంగ్లండ్ కండీషన్స్, ఇక్కడ బౌలింగ్ చేయాల్సిన విధానం గురించి అతడి నుంచి విలువైన సలహాలు, సూచనలు తీసుకున్నానని చెప్పుకొచ్చాడు. బౌలింగ్ కోచ్ మోర్కెల్ టిప్స్ కూడా చాలా పనికొచ్చాయని పేర్కొన్నాడు నితీష్. 'బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీ తర్వాత నా బౌలింగ్‌పై మరింత ఫోకస్ చేశా. ఇంకా క్వాలిటీగా బౌలింగ్ చేయాలని అనుకున్నా. ఇందులో భాగంగానే నిలకడగా బంతులు వేయడం మీద దృష్టి పెట్టా. ఐపీఎల్ సమయంలో కమిన్స్ నుంచి పదే పదే టిప్స్ అడుగుతూ పలు కీలక విషయాలు తెలుసుకున్నా. ఇంగ్లండ్ పిచ్‌లు, వాతావరణ పరిస్థితులకు తగ్గట్లు ఆటను మార్చుకోవడం ఎలాగో అర్థం చేసుకున్నా. అది బాగా పనికొచ్చింది. దీనికి తోడు మోర్నీ మోర్కెల్ ఇచ్చిన సూచనలు కూడా భలేగా పనిచేశాయి. అతడితో వర్క్ చేస్తున్నప్పటి నుంచి బౌలింగ్‌లో చాలా ప్రోగ్రెస్ కనిపించింది' అని నితీష్ చెప్పుకొచ్చాడు. ఇక రీసెంట్ గా నితీష్ రెడ్డి చేసిన బౌలింగ్ పై సర్వత్రా మంచి ప్రశంసలు దక్కుతున్నాయి. అంతేకాకుండా నితీష్ టైమింగ్ ను కూడా క్రికెట్ లవర్స్ మెచ్చుకుంటున్నారు.





# డెకాయిట్ లో ఇద్దరూ హీరోలే: అడివి శేష్

టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో స్టోరీ సెలెక్షన్ లో క్యారెక్టర్ సెలెక్షన్ లో యూనిక్ గా ఆలోచించే అతితక్కువ మంది యాక్టర్స్ లో అడివి శేష్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. క్షణం, గూఢచారి, మేజర్ లాంటి సినిమాలతో మంచి హిట్స్ అందుకున్న శేష్.. కేవలం నటుడిగానే కాదు, రైటర్ గా కూడా తన టాలెంట్ ను ప్రూవ్ చేసుకున్నాడు. ఇప్పుడు అతను యాక్ట్ చేసిన డెకాయిట్ అనే సినిమా కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా మల్టీ లాంగ్వేజ్ ప్రాజెక్టుగా రూపొందుతోంది. తెలుగుతో పాటు హిందీ భాషల్లోనూ రూపొందుతున్న ఈ సినిమాకు షానియల్ డియో దర్శకత్వం వహిస్తున్నాడు. గతంలో క్షణం, గూఢచారి సినిమాల్లో సినిమాటోగ్రాఫర్‌గా పని చేసిన షానియల్.. ఈ సినిమాతో దర్శకుడిగా మారాడు. శేష్ కు జోడీగా మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తోంది. లేటెస్ట్ గా ఇచ్చిన ఇంటర్వ్యూలో అడవి శేష్ మాట్లాడుతూ, డెకాయిట్ అనే సినిమా రెండు మెయిన్ లీడ్స్ చుట్టూ తిరుగుతుంది. ఇందులో నేను మాత్రమే కాకుండా మృణాల్ క్యారెక్టర్ కూడా కథకు అంతే కీలకం. ఇది ప్రేమ కథే అయినా, రెగ్యులర్ ప్రేమ కథ కాదు. ఇందులో భావోద్వేగాలకు ఎక్కువ స్కోప్ ఉంటుంది. అందుకే ఇద్దరి పాత్రలు కూడా బలంగా ఉండాలి. ఈ కథలో నేను ఒక్కడినే లీడ్ అనే ఫీలింగ్ నాకు ఎప్పుడూ లేదు. కథ బలంగా ఉండాలంటే ఈగోని పక్కన పెట్టాలి అన్నారు. అలాగే మృణాల్ గురించి కూడా శేష్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. మేమిద్దరం ఇండస్ట్రీకి ఔట్‌సైడర్స్. పైగా స్క్రిప్ట్ కోసం ఎంత కష్టమైనా చేయగలమనే ఆత్మవిశ్వాసం మమ్మల్ని కలిపింది. ఆమె క్యారెక్టర్ ను రాసిన రైటర్‌గా కూడా నేను చెప్పగలగుతున్నాను, ఈ స్టోరీకి ఆమె కీలకం. మేమిద్దరం కలిసి పనిచేస్తున్నప్పుడు ఓ సహజమైన అనుబంధం కనిపిస్తుంది. అందుకే డెకాయిట్ ఇద్దరి హీరోల సినిమా అనిపిస్తోంది అన్నారు. ఇటీవల సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్, మేకింగ్ స్టిల్స్ చూసినవారు సినిమాలో శేష్ యాక్షన్, మృణాల్ ఎమోషనల్ స్ట్రాంగ్ గా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. డెకాయిట్ గెటప్‌లో శేష్ స్టైల్, మృణాల్ గెటప్‌కి వచ్చిన పాజిటివ్ రెస్పాన్స్ చూసిన తరువాత వీరి కాంబినేషన్‌పై ఆసక్తి మరింత పెరిగింది. ఈ సినిమా కథ, టేకింగ్, పాత్రల ప్రాధాన్యం అన్నిటినీ దృష్టిలో పెట్టుకుంటే..డెకాయిట్ సినిమా ఒక మల్టీ లెవల్డ్ ఎమోషనల్ యాక్షన్ లవ్ స్టోరీగా ఉండబోతుందని సినీ విశ్లేషకులు అంటున్నారు. ఇక ఈ సినిమా అటు అడివి శేష్ కెరీర్ తో పాటు ఇటు మృణాల్ కెరీర్ లో కూడా మంచి టర్నింగ్ పాయింట్ కాబోతుంది.




# ఫైనల్ గా రూ.100 కోట్ల కుబేర


ధనుష్ హీరోగా శేఖర్ కమ్ముల డైరెక్షన్ లో వచ్చిన పాన్ ఇండియా మూవీ కుబేర. శేఖర్ కమ్ముల మార్క్ కనిపించడంతో పాటు, పక్కా కమర్షియల్ ఎలిమెంట్స్ మూవీగా కుబేర ఉండటంతో తెలుగు రాష్ట్రాల్లో భారీ వసూళ్లు నమోదు అయ్యాయి. అంతేకాకుండా ఈ సినిమాలో ధనుష్ కు మరింత క్రేజ్ కూడా దక్కింది. చాలా తక్కువ టైమ్ లోనే రూ.100 కోట్లకు పైగా వసూళ్లను సాధించిన కుబేర సినిమాకు కోలీవుడ్ లో మాత్రం ఆశించిన స్థాయిలో పాజిటివ్ రెస్పాన్స్ దక్కలేదు. వసూళ్ల విషయంలోనూ అక్కడ నిరాశే మిగిలింది. తెలుగు ప్రేక్షకులు ఎక్కువ మంది థియేట్రికల్ రిలీజ్ అయిన సమయంలో కుబేరను చూశారు. కానీ తమిళ్ ఆడియన్స్‌లో ఎక్కువ శాతం మంది కుబేర ను ఓటీటీలో చూడటం కోసం వెయిట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. కుబేర సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ కోసం ఎదురు చూస్తున్న ప్రేక్షకులకు గుడ్ న్యూస్. అమెజాన్ ప్రైమ్ ఈ సినిమాను భారీ మొత్తానికి కొనుగోలు చేసిన విషయం తెల్సిందే. జూన్ 20న థియేటర్‌ల ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చిన కుబేర సినిమాను అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. థియేట్రికల్ రిలీజ్ అయిన నాలుగు వారాల తర్వాత ఓటీటీ స్ట్రీమింగ్‌కు డీల్ సెట్ అయ్యింది. రెండు వారాల పాటు తెలుగు రాష్ట్రాల్లో ఒక మోస్తరు వసూళ్లు సాధించింది. మూడో వారంలో పెద్దగా కలెక్షన్లు నమోదు కావడం లేదు. దాంతో నాల్గవ వారంలో కుబేర సినిమాను అమెజాన్ ప్రైమ్ స్ట్రీమింగ్ చేయడానికి రెడీ అయింది. తాజాగా అమెజాన్ ప్రైమ్ నుంచి కుబేర సినిమా స్ట్రీమింగ్ విషయమై అఫిషియల్ అనౌన్స్ మెంట్ వచ్చింది. జులై 18వ తేదీన కుబేర సినిమాను స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటిస్తూ పోస్టర్‌ను రిలీజ్ చేయడం జరిగింది. సాధారణంగా పెద్ద హీరోల సినిమాలను స్ట్రీమింగ్‌కు ఒకటి రెండు రోజుల ముందు చెప్తారు. కానీ ఈ సినిమాకు మాత్రం వారం ముందే అఫిషియల్ అనౌన్స్ మెంట్ చేయడంతో అందరి దృష్టిని ఆకర్షించారు. కుబేర సినిమా బాక్సాఫీస్ వద్ద దాదాపుగా రూ.150 కోట్ల వసూళ్లను రాబట్టింది. అందుకే కుబేర సినిమాను ఓటీటీలో చూడాలని చాలా మంది కోరుకుంటున్నారు. థియేటర్‌లో చూసిన వారు, చూడని వారు కూడా కుబేర ను అమెజాన్ ప్రైమ్‌లో జులై 18న చూసేందుకు ఎదురు చూస్తున్నారు. ధనుష్‌ను ఈ సినిమాలో బిచ్చగాడి పాత్రలో చూపించాడు. ఒక పెద్ద ఆర్థిక నేరంకు పాల్పడేందుకు గాను బిచ్చగాళ్లను పావులుగా వినియోగించుకుంటారు. ఈ సినిమాలో నాగార్జున డిఫరెంట్ రోల్ లో కనిపించాడు. కాస్త నెగటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్ కావడంతో నాగార్జున యాక్టింగ్ అట్రాక్టివ్ గా ఉంది. ఈ మధ్య కాలంలో ధనుష్ చేస్తున్న సినిమాలు దేనికి అదే అన్నట్లుగా ఉంటున్నాయి. ఈ సినిమా కూడా చాలా వైవిధ్యభరితంగా ఉంది. రష్మిక మందన్న ఈ సినిమాతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఈ సినిమాలో స్కిన్ షో కు ఛాన్స్ లేదు, రొమాంటిక్ సాంగ్స్‌కు అవకాశం లేదు. అయినా కూడా ఈ సినిమాతో రష్మిక మందన్న కి మంచి పేరు దక్కింది. ఈ సినిమా ఓటీటీలో స్ట్రీమింగ్ అయిన తర్వాత మరింతగా ఆడియన్స్ లో చర్చ జరిగే అవకాశాలు ఉన్నాయి.

# డార్లింగ్ మర్యాదలపై సంజయ్ దత్ కామెంట్స్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా ఇపుడు నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ సినిమాల్లో డైరెక్టర్ మారుతీతో చేస్తున్న ది రాజా సాబ్ కూడా ఒకటి. రీసెంట్ గా వచ్చిన ట్రైలర్ మరిన్ని అంచనాలు సెట్ చేసుకోగా ఇప్పుడు ఫైనల్ స్టేజ్ లో షూటింగ్ కంటిన్యూ అవుతుంది. అయితే ప్రభాస్ సినిమాలు అంటే అందులో నటిస్తున్న యాక్టర్స్ ముక్త కంఠంతో ఒకటే మాట చెప్తారు. అదే ప్రభాస్ ఇచ్చే రెస్పెక్ట్ అండ్ ఫుడ్ గురించి. ముఖ్యంగా ప్రభాస్ మంచి భోజన ప్రియుడు అని అందరికీ తెలిసిందే. తన ప్రేమ అంతా కడుపు నిండా ఫుడ్ పెట్టడంలోనే చూపిస్తాడేమో అనే రేంజ్ లో తన హీరోయిన్స్, దర్శకులు యాక్టర్స్ కి చూపిస్తాడు. మరి లేటెస్ట్ గా ఈ లిస్ట్ లో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ కూడా చేరారు. సంజయ్ దత్ ది రాజా సాబ్ లో కూడా నటిస్తుండగా రాజా సాబ్ చేస్తున్నప్పుడు అంతా నేను చాలా తింటూనే ఉన్నాను అది ప్రభాస్ వల్లే అంటూ రీసెంట్ మీడియా ఇంటరాక్షన్ లో చెప్పుకొచ్చారు. దీనితో మరోసారి డార్లింగ్ ఇచ్చే ఆతిథ్యం కోసం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ప్రభాస్ తనతో పాటు వర్క్ చేసే కో స్టార్స్ కి ఫుడ్ ను తినిపించడంలో ఎక్కడా తగ్గడు. ఈ విషయాన్ని ఆయన యాక్ట్ చేసే ప్రతి సినిమాలో హీరోయిన్స్, మిగతా ఆర్టిస్టులు కూడా చెబుతూనే ఉంటారు. ఇక ఆయన యాక్ట్ చేసే సినిమాల విషయానికి వస్తే.. రాజా సాబ్ మంచి అంచనాలతో క్రియేట్ అయ్యింది. దీంతో పాటు స్పిరిట్, కల్కి 2, సలార్ 2 పై కూడా భారీ బజ్ ఉంది.








# విశ్వంభర డేట్ పై ఎగ్జైట్ మెంట్?

టాలీవుడ్ లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన మోస్ట్ అవైటెడ్ సినిమానే విశ్వంభర. డైరెక్టర్ వశిష్ఠ ప్లాన్ చేస్తున్న ఈ భారీ ఫాంటసీ వండర్ సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ఇప్పటికే విడుదల కావాల్సిన ఈ సినిమా కొత్త రిలీజ్ డేట్ పట్ల ఉత్కంఠ నెలకొంది. ఎప్పుడో జనవరిలో రావాల్సిన సినిమా ఇంకా రాలేదు. కానీ ప్రస్తుతం సెప్టెంబర్ 18 డేట్ లో విశ్వంభర ఆగమనం ఉంటుంది అని స్ట్రాంగ్ బజ్ మొదలైంది. ఇదే కాకుండా సేఫ్ సైడ్ గా సెప్టెంబర్ 25ని కూడా మేకర్స్ చూస్తున్నారట. ఇది నిజం అయితే అక్కడ చిరు తమ్ముడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓజి ఉంది. దానికే ఎఫెక్ట్ పడుతుంది అని చెప్పడంలో ఎలాంటి డౌట్ లేదు. సో విశ్వంభర రిలీజ్ డేట్ పై మాత్రం మెగా అభిమానుల్లోనే ఒకింత ఎక్కువ ఉత్కంఠ నెలకొంది అని చెప్పవచ్చు. ఇక ఈ సినిమా కంప్లీట్ మెగా సాలిడ్ ప్రాజెక్ట్ గా రావడంతో ఆడియన్స్ చాలా ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు. ఈ మూవీలో భారీ కాస్టింగ్ ఉండటంతో మంచి అంచనాలు ఉన్నాయి. మరి ఈ సినిమాతో మెగాస్టార్ ఎలాంటి హిట్ ను అందుకుంటారో చూడాలి.

# శ్రీ విష్ణు సామజవరగమనా కాంబో రిపీట్..



టాలీవుడ్ కింగ్ ఆఫ్ ఎంటర్ టైన్ మెంట్ గా తనకంటూ స్పెషల్ ఇమేజ్ సొంతం చేసుకున్న హీరో శ్రీ విష్ణు. ఆయన నటించే సినిమాలకు కూడా ఆడియన్స్ లో ఓ స్పెషల్ ఫాలోయింగ్ ఉంటుంది. కామెడీని తనదైన స్టైల్ లో పండించి ప్రేక్షకులను థియేటర్లకు తీసుకువస్తున్నాడు ఈ యంగ్ హీరో. ఇక రీసెంట్‌గా ఆయన సింగిల్ సినిమాతో మరోసారి సక్సెస్ అందుకున్నాడు. అయితే, ఇప్పుడు ఆయన నెక్స్ట్ ప్రాజెక్ట్ కి సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ సినీ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. శ్రీ విష్ణు కెరీర్‌లో సూపర్ సక్సెస్ మూవీగా నిలిచిన సామజవరగమనాతో ఆయన ఫాలోయింగ్ రెట్టింపు అయింది. ఇక ఈ సినిమాను దర్శకుడు రామ్ అబ్బరాజు డైరెక్ట్ చేశారు. ఇప్పుడు ఈ కాంబోలో మరో సినిమా రాబోతున్నట్లు తెలుస్తోంది. రీసెంట్ గా రామ్ అబ్బరాజు ఓ కథ వినిపించగా దానికి శ్రీవిష్ణు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట. దీంతో మరోసారి బాక్సాఫీస్ దగ్గర సామజవరగమనా కాంబో రిపీట్ అవుతుండటంతో ఈ సినిమా ఎలా ఉండబోతుందా అనే ఇంట్రెస్ట్ ప్రేక్షకుల్లో నెలకొంది. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఇక ఈ సినిమా కోసం ఇంట్రెస్టింగ్ కాస్టింగ్ ను కూడా సెలెక్ట్ చేసే ప్రాసెస్ లో ఉంటున్నారట. ప్రజంట్ శ్రీ విష్ణు బ్యాక్ టు బ్యాక్ బ్లాక్ బస్టర్ హిట్స్ ను అందుకుంటున్నారు.